WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మే 19, 2024 | సంపుటి - 20 | సంచిక 248 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత

- కల్లాల్లో తడిసి ముద్దయిన ధాన్యం
- అన్నదాతల ఆందోళనపై కానరాని చర్యలు
- మంత్రి ఉత్తమ్ తీరుపై విమర్శల వెల్లువ

**అకాల వర్షాల కారణంగా తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కల్లాల్లోనే రోజుల తరబడి ధాన్యం. పడివుండడంతో వర్షాలకు తడిసి ముద్దయ్యింది. ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలమ్యిందని అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ..తాజాగా పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ రాజీనామా డిమాండ్ తెరపైకి వచ్చింది. రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది.**

హైదరాబాద్,మే18(నినాదం):



ధాన్యం కొనుగోళ్లో మంత్రి ఉత్తమ్ నిర్లక్ష్యం కారణంగానే రైతులు నష్టపోయారని బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర రెడ్డి చేసిన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీయకపోగా... అధికారులను ప్రశ్నించి, పరుగు పెట్టించాల్సిన మంత్రి పట్టించరుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. పౌరసరఫరాల సంస్థ నేతృత్వంలోనే ధాన్యం కొనుగోళ్ల పక్రియ కొనసాగుతున్నది. కొనుగోళ్లు మందకొడిగా సాగకుండా ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేయాల్సిన ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పత్తా లేకుండా పోయారు.

▸▸తరువాయి 2లో..

## కేబినేట్ భేటీకి ఇసి అనుమతి నిరాకరణ

### ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభావం ఉంటుందని వెల్లడి

హైదరాబాద్:

తెలంగాణ కేబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సాయంత్రం కేబినెట్ భేటీ కానుందని రెండు రోజుల క్రితం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.

▸▸తరువాయి 2లో..

# స్థానిక సమరం వైపు.. పల్లెజనం చూపు

## పంచాయతీ ఎన్నికల కోసం నిరీక్షణ

**రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం గ్రామీణ జనాభా 2,04,59,164. కాగా ప్రజా ప్రతినిధులులేని పాలన పడకేస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ సర్పంచ్, వార్డుమెంబర్లులేక సమస్యలతో గ్రామీణ ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. అందుబాటుగాలేని ప్రత్యేక అధికారుల వలన అవస్థలు పడుతున్నామని ప్రజలు బాహాటంగా చెబుతున్నారు. స్పెషల్ ఆఫీసర్ అంటే పంచాయతీలకు చుట్టపు చూపుగా వచ్చిపోయే పర్యవేక్షణ అధికారిగా ప్రజలు భావిస్తున్నారు.**

- ఊపుమీదున్న పొలిటికల్ వలస పక్షులు
- పల్లెల్లో మారుతున్న సమీకరణాలు




కొంగూరు రమణారావు,
భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం):

పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో ఇక అందరిచూపు పంచాయతీ ఎన్నికలపై పడింది.గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు 1 ఫిబ్రవరి 2024న ముగిసింది. ఆ మర్నాడు (2వ తేది) నుంచి గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన వచ్చింది. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ఊపు మీద ఉంది. కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన క్యాడర్‌కి పదవులు లభించేలా గడువు ప్రకారమే గ్రామపంచాయతీ ఎన్నికలకు సిద్ధమైనప్పటికీ ఈలోగా పార్లమెంటు ఎన్నికలు రావడంతో స్పెషల్ ఆఫీసర్ల పాలన తెరపైకి వచ్చింది.

▸▸తరువాయి 2లో..

## కదులుతున్న బస్సులో మంటలు

### 9 మంది సజీవ దహనం

ఛండీగఢ్, నినాదం:

కదులుతున్న బస్సులో మంటలు అంటుకోవడంతో 9 మంది సజీవ దహనమైన సంఘటన హర్యానాలోని కెఎంపి ఎక్స్‌ప్రెస్ హైవేపై జరిగింది. పోలీసులు తెలిపిని వివరాల ప్రకారం?. ప్రవేటు బస్సు 60 మంది ప్రయాణికులతో ఉత్తర ప్రదేశ్‌లోని మథుర నుంచి పంజాబ్‌లోని జలంధర్‌కు వెళ్తోంది.

▸▸తరువాయి 2లో..

## ఆస్తికోసం దారుణం

### తల్లీ కూతుళ్లను హత్య చేసిన దుండగుడు

ఖమ్మం, నినాదం:

ఖమ్మం జిల్లాలో దారుణం జరిగింది. ఆస్తి కోసం ఓ వ్యక్తి తన తల్లి, ఇద్దరు కూతుళ్లను హతమార్చాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు తల తల్లితో పాటు ఇద్దరు కుమార్తెలను హత్య చేశాడు.

▸▸తరువాయి 2లో..

## నగరంలో మరో రియల్టర్ మోసం

### ప్రీలాంచ్ పేరుతో 60 కోట్లు దండుకున్న బిల్డర్

### ప్రజల ఫిర్యాదుతో పలువురి అరెస్ట్

హైదరాబాద్, నినాదం:

మరో రియల్ మోసం బయటకు వచ్చింది. ఇప్పటికే రియల్టర్ల మోసాల కారణంగా చిక్కులు వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో మరో ప్రీ`లాంచ్ ఆఫర్ మోసం బయటపడిరది. భారతీ లేక్‌వ్యూ పేరుతో తక్కువ ధరకే ప్లాట్స్ అంటూ నమ్మించి కోట్లు దండుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.

▸▸తరువాయి

## ఎన్నికల్లో భారీగా నగదు, సొత్తు స్వాధీనం

- నగదు రూపేణా రూ.849.15 కోట్లు పట్టివేత
- వివరాలు వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,నినాదం:

లోక్‌సభ ఎన్నికల వేళ ఓటర్లను ప్రలోభపెట్టేందుకు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున డబ్బులను పంచే పర్వం సాగుతున్నట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల క్రమంలో చేపట్టిన తనిఖీల్లో ఇప్పటివరకు రూ.8,889 కోట్ల మేర విలువైన నగదు, మాదక ద్రవ్యాలు, ఇతర తాయిలాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. జప్తు చేసిన సొత్తులో మాదక ద్రవ్యాలదే 45 శాతం వాటా అని, రూ.3,958 కోట్ల మేర డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడిరచింది. స్వాధీనం చేసుకున్న సొత్తులో నగదు రూపేణా రూ.849.15 కోట్లు, మద్యం (రూ.814.85 కోట్లు), మాదక ద్రవ్యాలు (రూ.3,958 కోట్లు), బంగారం, వెండి వంటి ఆభరణాలు (రూ.1,260.33 కోట్లు), ఇతర ఉచితాలు (రూ.2006.59 కోట్లు) ఉన్నట్లు ఈసీ తెలిపింది. మాదక ద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాల స్వాధీనంపై ఈసారి ప్రత్యేక దృష్టిసారించినట్లు పేర్కొంది. గుజరాత్ ఏటీఎస్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఇండియన్ కోస్ట్ గార్డ్‌లు కలిసి చేపట్టిన ఆపరేషన్లలో కేవలం మూడు రోజుల్లోనే రూ.892 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడినట్లు వెల్లడిరచింది. అత్యధికంగా గుజరాత్‌లో రూ.1,461.73 కోట్ల విలువైన ప్రలోభాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ నివేదికలో వెల్లడైంది. రాజస్థాన్ (రూ.1133.82 కోట్లు), పంజాబ్ (రూ.734.54 కోట్లు) రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో రూ.301.75 కోట్లు, తెలంగాణలో రూ.333.55 కోట్ల సొత్తు జప్తు చేసింది.

## ఎంతమందిని అరెస్ట్ చేస్తారో చేసుకోండి

**మీ కార్యాలయానికే నేరుగా వస్తాం**
**ఎక్స్ వేదికగా బిజెపికి కేజ్రీవాల్ సవాల్**

న్యూఢిల్లీ:

ఆమ్‌ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ పై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడికి పాల్పడిన ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీంతో బిభవ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై కేజ్రీవాల్ స్పందించారు. పార్టీ నేతలతో భాజపా ప్రధాన కార్యాలయానికి చేరుకుంటానని.. వీలైతే అందరినీ అరెస్టు చేసుకోవాలంటూ సవాల్ చేశారు. ప్రధాని మోదీ జీ.. మీరు ఆప్ నేతలైన మనీశ్ సిసోదియా, సంజయ్‌సింగ్, నాతో సహా ఒక్కొక్కరినీ కారాగారానికి పంపిస్తూ గేమ్ ఆడుతున్నారు. ఇంకా ఎవరిని జైల్లో పెట్టాలనుకుంటున్నారు? రేపు మధ్యాహ్నం 12 గంటలకు నా పార్టీ నేతలు, కార్యకర్తలతో భాజపా ప్రధాన కార్యాలయానికి చేరుకుంటా. వారందరినీ ఒకేసారి అరెస్టు చేసుకోండి అంటూ కేజ్రీవాల్ 'ఎక్స్' వేదికగా వీడియో పోస్టు చేశారు. ఇంతకీ ఆప్ ఏం తప్పు చేసింది?పేదలకు నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లను అందించడమే అది చేసిన తప్పా? మంచి పనులకు అడ్డుకట్ట వేసేందుకే భాజపా తీవ్రంగా యత్నిస్తోంది. మా నేతలందరినీ జైల్లో పెట్టి ఆప్‌ను నాశనం చేయాలని చూస్తోంది. అది ఎన్నటికీ జరగదు. ఆప్ ప్రజల గుండెల్లో ఉందని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై భాజపా స్పందించింది. సొంత పార్టీ మహిళా నేతపై జరిగిన దాడిపై కేజ్రీవాల్ మౌనం వహిస్తున్నారు. మీరు చేస్తున్న డ్రామాలు ఇక ఆపండి. ఆమెపై దాడి జరిగి రోజులు గడుస్తున్నా ఇంకా ఎందుకు పెదవివిప్పడం లేదు. ఈ ఘటనకు బాధ్యులు ఎవరని భాజపా చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా ప్రశ్నించారు.


## పచ్చదనం మాటున పచ్చిమోసం

- లాభాపేక్ష లేదంటూనే ఐజీబీసి అక్రమార్జన
- నిబంధనలకు పాతర... ప్రాపర్టీ షోల పేరుతో జాతర
- "వి లవ్ హెల్ప్" పేరుతో విద్యార్థులచే గొడ్డు చాకిరీ
- రెండురోజుల షోల్లోనూ కనిపించని ప్రజాదారణ
- సంస్థపట్ల సందర్శకుల్లో పలు సందేహాలు




హైదరాబాద్ మే, 18(నినాదం న్యూస్):

నగరంలో గత రెండురోజులుగా సాగుతున్న ఐజీబిసి ప్రాపర్టీ షోలపై ప్రజల్లో అనేక ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పచ్చదనం మాటున పచ్చిమోసాలకు తెరలేపుతున్నారంటూ పలువురు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. గ్రీన్ న్యూ బిల్డింగ్స్ రేటింగ్ సిస్టమ్ పేరుతో కొత్తగా నిర్మించే బిల్డింగులకు రేటింగ్ ఇవ్వడం ద్వారా ప్రకృతి సమతుల్యతలకు పాటుపడతామనే లక్ష్యంతో ఐజీబిసి సంస్థ స్థాపించబడింది. నీటి సంరక్షణ, వ్యర్థాలను నిర్వహించడం, శక్తి సామర్థ్యం, శిలాజ ఇంధనాల తగ్గింపు వినియోగం, వర్జిన్ మెటీరియల్ల వినియోగంపై తక్కువ ఆధారపడటం, నివాసితుల ఆరోగ్యం, శ్రేయస్సు వంటి అత్యంత ముఖ్యమైన జాతీయ ప్రాధాన్యతలను సూచిస్తూ నిర్మాణానికి ఇది సర్టిఫికెట్ ఇవ్వాల్సిఉంది.

# ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత

**మొదటిపేజీ తరువాయి**

క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటన్నింటిపై ఎప్ప టికప్పుడు సమీక్షిస్తూ, పరిష్కార మార్గాలను సూచిస్తూ, అధికారులను ముందుకు నడిపిస్తూ, కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా చూడాల్సిన మంత్రి ఇప్పటివరకు ఒక్క సమీక్ష పెట్టిన దాఖలా లేకపోవడం గమనార్హం. సివిల్ సప్ల య్ కార్పొరేషన్ అప్పులపై గతంలో హడా వుడిగా సమీక్షలు పెట్టిన మంత్రి కొనుగోళ్లు ప్రారంభమై 45 రోజులు గడుస్తున్నా ఒక్కసారి కూడా ఆ దిశగా చూసింది లేదు. వ్యవసాయశాఖ మంత్రి సమీక్షలు నిర్వహిస్తున్నా, సీఎం సైతం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో చర్చిస్తున్నా కూడా పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ మాత్రం ధాన్యం కొనుగోళ్ల ఊసెత్తకపోవడం చర్చనీయాం శంగా మారింది. దీంతో మంత్రి ఉన్నారా? లేరా? అన్న సందేహాలు వెలువడుతున్నాయి. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉదాసీనత ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం తడిసి పోయింది. కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి రైతుల కళ్లల్లో ఏమీ చేయలేని ధైన్యం కనిపిస్తున్నది. బోనస్ సంగతేమో కానీ ఉన్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సకాలంలో కొనడంలేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్వరమే మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు ధాన్యం కొనుగోలు, రవాణా ఇలా అడు గడుగునా ప్రభుత్వ నిర్ల క్ష్యం స్పష్టంగా కనబడుతున్నది. ధాన్యం కొ నుగోళ్ల ప్రక్రియ రోజుల తరబడి కొనసాగుతుండటంతో రైతన్నలు కల్లాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. అనేక చోట్ల వర్షాలతో కల్లాల్లోని ధాన్యం తడిసిముద్దయితున్నది. ధాన్యాన్ని ఆరబెట్టడం, మళ్లీ తడిసిపోవ డంతో రైతన్నలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో ఈ యాసంగిలో దాదాపు 75.40 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ధాన్యం సేకరణ కోసం ఆర్భాటంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 7,151 కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసింది. నెలన్నర గడుస్తున్నప్పటికీ కేంద్రాల్లో 2,241 చోట్ల ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియనే ప్రారంభం కాలేదని తెలుస్తున్నది. ఇప్పటివరకు 27 లక్షల టన్నులు మా త్రమే.. అంటే దాదాపు సగానికి తక్కువనే కొనుగోలు చేశారని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి.

## కేబినేట్ భేటీకి ఇసి అనుమతి నిరాకరణ

**మొదటిపేజీ తరువాయి**

ఏపీ, తెలంగాణ మధ్య విభజన వివాదాలు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై చర్చించేందుకు మంత్రి మండలి సమావేశం కావాలని నిర్ణయించింది. అయితే, ఓ వైపు లోక్ సభ ఎన్నికల కోడ్, మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ సాగుతోన్న నేపథ్యంలో ఈసీ కేబినెట్ భేటీకి అనుమతి నిరాకరించింది. ఎమ్మెల్సీ ఎన్నికను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నెల 27న ఖమ్మం ` వరంగల్ ` నల్గొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. అటు, లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది. ఓట్ల లెక్కింపు ముగియనుంది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికను దృష్టిలో పెట్టుకుని కేబినేట్ భేటీకి అనుమతి నిరాకరించింది.

## కదులుతున్న బస్సులో మంటలు

**మొదటిపేజీ తరువాయి**

హర్యానాలోని కెఎంపి ఎక్స్‌ప్రెస్ హైవే పైకి రాగానే బస్సులో మంటలు చెలరేగాయి. చూస్తుండగా మంటల్లో 9 మంది సజీవ దహనం కాగా 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశారు. తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. షార్ట్ సర్క్యూట్‌తోనే ఈ ప్రమాదం జరిగిందిన పోలీసుల వెల్లడిరచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిని వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

## ఆస్తికోసం దారుణం

**మొదటిపేజీ తరువాయి**

తన పేరుపై ఆస్తి రాసివ్వలేదని కోపం పెంచుకున్న వెంకటేశ్వర్లు.. తల్లి పిచ్చమ్మ (60)ను గొంతు నులిమి హతమార్చాడు. అనంతరం ఇద్దరు కుమార్తెలు నీరజ (10), రa◌ాన్సీలను చంపి పరారయ్యాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పొలం తన పేరుపై రాయాలని కొన్నేళ్లుగా తల్లిని వెంకటేశ్వర్లు వేధిస్తున్నట్లు సమాచారం. వెంకటేశ్వర్లు ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ.. రెండేళ్ల క్రితం భార్యను హతమార్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

## ప్రీలాంచ్ పేరుతో 60 కోట్లు దండుకున్న బిల్డర్

**మొదటిపేజీ తరువాయి**

కొంపల్లిలో భారతీ లేక్‌వ్యూ ప్రీ`లాంచ్ పేరుతో భారతీ బిల్డర్స్ చైర్మన్ దూపాటి నాగరాజు ఆఫర్ ప్రకటించారు. అతి తక్కువ ధరకు ప్లాట్స్ అంటూ 350 మంది నుంచి భారీగా వసూళ్లు చేశాడు. దాదాపు రూ. 60 కోట్ల వరకు జనం నుంచి వసూళ్లు చేశాడు నాగరాజు. అయితే డబ్బులు వసూలు చేసి నిర్మాణం చేపట్టలేదు . దీంతో భారతీ బిల్డర్స్‌పై సైబరాబాద్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సైబరాబాద్ ఎక నమిక్స్ అఫెన్స్ వింగ్ పోలీసులు నాగరాజుతో పాటు భారతీ బిల్డర్ ఎండీ శివరామకృష్ణ, సీఈఓ నరసింహరావులను అరెస్ట్ చేశారు.

## హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు

### అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం

### ఉమ్మడి మెదక్, భూపాలపల్లిలో జోరు వాన

### బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్

### వాతావరణ శాఖ వెల్లడి

హైదరాబాద్ :

నగరంతో పాటు పలు తెలంగాణ జిల్లాల్లో మళ్లీ వర్షం మొదలైంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో జోరువాన కురిసింది. భూపాలపల్లి జిల్లాలో కూడా మరోమారు వర్షం దంచికొట్టింది. శనివారం మధ్యాహ్నం నగరంలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం క్రమంగా ఎక్కువైంది. గచ్చిబౌలి, మాదాపూర్, చందానగర్ , మియాపూర్, కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, అమీన్పూర్ బిహెచ్ఎల్ తదితర ప్రాంతాల్లో వాన పడుతోంది. బషీర్ బాగ్, హిమాయత్ నగర్, అబిడ్స్, నాంపల్లి ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో కుండపోత వర్షం కురిసిన సంగతి తెలిసిందే. భారీ వర్షానికి మహానగరంలో జనజీవనం స్థంభించిపోయింది. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిరది. రోడ్లపై నీరు చేరుకుని చెరువులను తలపించింది. దీంతో వాహనా దారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. వాహనాలు ముందుకు కదలలేక భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇక, రాష్ట్రంలోని పలు జిల్లాలోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. దీంతో పంటనష్టం జరిగడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతు న్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వాపోతున్నారు. మరోవైపు రానున్న 5 రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావణ శాఖ వెల్లడిరచింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాఅలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్ర దేశ్ రాష్టాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడిరచింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది. సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలం గాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించ నున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.

# స్థానిక సమరం వైపు.. పల్లెజనం చూపు

**మొదటిపేజీ తరువాయి**




గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారుల విధులు కేవలం రికార్డులపై సంతకాలకే పరిమితమనే విమర్శలు జనంలో లేకపో లేదు. వివిధ శాఖలకు బాధ్యులుగా ఉన్న అధికారులకు ప్రభుత్వం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించడంతో జనం సమస్యలు వినే తీరికగానీ, వాటిని దగ్గర ఉండి పరిష్క రించే చాన్స్‌గానీ లేకపోయింది. దీంతో గ్రామీణ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ ఎన్నికల వైపు చూస్తున్నారు. పంచాయతీలకు కొత్త పాలకవర్గాలు వస్తే తప్ప తమకు సంపూర్ణ న్యాయం జరగదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. అందుకే గ్రామపంచాయ తీల ఎన్నికల కోసం పల్లెప్రజలు ఎదురు చూస్తున్నారు

### కార్యదర్శులు ఆడిందే ఆట.. పాడిందే పాట

గ్రామపంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు ఆడిందే ఆట.. పాడిందే పాటగాసాగుతోందని చెప్పవచ్చు. ఐదే ళ్ళపాటు గ్రామపంచాయతీకి సంబం ధించిన ప్రజల పనులన్నీ దగ్గరుండి చేయించిన సర్పంచ్, వార్డుమెంబర్లు ఇపుడు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శిలకు పనిభారం పెరిగిప్పటికీ సంపూర్ణ స్వేచ్ఛ లభించిందని తెలుస్తోంది. కొత్త ఇంటిపన్నులు, హెచ్చుతగ్గులు ఉన్న పాత ఇంటిపన్నుల సవరణలు, విద్యుత్ సప్లై కోసం నో అబ్జక్షన్ సర్టిఫికెట్స్, జననమరణ ధృవీక రణ పత్రాలు, సాల్వెన్సీ సర్టిఫికెట్స్, రహదారి పత్రాలు వంటివి గ్రామపంచా యతీలు ఇస్తున్నాయి. ఇపుడు వీటిని ఇవ్వడానికి కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శిలు చేతివాటం ప్రదర్శిస్తున్న ట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్పంచ్‌లు లేకపోవడంతో కొందరు కార్యదర్శిలు సామంత రాజుల్లా వ్యవహ రిస్తున్నా ఎంపివోలు, ఎంపిడివోలుగానీ పట్టించుకోవడంలేదనే విమర్శలు కోకొల్లలు. తిలాపాపం తలాపిరికెడు అన్నట్లుగా కార్యదర్శిల కనెక్షన్లలో సదరు అధికారులకు కూడా వాటాలు ఉన్నట్లు జనం ఆరోపించడం గమనార్హం. అందుకే కార్యదర్శిల వసూ ళ్ళపర్వం గురించి ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని జనం చెప్పుకుం టున్నారు. సక్రమంగా బిల్లులురాక కొందరు కార్యదర్శిలు అప్పులు తెచ్చి పంచాయతీ పాలన నడిపిస్తుంటే మరికొన్ని పంచాయతీల్లో కార్యదర్శిలకు కనకవర్షం కురుస్తున్నట్లు సమాచారం.

### మారుతున్న రాజకీయ సమీకరణాలు

గ్రామపంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం జూలై లేదా ఆగస్టు మాసంలో పెట్టవచ్చనే అంచనాలతో పల్లెల్లో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. తెలంగాణలో అధికార కాంగ్రెస్ గాలి వీస్తోందని, అందుకే ఆ పార్టీ నుంచి గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్, సొసైటీ ఎన్నికల్లో పోటీచేస్తే గెలుపు సునాయాసం అవుతుందనే ఆశతో బిఆర్ఎస్ నాయకులు, తాజామాజీ ప్రజాప్రతినిధులు అంతా ముందుచూ పుతో కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. నిన్నమొన్నటి వరకు వివిధ పార్టీల నుంచి రాజకీయ విరోధులుగా ఉన్నవా రంతా తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇపుడు ఒకే పార్టీ మిత్రులుగా మారిపో తున్నారు. అయితే మనుషులు కలిసి నంత ఈజీగా మనసులు కలవడంలేదు. ఎన్నికల వరకు పార్టీని తిట్టిపోసిన వారు అదే పార్టీలో చేరడం కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు మింగుడుపడటంలేదు. ఈ నేపథ్యంలో పాతకొత్త నడుమ కాంగ్రెస్‌లో 'స్థానిక' టిక్కెట్ల పంచాయతీ తప్పేలా లేదు. కెసిఆర్ చేసిన తప్పిదమే రేవంత్‌రెడ్డి సర్కార్ కూడా చేస్తోంది. ప్రతిపక్షాల లీడర్లను, ముఖ్య క్యాడర్‌ని పార్టీలో చేర్చుకుంటే ఇక రాజకీయంగా తిరుగుండదు అనుకొని కెసిఆర్ వలస లను ప్రోత్సహించారు. కానీ ఆ వలసలే గ్రూపు విభేదాలకు దారితీసి బిఆర్ఎస్ కొంపముంచినట్లుగా తేటతెల్లమైంది. ఇపుడు రేవంత్ సర్కార్ కూడా బిఆర్ఎస్‌ని బలహీనపర్చడం కోసం వలసలను ప్రోత్సహిస్తోంది. బెల్లం దగ్గరకు ఈగలు చేరినట్లు అధికారం అనుభవించడం కోసం బిఆర్ఎస్‌సహా ఇతర పార్టీల నుంచి గుంపులు గుంపులుగా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఈ వలస పక్షులు ఐదేళ్ళు అధికారం అనుభవించి మళ్ళీ వచ్చే ఎన్నికలనాటికి అప్పటి రాజకీయ పరిస్థితులను బట్టి బిజెపి, బిఆర్ఎస్ గూటికి చేరినా ఆశ్చర్యం లేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# సుచిత్ర పరిధిలో భూ వివాదం

**- మంత్రి మరో 15మంది మధ్య తగవు - భూమి తమదంటే తమదని వాదులాట**

**కోర్టు తీర్పు తమకే అనుకూలమన్న 15మంది - ఫెన్సింగ్ తొలగించేందుకు మల్లారెడ్డి అను చరుల యత్నం - ఉద్రిక్తత నేపథ్యంలో మల్లారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

మేడ్చల్ :

మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారాస్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82 లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తన దేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది వాదనకు దిగారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకూ పోలీసులు సర్దిచెప్పారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని ఆ 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. ఈ ఘటనతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో నెలకొన్న భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి, ఇత రులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమి చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ వేశారని.. దాన్ని తొలగించాలని తన అనుచరులను ఆదేశించారు. తనది, తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అయితే, మల్లారెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు బారికేడ్లు, ఫెన్సింగ్ లను తొలగిస్తుండగా ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురికి సద్దిచెప్పేందుకు యత్నించారు. వివాదంలో ఉన్న భూమిలో ఘర్షణకు దిగొద్దని పోలీసులు మల్లారెడ్డి సహా, మరో వర్గానికి సద్దిచెప్పారు. అయితే, తన భూమిలో ఫెన్సింగ్ వేస్తే చూస్తూ ఎలా ఊరుకున్నారంటూ పోలీసులతో మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. 'నాపై కేసు పెడితే పెట్టుకోండి. నా స్థలాన్ని నేను కాపాడుకుంటా' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ముందే మల్లారెడ్డి అనుచరులు ఫెన్సింగ్ తొలగించారు. కాగా, గతంలో ఈ భూమి తమదేనంటూ 15 మంది వచ్చారు. 400 గజాల చొప్పున 1.11 ఎకరాల భూమిని కొన్నామని.. కోర్టు తీర్పు కూడా తమకు అనుకూలంగా వచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి అనుచరులు తమను బెదిరిస్తున్నారని 15 మంది ఆరోపిస్తున్నారు. అయితే, ఈ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున సామరస్యంగా పరిష్కరించుకోవాలని పోలీసులు ఇరు వర్గాలకు సూచించారు. 14 ఏళ్ల కిందటే తాము ఈ ప్రాపర్టీ తీసుకున్నామని మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. '2 ఎకరాల 10 గుంటల భూమికి సంబంధించి అన్నీ డాక్యుమెంట్లు ఉన్నాయి. అయితే, ఇదే సర్వే నెంబర్ లో తమకు భూమి ఉందంటూ కొందరు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారు. 8 ఏళ్ల నుంచి కోర్టులో కేసు నడుస్తుంది. వారు 4 ఎకరాల 26 గుంటలు ఉన్నాయని చెబుతున్నారని.. డాక్యుమెంట్లు ఉంటే సర్వే చేయించుకోమని చెప్పాం. అయినా దౌర్జన్యంగా రాత్రికి రాత్రే మా భూమిలో షెడ్లు కూలగొట్టి ల్యాండ్ కబ్జా చేసేందుకు యత్నించారు. రౌడీలను పెట్టి దౌర్జన్యం చేయాలని చూస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మా భూమిని కాపాడుకోవాలని ఇక్కడకు వచ్చాం. అన్నీ డాక్యుమెంట్లు చెక్ చేసుకోవాలని చెప్పాం. దీనిపై కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేస్తాం.' అని మల్లారెడ్డి చెప్పారు. అయితే భూ వివాదానికి సంబంధించి మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు భారీగా చేరుకోగా.. పోలీసులు వారిని నిలువరించారు.

## అత్యధిక లోక్‌సభ సీట్లు గెలుస్తున్నాం

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్ రెడ్డి

యాదాద్రి: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలను గెలుస్తున్నామని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలను గెలుస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. శనివారం భువనగిరిలో ఆయన పర్య టించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో తమ పార్టీకి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పుకొచ్చారు.దేశంలో మేధావులు , విద్యావంతులు బీజేపీకి అండగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా ఫలితాలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉంటాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే శక్తి రేవంత్ రెడ్డికి లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు పార్టీలో ఉండే పరిస్థితి లేదని చెప్పారు.తెలంగాణలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయనీగా తమ పార్టీ ఎదుగుతుందన్నారు. బీఆర్ఎస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలను కాపాడుకోలేని కేసీఆర్ ఏ విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.

IGBC
IGBC CONNECT
A celebration of India's Green Building Movement

# పచ్చదనం మాటున పచ్చిమోసం

**మొదటిపేజీ తరువాయి**

కాగా దీనికి సైతం భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న ఐజీబీసీ, అందులో వచ్చే లాభాలు ఆదాయం సరిపోదు అన్నట్లు నిబంధనలకు విరుద్ధంగా తమ ప్రాథమిక లక్ష్యాలకు విరుద్ధంగా నేరుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం లోకి దిగిందని,ఇటువంటి సంస్థ ప్రాపర్టీ షోలను నిర్వహించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వ్యాపారం, లాభాపేక్షే లక్ష్యాలుగా పనిచేస్తున్న సదరు సంస్థ ఇక ప్రకృతికి, ప్రజలకు ఏం మేలు చేస్తుందని సందర్శకులు చర్చించుకుంటు న్నారు. ప్రకృతి సంరక్షణ పేరుతో ప్రభుత్వాలతో కలిసి పని చేస్తూ, వారి నుండి ప్రోత్సాహకాలు పొందడమే కాకుండా, బహుళ అంతస్తుల నిర్మాణ రంగంలో ఉన్న సంస్థల నుండి గ్రీన్ లైసెన్సు లకు పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేసి సర్టిఫై చేస్తుంది.అలాంటి సంస్థ నేరుగా రియల్ ఎస్టేట్ ప్రాపర్టీ షోలు నిర్వహించడం లాభాపేక్ష కాక మరి ఏంటని ప్రజలు ముక్కున వేలేసుకుం టున్నారు. ప్రాపర్టీ షో నిర్వహణ పేరుతో పలు రియలెస్టేట్,ఇతర సంస్థల స్టాల్స్ ను షోలో ఉంచినందుకుగానూ ఐజిబిసి కోట్లు వసూలుచేస్తోందని,తద్వారా ప్రకృతికి, ప్రజలకు చేసిన సాయమేంటో చెప్పాలని పలువురు సందర్శకులు ప్రశ్నిస్తున్నారు.

### విద్యార్థులతో గొడ్డుచాకిరీ..

సదరు సంస్థ విద్యార్థులను సైతం వదిలిపెట్టకుండా వారితో గొడ్డు చాకిరీ చేయించడం సందర్శ కులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. "వి లవ్ టు హెల్ప్" అనే నినాదంతో ప్రాపర్టీ షో ప్రాంగణంలో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల సేవలు వినియోగించుకోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఖర్చులు తగ్గించుకుని, లాభం మరింత పొందాలనే ఉద్దేశంతో పనివా రిని నియమించుకోవడం మానేసి విద్యార్థులతో గొడ్డుచాకిరీ చేయించుకుంటున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలపై, చిన్న పాటి విషయాలకే విరుచుకు పడే ప్రభుత్వాలలోని అధికారులు ఇటువంటి సంస్థలు నిబంధనల్ని యధేచ్ఛగా ఉల్లంఘిస్తుంటే చోద్యం చూస్తున్నారని మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికయినా సదుద్ధేశాన్ని ప్రచారం చేసుకుంటూ దురుద్దేశ లాభాలు గడిస్తున్న ఇలాంటి సంస్థలపై దృష్టిసారించాలని వారు కోరుతున్నారు.

## మెట్రో సమయాల్లో ఎలాంటి మార్పు లేదు

### స్పష్టం చేసిన హైదరాబాద్ మెట్రో అధికారం

హైదరాబాద్: ప్రయాణికుల రద్దీ కారణంగా హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేశారంటూ వస్తోన్న వార్తలను మెట్రో అధికారులు ఖండిరచారు. మెట్రో రాకపోకల్లో ఎలాంటి మార్పు లేదని.. ఎప్పటిలానే ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకే సేవలు కొనసా గుతాయని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం రాత్రి 11:45 గంటల వరకు, అలాగే, ప్రతి సోమవారం ఉదయం 5:30 గంటల నుంచే రైళ్ల రాకపోకలపై పరిశీలన మాత్రమే జరిగిందని.. ఇంకా ఆ టైమింగ్స్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అధికారులు వెల్లడిరచారు. ప్రయాణికుల రద్దీ, రైళ్లు, ట్రాక్ నిర్వహణ వంటి వాటిపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మెట్రో రైళ్ల టైమింగ్స్ విషయంలో ప్రయాణికులెవరూ అయోమయానికి గురి కావొద్దని, యథావిధిగా నిర్దిష్ట సమయానికే రాకపోకలు ఉంటాయని స్పష్టత ఇచ్చారు. కాగా, మెట్రో టైమింగ్స్ మారాయని.. ప్రతిరోజూ రాత్రి 11:45 గంటల వరకూ చివరి రైలు అందుబాటులో ఉంటుందని.. అలాగే ప్రతి సోమవారం ఉదయం 5:30 గంటలకే మెట్రై రాకపోకలు ప్రారంభం కానున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రచారంపై అధికారులు క్లారిటీ ఇచ్చారు.

# టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

### అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు

### 90.18శాతం బాలికల ఉత్తీర్ణత

### ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు,

### 75.85శాతం బాలికల ఉత్తీర్ణత

### ర్యాంకులను ఎగురేసుకు పోయిన ఎపి విద్యార్థులు

హైదరాబాద్:

టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధించిన ర్యాంకు కార్డులను టీఎస్ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికలు ఉత్తిర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి ఈఏపీసెట్. కాగా, ఈ పరీక్షకు అగ్రిక ల్చర్ , ఫార్మ విబాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం 91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఏపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు.టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10 ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీ రింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరా దిత్య ` శ్రీకాకుళం, రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష ` కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి ` విజయనగరం,10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలి తాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజినీరింగ్ విభాగానికి 2,54750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఏపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకు న్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడిరచారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు. ఇక ఎంసెట్ ఫలితాల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే రావడం విశేషం.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలి

### అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**ఖమ్మం, మే 18, (నినాదం న్యూస్):** శాసనమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధు సూదన్ నాయక్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పీవో, ఏపీవో లకు శిక్షణ ఇచ్చే, అసెంబ్లీ సెగ్మెంట్ల మాస్టర్ శిక్షకులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తలతో జీరో ఎర్రర్ తో పూర్తిచేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా చేపడతారని ఆయన తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ల మాస్టర్ శిక్షకులు అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పీవో, ఏపీవోలకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పై అవగాహన కల్పించాలన్నారు. జంబో బాక్స్, గోద్రెజ్ లార్జ్ బాక్స్ లు సీలింగ్ విధానం గురించి పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. పీవో, ఏపీవోలు పోలింగ్ సంబంధిత ఫారాలు ఏ విధంగా పూరించాలో వారికి స్పష్టత వచ్చేలా శిక్షణ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ శిక్షకులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో పోలింగ్ అధికారుల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులుకె. శ్రీరామ్, మదన్‌గోపాల్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ శిక్షకులు పాల్గొన్నారు.

## సీసాల్లో డీజిల్, పెట్రలో అమ్మవద్దు

### బంకు యజమానులకు ఇసి కీలక ఆదేశాలు



**అమరావతి:**ఏపీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని పెట్రోలు బంకుల నిర్వాహకులకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. సాధారణ ఎన్నికల నియామవళి ప్రకారం కంటెయినర్లు, సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపవద్దని సూచించింది. ఓట్ల లెక్కింపు తదుపరి చర్యలు పూర్తయ్యే వరకు వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని ఆదేశించింది. పౌరసరఫరాలశాఖ ద్వారా రాష్ట్రంలోని పెట్రోల్, డీజిల్ బంకు యజమానులకు నోటీసులు అందాయి. అందులోని నిబంధనలు ఉల్లంఘిస్తే బంకు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈసీ, పౌరసరఫరాలశాఖ ఆదేశాలను యజమానులందరూ తప్పనిసరిగా పాటించాలని డీలర్ల సమాఖ్య అధ్యక్షులు రావి గోపాలకృష్ణ కోరారు.

## అటవీ అధికారుల వల్లనే సమస్యలు

### కలప దొంగలకు వత్తాసుగా ఉన్నారన్న కోవా లక్ష్మి

**ఆసిఫాబాద్:** అటవీశాఖ అధికారులపై ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మి సీరియస్ అయ్యారు. అక్రమ ఇసుక, కలప తరలింపునకు కొందరు అటవీ అధికారులు సహకరిస్తున్నారని మండిపడ్డారు. రైతులపై దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఫారెస్టు అధికారులే అసలు దొంగలు అని విమర్శించారు.కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జడ్పీ సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశానికి డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ గైర్హాజరయ్యారు. ఆయనకు బదులుగా కాగజ్‌నగర్ ఇన్‌ఛార్జి ఎఫ్‌డీవో అప్పలకొండ హాజరయ్యారు. ఈ సందర్భంగా తన పరిధిలోని గ్రామాలకు రోడ్డు, బ్రిడ్జిలకు అనుమతులు ఇవ్వకుండా అటవీ అధికారులు జాప్యం చేయడంపై కోవాలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం ఉందని తెలిసినప్పటికీ డీఎఫ్‌వో ఎందుకు హాజరుకాలేదని.. తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. డీఎఫ్‌వోను సరెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పట్టించుకోకుండా బీట్ అధికారులు గ్రామాల్లో ఎలా తిరుగుతారో చూస్తామని అన్నారు. ఆదివాసీలు తిరగబడతారు జాగ్రత్త అని హెచ్చరించారు.

## ప్రిలిమంరీ పరీక్షలు నిర్వహణకు చర్యలు చెప్పాట్టాలి

### పబ్లిక్ సర్వీస్ కమిషనర్ చైర్మన్ మహేందర్ రెడ్డి

**ఖమ్మం, మే 18, (నినాదం న్యూస్):** గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు, పోలీసు సూపరింటెండెంట్లకు సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో వచ్చే జూన్ 9 వ తేదీన నిర్వహించబడే టిజిపిఎస్సి గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్షకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లాకు పరీక్షల నిర్వహణకు ఒక రీజనల్ కోఆర్డినేటర్ ను నియమించడం జరిగిందని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, రీజనల్ కోఆర్డినేటరు లు జాయింట్ కస్టోడియన్ గా ఉంటారని, వీరికి పోలీసు నోడల్ అధికారి సహకరిస్తారని ఆయన అన్నారు. ప్రతి సెంటకు ఒక డిపార్టుమెంటల్ అధికారిని నియమించాలని, తహాశీల్దార్ స్థాయి అధికారిని ఫ్లయింగ్ స్క్వాడ్ గా, ప్రతి వంద మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించాలని, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు, గాడ్జెట్స్, సెల్ ఫోన్స్ వెంట తీసుకు రాకుండా తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఎమ ర్జెన్సీ మందుల ఏర్పాట్లతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో నిబంధనల మేరకు బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, పరీక్ష రోజు 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని జిరాక్సు షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష రోజు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం అదనంగా, ప్రత్యేక ఆర్.టి.సి. బస్సులు నడపాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలు పరిశుభ్రంగా వుండేలా పారిశుధ్య చర్యలు పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ సెక్యూరిటీ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, పరీక్ష మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు, పరీక్ష అనంతరం స్ట్రాంగ్ రూముకు రవాణా ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వాహనాల కండీషన్ పూర్తి సామర్థ్యంతో ఉండేలా చూడాలని, ట్రాఫిక్ పైలట్ ఏర్పాటుతో రవాణా సాఫీగా అయ్యేలా పోలీసు శాఖ పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్షా కేంద్రం ఉండేలా ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం అర్హులైన స్క్రైబ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు



బయోమెట్రిక్ నిర్వహణ ఉంటుందని, సిబ్బందికి బయోమెట్రిక్ తీసుకునే విధానంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో రెండు రోజుల ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్లకు, సెంటర్ అబ్జర్వర్లకు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు, పోలీస్ నోడల్ అధికారులకు ఈనెల 22 వ తేదీన హైదరాబాదు, కూకట్ పల్లి జేఎన్టీయూ కాంప్లెక్స్ లోని యు.జి.సి. ఆడిటోరియంలో బయోమెట్రిక్ విధానంపై శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు. జూన్ 9 వ తేదీన ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9-00 గంటల నుండే కేంద్రాలలోనికి అనుమతించడం జరుగుతుందని, 10=00 గంటలకు గేట్లు మూసివేయాలని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని ఆయన అన్నారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టిక్కెట్ తో పాటు ఫోటో ఐడెంటిటీ కార్డు తీసుకురావాలని చైర్మన్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 18600 మంది అభ్యర్థుల కోసం 52 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించినట్లు, బయోమెట్రిక్ యంత్రాలు 1 రోజు ముందు జిల్లాకు వస్తే పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతీ, జిల్లా రవాణా శాఖ అధికారిణి అఫ్రిన్ సిద్ధిఖి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జాన్ బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డి. రాజకుమార్, ట్రాన్స్కో డి.ఇ. బాబురావు, ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎ. ఓ. అరుణ, సహాయ కోశాధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం

### అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు - బిఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు

**వరంగల్:** బియ్యం టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ టెండర్లలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. అధికార కాంగ్రెస్ నేతలు చేతి వాటంతో టెండర్లు నిర్వహిస్తున్నారని విమర్శించారు. శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సుదర్శన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వాటా పేరుతో మిల్లర్లను దోపిడీ చేస్తున్నారని.. ఇందులో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వ హాస్టళ్లకు సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం జరిగిందని చెప్పారు. ఈ ప్రభుత్వం రైస్ మిల్లర్లను వేధిస్తోందనిర్ అయ్యారు. ఢిల్లీకి, ముఖ్యమంత్రి పేషీకి మూటలు పంపించేందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బహిరంగ మార్కెట్లో సన్న బియ్యం కిలో ధర 42రూపాయలు ఉందని.. కానీ 57రూపాయలు టెండర్ కోట్ చేయడంలో మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. పది పైసల తేడాతో నాలుగు ప్రైవేట్ కంపెనీలు టెండర్లు దక్కించు



కున్నాయని ఆరోపణలు చేశారు. ఇందులో వెయ్యికోట్ల కుంభకోణం జరిగిందని.. ఈ విషయంపై అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయకుండా మీనామేషాలు లెక్కిస్తోందని ధ్వజమెత్తారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వం సంరక్షణ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తోందని పెద్ది సుదర్శన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

### భారీ వర్షంతో చెరువును తలపించిన రహదారి

**హైదరాబాద్:**హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. నగరంలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, నిజాంపేట్, ప్రగతినగర్, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, గండిమైసమ్మ, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్‌లో గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. వనస్థలిపురం చింతలకుంట వద్ద జాతీయరహదారిపై భారీగా వరదనీరు చేరడంతో చెరువును తలపించింది.


सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
Central Bank of India
ఫతే మైదాన్ బ్రాంచ్, హైదరాబాద్. 5-9-88, కెఎల్‌కె ఎస్టేట్ ఎదురుగా, ఎల్.బి.స్టేడియం సమీపాన, చాపెల్ రోడ్, హైదరాబాద్- 500001.

అనుబంధం-IV [(రూల్-8(1)]
**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫతే మైదాన్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీ చేసిన **డిమాండ్ నోటీసుల** ప్రకారం **రుణగ్రహీతలను** నోటీసులో తెలిపిన రుణబకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కాని రుణగ్రహీతలు మరియు హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ఈ క్రింది సంతకందారు క్రింద తెలిపిన ఆస్తులను **17 మే, 2024న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫతే మైదాన్ బ్రాంచ్** వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ, వ్యయములు, ఖర్చులు మరియు ఛార్జీల క్రింద వర్తించును.

1 **రుణగ్రహీత(ల) పేరు: శ్రీ మహ్మద్ ఖలీల్ (రుణగ్రహీత) తండ్రి మహ్మద్ షఫుద్దీన్,** ఇం.నెం. 10-4-27, ఫ్లాట్ నెం. 201, షహ్నాజ్ అపార్ట్‌మెంట్స్, మాసబ్ ట్యాంక్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్- 500028, తెలంగాణ. **శ్రీమతి అస్ఫియా జబీన్ (సహ-రుణగ్రహీత) భర్త మహ్మద్ ఖలీల్,** ఇం.నెం. 10-4-27, ఫ్లాట్ నెం. 201, షహ్నాజ్ అపార్ట్‌మెంట్స్, మాసబ్ ట్యాంక్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్- 500028, తెలంగాణ.
**డిమాండ్ నోటీసు తేది: 17.01.2024**
**రావలసిన బకాయి మొత్తం: రూ. 30,10,216/- + దానిపై వడ్డీ, వ్యయములు, ఖర్చులు మరియు ఛార్జీలు అదనము.**
**స్థిరాస్తుల వివరణ: షెడ్యూల్ ఆస్తి-1:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ మున్సిపాలిటీ, ఆలంపల్లి రోడ్ వద్ద ఉన్న మొత్తం 138 చ.గ.లు లేదా 115.38 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్రదేశముతో కలుపుకొని 823 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ నిర్మాణముతో ప్లింత్ ఏరియా విస్తీర్ణము గల నెం. 4-1-491/ఏ గల గృహం, సర్వే నెం.190లోని నెం. 16 గల ప్లాట్ యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** షర్ఫుద్దీన్ యొక్క ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఇబ్రహీం ఇల్లు, **తూర్పు:** డ్రెయిన్ & ఇతరుల యొక్క ఖాళీ ప్రదేశం, **పడమర:** రోడ్డు.
**షెడ్యూల్ ఆస్తి-2:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ మున్సిపాలిటీ & మండలం, వికారాబాద్ గ్రామం (ఆలంపల్లి రోడ్) వద్ద ఉన్న 120.00 చ.గ.లు లేదా 99.83 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్రదేశముతో కలుపుకొని మొత్తం ఏరియా, 880.0 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. 11, సర్వే నెం.190లోని నెం. 4-1-503 గల గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.12, **తూర్పు:** రోడ్డు, **పడమర:** రోడ్డు.

2 **రుణగ్రహీత(ల) పేరు: శ్రీ మహ్మద్ ఖలీల్ (రుణగ్రహీత) తండ్రి మహ్మద్ షఫుద్దీన్,** ఇం.నెం. 10-4-27, ఫ్లాట్ నెం. 201, షహ్నాజ్ అపార్ట్‌మెంట్స్, మాసబ్ ట్యాంక్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్- 500028, తెలంగాణ.
**డిమాండ్ నోటీసు తేది: 16.01.2024**
**రావలసిన బకాయి మొత్తం: రూ. 15,31,006/- + దానిపై వడ్డీ, వ్యయములు, ఖర్చులు మరియు ఛార్జీలు అదనము.**
**స్థిరాస్తుల వివరణ: షెడ్యూల్ ఆస్తి-1:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ మున్సిపాలిటీ, ఆలంపల్లి గ్రామం, బ్లాక్ నెం.1, వార్డు నెం.4 వద్ద ఉన్న 153 చ.గ.లు లేదా 127.92 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.190లోని ఖాళీ ప్లాట్ నెం.20 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 8'-0" రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.19, **తూర్పు:** ఘౌస్ యొక్క ఖాళీ ప్రదేశం, **పడమర:** 20'-0" రోడ్డు.
**షెడ్యూల్ ఆస్తి-2:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ మున్సిపాలిటీ, ఆలంపల్లి గ్రామం, బ్లాక్ నెం.1, వార్డు నెం.4, ఆదర్శ్ నగర్ కాలనీ వద్ద ఉన్న మొత్తం 135.05 చ.గ.లు లేదా 119.92 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్రదేశముతో కలుపుకొని 211.66 చ.అ.ల ఎసి షీట్స్‌తో ప్లింత్ ఏరియా మరియు 561.80 చ.అ.ల ఆర్‌సిసి నిర్మాణంతో ప్లింత్ ఏరియా, సర్వే నెం.190లోని ప్లాట్ నెం.15, నెం. 4-1-491 గల గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** మహ్మద్ ఖలీల్ ఇల్లు, **దక్షిణం:** అలాం సాబ్ ఇల్లు, **తూర్పు:** రోడ్డు, **పడమర:** స్మశానవాటిక.

**తేది: 17.05.2024** — సం/- అధీకృత అధికారి
**ప్రదేశము: హైదరాబాద్** — సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫతే మైదాన్ బ్రాంచ్


## ధరణి సమస్యలు తీరేది ఎన్నడో?

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక భూ సమస్యలను పరిష్కరిస్తామన్న, సీఎం రేవంత్ రెడ్డి
- ధరణి కమిటీలు ధరణి సదస్సులు అంటూ హడావిడి
- సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

**చేవెళ్ల మే 18 (నినాదం న్యూస్):** ధరణి పోర్టల్ ను ప్రక్షాళన చేసి సకాలంలో భూ సమస్యలను పరిష్కరిస్తామని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా, సమస్యలను పరిష్కరించకుండ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, బిజెపి యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి మండి పడ్డారు. శనివారం చేవెళ్ల మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు వైభవ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ధరణి సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, అన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లోఈసి సెల్లాడిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ కాక అధికారులు ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. కోర్ట్ లో భూ సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని. ఏదైనా సర్వే నెంబర్లులో సమస్య ఉంటే, సర్వే నెంబర్ మొత్తానికి ప్రపిటెట్ లిస్టులో పెడుతున్నారని, పేర్కొ న్నారు. అధికారులు గ్రామాలలో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని, రెవిన్యూ సదస్సులు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు హామీలు నెరవేర్చుడానికి నిధులు లేవన్నారు. ధరణి సమస్యలు పరిష్క రించడానికి నిధులు



ఏమైనా కావాలని హేదేవా చేశారు. అధికారంలో రాగానే సీఎం రేవంత్ రెడ్డి ధరణిని బంగాళాఖాతంలో పడేస్తానన్నారు. కేసీఆర్ ను తుగ్లక్ పాలనా అన్నారు. మరి మీ పాలనాను ఏమి అన్నాలన్నారు. ఏసి రూమ్ లో ఉండి కాలక్షేపణ చేయడం కాదు ప్రజల మధ్యలోకి వచ్చి ప్రజా క్షేత్రంలో సమస్యలు సమాధానాలు దొరుకుతాయి అన్నారు. ధరణి సమ స్యల వల్ల పేద మధ్య తరగతి కుటుంబలు అతల కుతులం అవుతున్నాయి అన్నారు. ధరణి సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కె సర్వాధికారాలు ఇస్తారా లేక మండల్‌కి ఒక కలెక్టర్‌ని కేటాయిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రములో ధరణి సమస్యను ఎప్పటి వరకు పరిష్కరిస్తారో చెప్పాలన్నారు.ధరణి సమస్యల ప్రభుత్వం తొందరగా పరిష్కరించాలని కోరారు.


## ఎప్ సెట్ ఇంజనీరింగ్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్, అగ్రి/ఫార్మాలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌లతో

# శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి

- ఇంజనీరింగ్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో పాటు టాప్ 10 లోపు 4 ర్యాంకులు, 100లోపు 51 ర్యాంకులు
- అగ్రి / ఫార్మా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తో పాటు టాప్ 10లోపు 7 ర్యాంకులు, 100 లోపు 59 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే

**హైదరాబాద్, మే18 (నినాదం న్యూస్) :** శనివారం విడుదలైన తెలంగాణ ఎప్ సెట్ 2024 ఫలితాల్లో ఇంజనీరింగ్ లోనూ, మెడికల్ లోనూ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి ఎప్పటిలానే రికార్డ్స్ క్రియేట్ చేసింది శ్రీచైతన్య. ఇంజనీరింగ్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో పాటు టాప్ 10 లోపు 4 ర్యాంకులు, 100లోపు 51 ర్యాంకులు. అగ్రి/ఫార్మాలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో పాటు టాప్ 10లోపు 8 ర్యాంకులు 100 లోపు 59 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులు సాధించి అటు ఇంజనీరింగ్‌లోనైనా ఇటు అగ్రి/ఫార్మాలో నైనా శ్రీచైతన్యకు పోటీలేదని నిరూపించారు. ఈ టాప్ ర్యాంకులు సాదించిన వారిలో అత్యధిక విద్యార్థులు శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు కావడం విశేషం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక్కసారో... రెండు సార్లో కాదు... ఏకంగా ఇంజినీరింగ్లో ఏడు సార్లు స్టేట్ ఫస్ట్ ర్యాంకులు, అగ్రి / ఫార్మాలోనూ ఏడు సార్లు స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించి విజయాన్ని ఆనవాయితీగా మార్చుకుని ర్యాంకుల సునామీ సృష్టించిన విద్యాసంస్థ శ్రీచైతన్యయేనని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ అత్యుత్తమ ఫలితాల వెనుక శ్రీచైతన్య సృష్టించిన అనితర సాధ్యమైన ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాములు, ఇంటర్నల్ టెస్ట్ పేపర్లు, స్టూడెంట్ టీచర్ వన్ తో వన్ అడాప్షన్ సిస్టమ్తో నిపుణులైన అధ్యాపక బృందం శిక్షణ కీలకంగా నిలిచాయని శ్రీమతి సుష్మ ఈ సందర్భంగా తెలియజేశారు. పోటీ పరీక్ష ఏదైనా, పరీక్షా విధానాలు ఎలా మారినా నెం.1 గా నిలిచేది తమ విద్యార్థులేనని రాబోయే జేఈఈ అడ్వాన్స్ మరియు నీట్ లో కూడా తమ విద్యార్థుల విజయ పరంపర ఇదే విధంగా కొనసాగిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఐఐటీ జేఈఈ నీట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నంబర్ వన్ హ్యాట్రిక్ ర్యాంకులతో తమ సత్తా చాటుకున్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా సుష్మ అభినందించారు.

తెలంగాణ ఎంసెట్ 2024 ఇంజనీరింగ్ శ్రీచైతన్య టాపర్స్



SATIVADA JYOTHIRADITYA HT. No: 2423U01806 1st RANK
GOLLA LEKHA HARSHAA HT. No: 2423U01669 2nd RANK
PUTTI KUSHAL KUMAR HT. No: 2422C16568 6th RANK
DHANUKONDA SRINIDHI HT. No: 2422V01053 10th RANK

తెలంగాణ ఎంసెట్ 2023 అగ్రి/మెడికల్ శ్రీచైతన్య టాపర్స్



ALOOR PRANEETHA Ht. No: 2412U01816 1st RANK
GADDAM SHRI VARSHINI HT. No: 2411R09048 3rd RANK
MD. AZHAAN SAAD HT. No: 2413A01540 6th RANK
V MUKHESH CHOWDARY HT. No: 2411U01710 7th RANK
J BHARGAV SUMANTH HT. No: 2411E11133 8th RANK
JAYASHETTY ADITYA HT. No: 2413E12034 9th RANK
POOLA DIVYA TEJA HT. No: 2412U01077 10th RANK


## విశ్వహిందూ పరిషత్ ప్రాంత గోరక్ష విభాగం సమావేశము



**హైదరాబాద్, మే18 (నినాదం న్యూస్) :** శనివారం భాగ్యనగర్ కోఠీ లోని ప్రాంత కార్యాలయంలో జరిగింది. రానున్న ఆరు మాసాలలో గోరక్ష, గో సేవ కొరకు నిర్వహించనున్న కార్యక్రమాల యోజన చేయడం జరిగింది. జూన్ మాసంలో ప్రత్యేకంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఉద్యమాన్ని ప్రణాళిక చేయటం జరిగింది. అన్ని గ్రామాలలో గ్రామ సర్పంచ్ లకు , అధికారులకు, పెద్దలకు గోరక్షణ గురించి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. జూలై మాసంలో విద్యార్థులకు గోవిజ్ఞాన పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించడం అయినది హిందూ బంధువులందరికీ జైశ్రీరామ్ జై గోమాత గోరక్షణ ఉద్యమం మే 26 నుంచి జూన్ 17 వరకు జరుపబడే జిల్లా సమావేశాలు మండల గ్రామస్థాయి విస్తృత సమావేశాలు మరియు అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ల ధర్నా కార్యక్రమాలు అదే విధంగా రాష్ట్రస్థాయిలో హోమ్ మినిస్టర్ చీఫ్ సెక్రటరీ కలవడం, గోరక్ష సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత కార్యదర్శి పండరినాథ్, క్షేత్ర గోరక్ష ప్రముఖ యాదగిరి రావు ప్రాంత గోరక్ష ప్రముఖ శ్రీ వెంకన్న సహగోరక్షా ప్రముఖ రమేష్, కరీంనగర్ విభాగం గోరక్షప్రముఖ ఊటుకూరు రాధాకృష్ణారెడ్డి , వరంగల్ శ్రీధర్ నిజామాబాద్ విభాగం గోరక్ష ప్రముఖ లక్కీ శ్రీధర్, భాగ్యనగర్ విభాగం గోరక్ష ప్రముఖ శ్యాం మొదలైన వారు పాల్గొన్నారు

# సంపాదకీయం

## మోడీ వల... జనం గిలగిల !

సార్వత్రిక ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. మరో మూడు విడతల్లో ఎన్నికల ప్రహసనం ముగియ నుంది. ప్రచారంలో నేతలు పరస్పర ఆరోపణలు, నిందలు వేసుకుంటున్నారు. కానీ ఎక్కడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరగడం లేదు. అధికార బిజెపి ఈ విషయంలో ముందున్నది. ఎక్కడా పెరుగుతున్న ధరల గురించి గానీ, నిరుద్యోగం, జిఎస్టీ భారం తదితర అంశాలను ప్రస్తావించడం లేదు. ప్రభుత్వరంగ సంస్థ అమ్మకాలపైనా ఇప్పుడు మాట్లాడడం లేదు. అందరినీ వంచించి, కాంగ్రెస్‌ను తిడుతూ మోడీ ద్వయం కాలక్షేప ప్రచారాలు చేస్తున్నారు. వారి ప్రచారానికి ప్రజలు ఓట్లేస్తారు. మోడీ హ్యాట్రిక్ సాధిస్తారు. కానీ మోడీ గెలిచినా..ఓడేది మాత్రం ప్రజలే అని గుర్తించాలి. ఈ క్రమంలో గతంలో స్విస్ బ్యాంక్‌లో దాచిన నల్లడబ్బు ను తెచ్చి ప్రజల అకౌంట్లలో వేస్తామని అన్నారు. ఏటా కోటి ఉద్యోగాలని అన్నారు.అలాగే ధరలను అదుపు చేస్తామని అన్నారు. అలాగే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి, వ్యవసాయాన్ని పండగ చేస్తామని అన్నారు. ఇవేవీ అమలు కాలేదు. అడిగితే సమాధానం లేదు. అయినా ప్రజలు అడగలేక పోతున్నారు. తాజాగా మోడీ మరో ప్రకటన చేశారు. అవినీతి కేసులకు సంబంధించి ఈడీ స్వాధీనం చేసుకున్న నోట్ల కట్టలపై ప్రధాన మంత్రి మోడి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సొమ్మంతా పేదలకే పంచిపెడతామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కొందరు వ్యక్తులు అధికార బలంతో తమ పదవులను దుర్వినియోగం చేసి పేదల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. ఆ డబ్బంతా తిరిగి వారికి చెందాలని కోరుకుంటున్నానన్నారు. ఇందుకోసం న్యాయబృందం సలహా కోరుతామన్నారు. చట్టపరంగా మార్పులు చేయాల్సి వస్తే దానికీ వెనుకాడబోమని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకున్న సొత్తును ఏం చేయాలో సలహా ఇవ్వాలని, ఇప్పటికే న్యాయవ్యవస్థను కోరామని ప్రధాని వెల్లడిరచారు. నిజంగా ఇంతకన్నా వంచన మరోటి ఉంటుందా..నిజానికి ఇది పట్టుబడ్డ డబ్బు. ప్రభుత్వానికి ప్రజలు రక్తం చిందించి జిఎస్టీ రూపంలో కడుతున్న డబ్బు గురించి మాట్లాడడం లేదు. మోడీ నిర్ణయాల కారణంగా నిర్మాణ రంగం కుదేలయ్యింది. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఒక్క ఫ్లాట్ కొనాలంటే కోటి రూపాయలు కావాలి. దానికి 5శాతం జిఎస్టీ అంటే 5 లక్షలు కట్టాలి. స్టీలు, సిమెంట్ ధరలు ఆకాశం వైపు దూసుకుని వెళుతున్నా అడ్డుకోవడం లేదు. కందిపప్పు 175 రూపాయాలకు కిలో అయ్యింది. పెసరపప్పు 150గా ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే ధరలు దాడులు చేస్తున్నారు. అయినా ఈ విషయాలను ప్రధాని ఎక్కడా ప్రస్తావించడం లేదు. ధరలను అదుపుచేసే పనితనది కాదన్నట్లుగా పాలన సాగించారు. పదేళ్లుగా ధరలదాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ఇలా ధరలదాడిని అరికట్టకుండా..ఇడి డబ్బులను పంచిపెడతానని కొత్తగా మభ్య పెట్టడం దారుణం కాక మరోటి కాదు. ఇవన్నీ చేయకుండానే మూడోసారి గెలుపు తమదేనని కోరుకుంటున్నారు.. 400 సీట్లు గెలుస్తామని ప్రజలే తమలో విశ్వాసం నింపారనీ.. వాళ్ల దృక్పథం తనకు తెలుసునన్నారు. 2019 ఎన్నికల నుంచే తమ కూటమికి 400 స్థానాల మెజార్టీ ఉందని చెప్పారు. ఈసారి 400 మార్క్ దాటాలని తమ నేతలకు చెప్పాం అని మోడి వివరిస్తున్నారు. ఇకపోతే సార్వత్రిక ఎన్నికల సమరం కీలక దశకు చేరుకున్న క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయన హోదాను సైతం మరిచి యాట్లాడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎస్పీతో కూడిన విపక్ష ఇండియా ఫోరం గెలిస్తే అయోధ్యలో రామమందిరాన్ని బుల్డోజర్‌లతో కూల్చివేస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. గతంలో బిజెపి అగ్రనేతలు వాజ్ పేయ్, అద్వానీలు ఇలా దిగజారి ఎప్పుడూ మాట్లాడలేదు. ఓట్ల కోసం మోడీ పడుతున్న తాపత్రాయనికి ఇది పరాకాష్టగా చూడాలి. 'ఇండియా' కూటమి విజయం సాధిస్తే అయోధ్య రాముడు మళ్లీ టెంట్‌లోకి మారతాడని ఆరోపించారు. ఇలాంటి ప్రచారాలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచించాలి. కరోనా అనంతరం ప్రజల బాధలు వర్ణనాతీతంగా ఉన్నా మోడీ పట్టించుకోవడం లేదు. మోడీ చాయ్ అమ్మిండన్న వాదనే తప్ప ఆయనకు సామాన్యుల కష్టాలు పట్టడం లేదు. పెట్రో ధరలతో దాడి చేస్తూ మోడీ సుద్దులు పలుకుతున్నారు. పెట్రో ధరలతో అన్ని రకాల ధరలు పెరిగి సామాన్యులు బతకడం భారంగా మారింది. ప్రజలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నా.. మోడీ తీరులో చలనం రావడం లేదు బిజెపి అధికారంలోకి వస్తే మార్పు వస్తుందనుకుంటే పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మోడీ, అమిత్ షాల ద్వయం పాలన సాగుతోంది. బిజెపిలో పెద్దరికం లేకుండా చేసి నిరంకుశ పాలనతో భారత్‌ను ఆర్థికంగా అధోగతి పాల్జేస్తున్న తీరు క్షంతవ్యం కాదు. ఇకపోతే ఏ పన్ను విధించినా అది నేరుగా ప్రజలపైనే పడుతుందని, దానివల్ల ప్రజలు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అని గుర్తించకుండా కేవలం జిఎస్టీ పరమౌషధం అన్న విధంగా ప్రచారం చేస్తూ వచ్చి ప్రజల నడ్డి విరిచారు. భారతదేశంలాంటి దేశంలో 18శాతం జిఎస్టీ అవసరమా అన్న ఆలోచన చేయడం లేదు. కేవలం 5శాతం సరిపోతుందని, అప్పుడు ఎక్కువ మంది జిఎస్టీ పరిధిలోకి వచ్చే అవకాశాలు పెరుగుతాయని, ఆర్థిక నిపుణులు మొత్తుకుంటున్నా పట్టించుకోని మోడీ సర్కార్, జిఎస్టీ గురించి చంకలు గుద్దుకుంటే సరిపోదు. అతిపెద్ద ఆర్థిక సంస్కరణ అంటున్న ప్రధాని మోడీ దివంగత ప్రధాని పివి నరసింహా రావు ఆర్థిక సంస్కరణలతో పోల్చుకోవాలి. ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రజలకు ఎలా చేరగలిగాయో ఆలోచన చేయాలి. పివికి భారతరత్న ఇచ్చామని చెప్పుకోవడం కన్నా ఆయన ఆచరించిన ఆర్థిక విధానాలను అనుసరించాలి. ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వసూలు చేసి ఓటుబ్యాంకు కోసం పథకాలు ప్రకటించి వాటికి ఖర్చు చేయడం మంచిది కాదు. మోడీ తన చౌకబారు విమర్శలను మానాలి. హుందాగా మాట్లాడాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో అదే చర్చ చేయాలి. ధరల అదుపునకు తీసుకోబోయే చర్యల గురించి ఎన్నికల్లో మాట్లాడాలి. ప్రజల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలి. అది జరగనంతకాలం మోడీ హ్యాట్రిక్ సాధించినా ..ప్రజలు మాత్రం జీవితంలో ఓడిపోతారని గుర్తించాలి.

### స్థానిక సంస్థల్లో సమవాటాకై
# బీసీలు పోరాడక తప్పదు!

కోదాడ,మే 18(నినాదం న్యూస్):

పార్లమెంటు ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వీటిని నిర్వహించాలంటే మొదట బీసి కులగణన అత్యవసరంగా జరుగాలి.దీనికి ముందుగా బీసీ కులాలకు సంబంధించి సమగ్రంగా అధ్యయనం చేయాలి అసెంబ్లీపార్లమెంటు ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వీటిని నిర్వహించాలంటే మొదట బీసీ కులగణన అత్యవసరంగా జరగాలి. దీనికి ముందుగా మొత్తం బీసీ కులాలకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాలి. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీసీ కులగణన జరుపుతామని రాహుల్ గాంధీ దగ్గర నుంచి కాంగ్రెస్ నేతలందరూ పదే పదే చెప్పారు. ఆ పార్టీ కులగణన చేస్తుందని, బడుగులకు న్యాయం చేస్తుందని బీసీ వర్గాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.

పార్లమెంటు ఎన్నికల ఫలితాలు జూన్ 4న రానున్నాయి. ఎన్నికల్లో బీసీలను తమవైపు తిప్పుకునేందుకు బీసీ కులగణన వాగ్దానం చేశారా? లేక చిత్తశుద్ధితోనే బీసీ కులగణన చేయటానికి సిద్ధపడతారా అన్నది ఇప్పుడు తేలాల్సి ఉంది. మొత్తం తెలంగాణకు సంబంధించిన సామాజిక వర్గాలు ఎవరెవరు ఏ రకంగా ఉన్నారు? వాళ్ళ జీవనవిధానం ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ స్థితిగతుల లెక్కలు తీయాలి. రాష్ట్రంలో ఉన్న 130 బీసీ కులాలకు సంబంధించిన వారందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు రావాలి. అలాగే బీసీ వర్గాల్లో ఎంబీసీలకు, సంచారజాతులకు, అందరికీ న్యాయం జరగాలి. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇస్తామని వాగ్దానం చేశారు. 42 శాతాన్ని ఏ లెక్క ప్రకారం కేటాయిస్తారు? బీసీలెంతమందో తెలియకుండా ఇంత శాతం అని ఎలా చెబుతారు?

ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నాయి. బీసీ(ఏ) గ్రూపులో 57 కులాలు, బీసీ(బీ) గ్రూపులో 234 కులాలు, బీసీ(సీ) గ్రూపులో ఒక కులం, బీసీ(డి) గ్రూపులో 35, బీసీ(ఇ)లో 14 కులాలున్నాయి. రాష్ట్రంలో ఉన్న 130 కులాల్లో స్థానిక సంస్థల్లో 7 నుంచి 10 కులాలకు మాత్రమే ప్రాతినిధ్యం ఉంది. మిగతా 120 కులాలు, అత్యంత వెనుకబడిన కులాలు, సంచార, అర్ధసంచార కులాలకు కనీస ప్రాతినిధ్యం లేదు. ఈ కులాలపై ఇంతవరకు సమగ్ర అధ్యయనం లేదు. వాళ్ళ దుర్భర జీవన విధానాన్ని స్వాతంత్ర్యం వచ్చాక పట్టించుకున్న పాలకులు లేరు. కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు వ్యతిరేకమైనది. పార్లమెంటులో పంచాయతీ రాజ్ చట్టాన్ని రాజ్యాంగ సవరణ చేయకుండా బీసీలకు రిజర్వేషన్లు పెంచటం సాధ్యం కాదు. బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చినా, 50 శాతం మించకుండా మాత్రమే చేయాలి.

బీసీ కులగణన చేయాలంటే సుమారు 8 నెలల నుంచి ఒక సంవత్సర కాలం పడుతుంది. జనాభా గణనలాగే ఉపాధ్యాయుల చేత దీనిని చేయించాలి. ఇది బీసీ కమిషన్ ఆధ్వర్యంలో జరగాలి. బీసీ కమిషన్ నివేదిక ఇవ్వకపోతే దానికి చట్టబద్ధత ఉండదు. బీసీ కులగణన అధ్యయనంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంతవరకు స్పష్టత లేదు. విధి విధానాలు ఖరారు చేశాక రెండు దశల్లో సమగ్రంగా అధ్యయనం చేయాలి.

కులగణన చేయకుండా రాష్ట్రప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లోకి వెడితే అది బీసీ వర్గాలకు తీరని అన్యాయం చేసినట్టు అవుతుంది. కులగణన కోసం బీసీలంతా సంఘటితంగా నినదించాలి. నేటికీ గ్రామాల్లో ఆధిపత్య వర్గాల పెత్తనమే నడుస్తోంది. ఊళ్లలో 50 శాతంగా ఉన్న బీసీలకు స్థానిక నాయకత్వాలు లేవు. తెలంగాణలో ఇంకా ఆధిపత్య వర్గాల కనుసన్నల్లోనే పంచాయతీ వ్యవస్థ నడుస్తోంది. రాష్ట్రంలో 12,769 గ్రామాలున్నాయి. బీసీ కులగణన జరిపి, పంచాయతీ రాజ్ చట్టసవరణ చేసి, రిజర్వేషన్లు కేటాయిస్తే 6000కు పైగా గ్రామపంచాయతీలు వీరికి చెందుతాయి. మొత్తం 33 జిల్లా పరిషత్‌లలో సగం స్థానాలు వస్తాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్లలో సగానికి పైగా బీసీలకు రావాలి. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు వర్గాలకు 50 శాతానికి పైగా సీట్లు లభించేలా కృషిచేయాలి.



అన్ని పార్టీలు బీసీ నినాదాలిస్తున్నాయి. బీసీలు మాత్రం ఆచరణ కోసం చూస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీ జనాభాకు అనుగుణంగా వాటా దక్కించుకుంటే తెలంగాణ రాజకీయ చిత్రం మారిపోతుంది. అది సామాజిక తెలంగాణకు తొలి అడుగు అవుతుంది.రాష్ట్రంలో 12,769 గ్రామాలున్నాయి. బీసీ కులగణన జరిపి, పంచాయతీ రాజ్ చట్టసవరణ చేసి, రిజర్వేషన్లు కేటాయిస్తే 6000కు పైగా గ్రామపంచాయతీలు వీరికి చెందుతాయి. కులగణన చేయకుండా రాష్ట్రప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లోకి వెడితే అది బీసీ వర్గాలకుతీరని అన్యాయం చేసినట్టు అవుతుంది. కులగణన కోసం బీసీలంతా సంఘటితంగా నినదించాలి.

– జూలూరు గౌరీశంకర్..

### ఉచిత పథకాలపై
# పునరాలోచన చేయాలి

**ఉపాధిని నిర్మాణాత్మక రంగానికి జోడించాలి**

**జిఎస్టీ స్లాబులపై పునరాలోచన చేయాలి**

న్యూఢిల్లీ:

వివిధ ఉచిత పథకాలను పునరాలోచన చేయాలి. ఉపాధి హామీ వల్ల వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. వాటి కారణంగా గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థ చితికి పోయింది. పనిచేయకున్నా కూలి వస్తోందన్న ధీమాతో ఇతరత్రా కూలీలకు వెళ్లడం లేదు. దీనిని నిర్మాణాత్మక పనులకు అనుసంధానం చేయడం ద్వారా ఆస్తులను సృష్టించే పథరకంగా మార్చాలి. విద్య,వైద్య రంగాలు, కమ్యూనికేషన్, రోడ్లు రవాణా రంగం అభివృద్ధి చేసి, ప్రజలు స్వయం సమృద్ధి సాగించేలా పాలన సాగించాలన్న ఆలోచన చేయడం లేదు. వనరులను ఉపయోగించి దేశాన్ని ఆర్థికంగగా బలోపతేం చేయాలన్న సంకల్పం కానరావడం లేదు. రాష్ట్రాలు కూడా ప్రజాకర్షక పథకాలతో డబ్బుల పందేరం చేయడం ద్వారా..ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా అవుతున్నాయి. ఇలాంటి దుబారా పథకాలపై కేంద్రం అజమాయిషీలో నియంత్రణ ఉండాలి. పండగలు, పబ్బాలు, కులాలు,మతాల పేరుతో డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా, కేవలం అభివృద్ధి పథకాలకు మాత్రమే ఖర్చు చేయగలగాలి. జిఎస్టీ ఆమోదించినప్పుడే వ్యక్తం అయిన అభ్యంతరాలను గమనించి పెద్దమొత్తంలో పన్నుల విధింపును భారంగా గుర్తించి ఆలోచన చేసివుంటే బాగుండేది. తొలుత వసూళ్లకు అలవాటు పడి ,ఇప్పుడు జిఎస్టీ తగ్గింపు వల్ల నష్టం వస్తోందని ప్రకటించడం కేవలం వ్యాపారధోరణి తప్ప మరోటి కాదు. ఇలాంటి నిర్ణయాలు తీసుకునేముందు నిపుణులతో చర్చించాలి. ఇలా చెబుతూ పోతే జిఎస్టీ ధరాఘాతాలపై పుస్తకాలే రాయొచ్చు. అయితే జిఎస్టీ అమలు కోసం తొందరపాటు ప్రదర్శించిన సమయంలోనే దీనిపై సవాలక్ష అనుమానాలు, అభ్యంతరాలు ఉన్నాయని విపక్షాలు గగ్గోలు పెడుతున్నా, వ్యాపారులు ఆందోళన చేస్తున్నా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ సర్కార్ దూకుడుగా అమలు చేసింది. అనేక అంశాలపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసినా అవి చెల్లుబాటు కాలేదు. జీఎస్‌టీకి అమలుకు కేంద్రం వ్యవహరిస్తున్న తీరే తమను ఆందోళనకు గురిచేస్తోందని పలు రాష్ట్రాలు చెప్పినా ఫలితం లేకుండా పోయింది.కేవలం వ్యాపార ధోరణితో తీసుకున్న నిర్ణయం తప్ప పాలనా సంస్కరణ అనడానికి లేకుండా చేశారు. నేటికీ వ్యాపారుల్లో ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వర్తకులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదు. చివరకు చేనేత లాంటి రంగాలపైనా జిఎస్టీ వేయడం దారుణం కాక మరోటి కాదు. నోట్లరద్దు సమయంలో వ్యవహరించిన తొందరపాటునే ఇక్కడా ప్రదర్శిస్తున్నారు. దుష్పరిణామాలు వస్తున్నా సరిదిద్దుకోవడం లేదు. జిఎస్టిపై చిన్న, మధ్యతరగతి వ్యాపారులు ఆందోళనతో ఉన్నారు. అభ్యంతరాలకు అవకాశం ఇవ్వకుండా ఒకే దేశం ఒకే పన్ను విధానం అంటూ అమలులోకి తీసుకుని వచ్చాక గానీ ప్రజలకు జిఎస్టీ అంటే ఏమిటో తెలిసింది. ఏకీకృత పన్ను విధానం అమల్లోకి వచ్చిందే తప్ప ఆర్థిక సంస్కరణలు అనడానికి వీల్లేకుండా చేసింది. ఇలాంటి పాలకులు చేస్తున్న విన్యాసాలకు ప్రజలు బలవుతున్నారు. కరోనా తరవాత ప్రజలు ఆర్థికంగా కుంగిపోయారు. చేయడానికి పనులు లేక బతుకీడుస్తున్నారు. చాయ్ అమ్మిన వారికి సామాన్యుల కష్టాలు తెలుస్తాయని అంటారు. కానీ డబ్బున్న వాడికి ఊడిగం ఎలా చేయాలో మన నేతలు చేసి చూపిస్తున్నారు. ఇప్పటికైనా మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆయా రంగాలపై సమీక్షించుకోవాల్సి

### మేడిగడ్డ రిపేర్లలో
## ఆలస్యంగా నిర్ణయం

**వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ సమయం వృధా**


హైదరాబాద్:

ఎన్నికలతో పాటు, కొంత ఉదాసీనత కారణంగా మేడిగడ్డ వద్ద రోణ చర్యలకు ఆలస్యంగా అయినా నిర్ణయం తీసుకున్నారు. ఈయేడు త్వరగా రుతుపవనాలు వస్తాయని అంటున్నారు. మరో పక్షం రోజులే ఇందుకు గడువు ఉంది. వర్షాలకు ముందే మరమ్మత్తులు చేస్తేనే నీటిని ఎత్తి పోయడానికి అవకాశం ఉంటుంది. ఈ పదిహేను రోజుల్లో ఇది పూర్తవుతుందా అన్నదే అనుమానం. వర్షాకాలంలో మేడిగడ్డ బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణచర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ చేసిన మధ్యంతర సిఫారసులకు సంబంధించిన పనులను ఎల్అండ్‌టీ సంస్థ ప్రారంభించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు చేపట్టాల్సిన సత్వర పనులపై ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ఈఎన్సీ జనరల్, ఈఎన్సీ (ఓఅండ్‌ఎం), సీఈ (సీడీవో), రామగుండం సీఈతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటయిన జ్యుడిషియరీ కమిషన్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు కమిషన్ ప్రత్యేకంగా బాక్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 31 వరకు ఈ పక్రియ కొనసాగనుంది. ఫిర్యాదులు చేసేవారెవరైనా సరే సాక్ష్యాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదని తెలిసింది. కాగా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 6న రాష్టానికి రానున్నారని సమాచారం.

(ఆధ్యాత్మిక చింతన )

## అహంకారానికి దూరంగా ఉండాలి

చాణక్య నీతి ప్రకారం అహంకారానికి దూరంగా ఉండాలి. ఇది శత్రువుకు ప్రయోజనాన్ని అందిస్తుంది. అహంకారం కలిగిన వ్యక్తి తరచూ తప్పుడు నిర్ణయాలు తీసుకుంటాడు. అది ఆ తరువాత శత్రువుకు అవకాశంగా మారుతుంది. శత్రువు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాడు. అందుకే అహంకారానికి దూరంగా ఉండాలి. అహంకారం అనేది మనిషికి అతి పెద్ద శత్రువు.అందుకే చాణక్య నీతి ప్రకారం, ఆరోగ్యకరమైన మనస్సు ఆరోగ్యకరమైన శరీరంలోనే ఉంటుంది. ఎలాంటి సమస్యనైనా పరిష్కరించడానికి మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నిరంతరం కృషి చేయాలి. ఆరోగ్యం విషయంలో ఎలాంటి అజాగ్రత్త ఉండకూడదు. తగిన ఆరోగ్యం ఉంటే పని సామర్థ్యం పెరుగుతుంది. శక్తియుక్తులు పెంపొందుతాయి. శత్రువును ఓడిరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. చాణక్య నీతి ప్రకారం సత్యాన్ని అంటిపెట్టుకునే మనిషి నీతినియమాలను అనుసరిస్తాడు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని కలిగి వుంటాడు. అటువంటప్పుడు శత్రువు అతనికి భయపడతాడు. సత్యాన్ని అంటిపెట్టుకునే లక్షణాన్ని ఎప్పటికీ వదులుకోకూడదు. సత్యాన్ని ఎవరూ ఓడిరచలేరు. దీనిని పాటించేందుకు కొంత సమయం పట్టవచ్చు. కానీ చివరికి సత్యమే విజయం సాధిస్తుంది. ఈ విషయం ఎప్పటికీ మరచిపోకూడదు. చాణక్య నీతి ప్రకారం, శత్రువు మీ ప్రతి కదలికను, కార్యాచరణను నిశితంగా గమనిస్తూ ఉంటాడు. అటువంటప్పుడు మీ స్వల్ప అజాగ్రత్త కూడా అతనికి ప్రయోజనకరంగా మారుతుంది. మీరు శత్రువును ఓడిరచాలనుకుంటే, మీరు నిత్యం మీ చుట్టూ నమ్మకమైన వ్యక్తులను ఉంచుకోవాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, కఠినమైన క్రమశిక్షణ కలిగివుంటూ నీతి నియమాలను పాటించాలి.



## కావేరీ జలాలపై పట్టింపు లేని స్టాలిన్

**బిజెపి ఎంపి అభ్యర్థి తమిళిసై విమర్శలు**

చెన్నై:

రాష్ట్రంలో దశాబ్దాలుటా డీఎంకేకు వంతపాడుతుంటే కాంగ్రెస్ ఎలా అభివృద్ధి చెందగలదని, తెలంగాణా మాజీ గవర్నర్, సౌత్ చెన్నై లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ప్రశ్నించారు. ఏ పార్టీ అయినా స్వశక్తితో ఎదగాలని, ఇతర పార్టీల దయాదాక్షిణ్యాల పై ఎదగకూడదని హితవు పలికారు. శనివారం ఆమె వేలూరు జిల్లా స్వర్ణాలయ సందర్శనకు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కావేరి డెల్టా జిల్లాలకు 2.5 టీఎంసీల కావేరి జలాలు విడుదల చేయాలని కావేరి నిర్వాహక మండలి కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలిచ్చినా ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇండియా కూటమిలోనే డీఎంకే, కాంగ్రెస్ పార్టీలున్నాయని, అలాంటప్పుడు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి స్టాలిన్ కావేరి జలాల కోసం ఎందుకు ఒత్తిడి చేయలేకపోతున్నారో తనకు అర్థం కావడం లేదని తమిళిసై అన్నారు. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల వ్యాపారాలు జోరుగా జరుగుతున్నా డీఎంకే ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆమె ఆరోపించారు.

# గ్రూప్-1 ప్రరీక్ష నిర్వహణ ఏర్పాట్లకు చర్యలు

## జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 18 నినాదం న్యూస్):** జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి శనివారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లు, జిల్లా ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, జిల్లా నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించే నేపథ్యంలో చేపట్టాల్సిన విధి విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు 5468 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా సామర్థ్యం 13 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. వికారాబాద్ లో 7, తాండూర్ లో 4, పరిగిలో 2 కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అన్ని వసతులతో సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు. టిఎస్ పిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలతో నిరంతర విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**పూర్తి బందోబస్తు మధ్య నిర్వహిస్తాం: ఎస్పీ కోటిరెడ్డి**

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష సమయంలో పూర్తి పోలీసు బందోబస్తు మధ్య శాంతియుత వాతావరణంలో పరీక్ష నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కేంద్రాల వద్ద మహిళ కానిస్టేబుల్, హెూంగార్డులను విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణలు ఉన్నారు.

## అమ్మవారికి కార్పొరేటర్ ప్రత్యేకపూజలు



**కుత్బుల్లాపూర్, మే 18 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవంలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో హనుమంతరెడ్డి ప్రత్యేక పూజలు





**కుత్బుల్లాపూర్,మే18 (నినాదం న్యూస్) :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ ఫాక్స్‌సాగర్ వద్ద ఉన్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని కుత్బులాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు హనుమంత రెడ్డి ఆయన ముఖ్య అనుచర నాయకులను ఆలయ మర్యాదలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, నాగిరెడ్డి, తులసి, జగదీశ్, రాహుల్, బాలాజీ, భాస్కర్ రెడ్డి, కరణ్, హరి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



**కోడంగల్ మే 18 (మనం న్యూస్):** కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం చిల్ముల్ మైలారం గ్రామానికి చెందిన వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.బొంరాస్ పేట్ మండల ఎస్సై రవూఫ్ తెలిపిన వివరాలు ప్రకారం చిల్ముల్ మైలారం గ్రామానికి చెందిన బంధప్ప తండ్రి అంజిలప్ప (34) గతకొద్ది రోజులుగా భార్యభర్తల విషయంలో మరియు కుటుంబ సమస్యలతో బాధపడుతున్న కారణంగా మనస్థాపానికి గురైన తాను శనివారం ఉదయం 8 గం.సమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయంలో ఇంటి పక్కన గల గదిలో ఫ్యాన్ కు నైలాన్ త్రాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని తండ్రి అంజిలప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ జాప్యం.. రైతుల ధర్నా



**కొల్చారం 18 మే (నినాదం న్యూస్:):** అకాల వర్షాల వలన పండించిన ధాన్యం పాడైపోతుందని ప్రభుత్వం లారీలు సక్రమ సమయంలో పంపించకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మెదక్ జిల్లా కొల్చారం మండలం దుంపలకుంట చౌరస్తాలో ఎనుగండ్ల గ్రామానికి చెందిన పలువురు రైతులు శనివారం రాస్తారోకో చేపట్టారు. మెదక్ జోగిపేట రోడ్డుపై దుంపలకుంట చౌరస్తా వద్ద రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్ నిలిపి రైతులు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాటి నుండి కేవలం 20 లారీల ధాన్యం కూడా తరలించలేదని, కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం ఎక్కడివక్కడనే రాశులుగా ఉన్నాయన్నారు. ఇటీవల రెండు మూడు పర్యాయాలు కురిసిన వానకు ధాన్యం తడుస్తూ అక్కడనే ఉన్నా ఒక్క అధికారి కూడా వచ్చి చూసిన పాపాన పోలేదు అన్నారు. దీనికి తోడు లారీల కొరత తీవ్రంగా ఉందని, తూకం వేసిన ధాన్యం బస్తాలు సైతం తడిసి మొలకలు ఎత్తుతున్నాయన్నారు. సుమారు రోజుకు నాలుగు లారీల చొప్పున ధాన్యం తరలిస్తేనే తమ గ్రామంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ధాన్యం తరలింపులో జాప్యం చేయకుండా, సకాలంలో లారీలు వచ్చేలా చూడాలని కోరారు. కాగా సమాచారం అందుకున్న కొల్చారం తహసిల్దార్ గఫర్ మియా, ఎస్సై మహమ్మద్ గౌస్, ఆర్ ఐ ప్రభాకర్ లు ఘటన స్థలానికి చేరుకుని రైతులకు నచ్చచెప్పి రాస్తా రోకో విరమింప చేశారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం..



**హైదరాబాద్, మే 18 (నినాదం న్యూస్)** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. గంటకు 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచాయి. దీంతో వనస్థలిపురంలోని చింతల్‌కుంట వద్ద హైదరాబాద్ %-% విజయవాడ జాతీయ రహదారిపై భారీగా నీరు చేరి చెరువును తలిపిస్తోంది. దీంతో పనామా-ఎల్బీనగర్ మధ్య వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మీ ఆదేశించారు. హైదరాబాద్ వర్షాలపై జోనల్ కమిషనర్లు, ఎస్ఈలతో మేయర్ విజయలక్ష్మి శనివారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాలు, నాలాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

## కూన శ్రీశైలం గౌడ్‌కు పెళ్లిరోజు శుభాకాంక్షల వెల్లువ





**కుత్బుల్లాపూర్, మే 18 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

### హాజరైన శాసనసభ్యుడు డాక్టర్ మురళి నాయక్





**కేసముద్రం, మే 18) (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం అమినపురం గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీంబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన జెండ మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ హాజరై శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజాలు నిర్వచించారు. అనంతరం శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద జెండ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా నిర్వచించడంతో పాటూ అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు బాణాల నాగరాజు, దసురు నాయక్, అం బాటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వర రావు, గూగిల్ల బ్రహ్మాచారి,తంగళ్లపల్లి కృష్ణమూర్తి, తుమ్మనపల్లి వెంకట్రం నర్సయ్య, మహేశ్వరం వేణుమాధవ్, బాణాల రమేశ్,గిగిల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి మేము సైతం మీకోసం ఫౌండేషన్

- **సూరారం కాలనీకి చెందిన బ్రెయిన్ స్ట్రోక్‌తో మంచానపడ్డ రాజేందర్ కుటుంబానికి సహకారం**





**కుత్బుల్లాపూర్, మే 18 (నినాదం న్యూస్):** ఆపదలో ఉన్నవారికి అనారోగ్యంతో మంచాన పడి కుటుంబానికి భారంగా మారిన కుటుంబాలకు మేము సైతం అండగా ఉంటామని మీకోసం ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చారు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ సూరారం కాలనీకి చెందిన రాజేందర్ అనే వ్యక్తి కొన్ని నెలల క్రితం బ్రెయిన్ స్టోక్ రావడంతో మూడు సంవత్సరాలు మంచానికే పరిమితం అయ్యారు. రాజేందర్ మంచానికి పరిమితం కావడంతో కుటుంబం గడవడం ఇబ్బందిగా మారి కుటుంబంలో ఆర్థికపరమైన సమస్యలు ఎక్కువయ్యాయి. రాజేందర్ కుటుంబం మేము సైతం మీకోసం ఫౌండేషన్‌నీ సంప్ర దించగా ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్, ఫౌండేషన్ సభ్యులు, లిల్లీ సింగ్, స్రవంతి ట్రాఫిక్ పోలీస్‌ఉ, హలిగే నర్సింగ్, కలిసి రాజేందర్ కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, కూరగాయలు ,పండ్లు అందజేశారు. రాజేందర్ కు కావలసిన మందుల కొనుగోలుకు కావలసిన మొత్తం ఖర్చును మేము సైతం మీకోసంబి ఫౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన శివకుమార్ యాదవ్ భరిస్తాననీ, కుటుంబానికి అండగాబి ఉంటామని భరోసా ఇచ్చారు. దీంతో పలువురు కాలనీలో మేము సైతం ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఆపదలో ఉన్న వారికి అండగా ఉండేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. డబ్బు సంపాదన ధ్యేయంగా ఉన్న ఈ రోజుల్లో అనారోగ్యంతో మంచాన పడి ఇల్లు గడవని నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబానికి మీకు అండగా మేము ఉంటున్నామని ముందుకు వచ్చిన మేము సైతం మీకోసం ఫౌండేషన్ సభ్యుల ఆలోచన విధానం అభినందనీయమని, ఆదర్శప్రాయం అని కొనియాడారు.

### ప్రతిగింజను ప్రభుత్వమే

# కొనుగోలు చేస్తుంది


## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 18 (నినాదం న్యూస్):** శనివారం జిల్లాలోని పెద్దేముల్ మండలం మంబాపూర్, తాండూరు మండలం చెనుగోల్, యాలాల మండలం బెన్నూర్, బొమ్మరాస్ పేట్ మండలం తుంకిమెట్ల లోని వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ రైతులు పండించిన గిట్టుబాటు ధరను చెల్లిస్తూ వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకూడదని ఆయన భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యాన్ని సేకరించాలని వరి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్ లను ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లర్లకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని లారీలలో ఎత్తేందుకు వీలుగా కూలీల సంఖ్యను పెంచుకోవాలని ఆయన సూచించారు. ధాన్యాన్ని సేకరించిన రైతుల వివరాలను ఆన్ లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టం లో (ఓపిఎంఎస్ ట్యాబ్) పొందుపరచాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, ధాన్యం తడవకుండా టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని పిపిసి ఇన్చార్జ్ లకు ఆయన సూచించారు. వర్షం పడే సూచనలను అనుసరించి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా రైతులకు సూచించాలని తెలిపారు. వరి ధాన్యంను శుభ్రపరచి, తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకొని వరి సేకరణ కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు సూచించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, డిసిఎంఎస్ మేనేజర్ ఎల్లయ్య లు వున్నారు.

### వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వేడుకలకు

## హాజరైన బిఆర్ఎస్ నేతలు



**కుత్బుల్లాపూర్, మే 18 (నినాదం న్యూస్):** శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 33వవార్షికోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ ఆయా డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్‌విభాగం అధ్యక్షులు సోమేశ్‌యాదవ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి పూజా కార్యక్రమాలలో పాల్గొని అనతరం అన్నదాన కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని భక్తులకు భోజన ఆహార పదార్థాలు వడ్డించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరసింహ, శ్రీనివాస్, కృష్ణ, లింగం, కిరణ్ కుమార్, సురేష్, వసంత కుమార్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా వాసవి జయంతి ఉత్సవాలు



**కేసముద్రం మే 18 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలంలో శ్రీ సీతారామ మందిరంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 45 వ వార్షిక శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు ఆలయ కమిటి అధ్యక్షులు వోలం సత్యనారాయణ పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించినసామూహిక కుంకుమార్చన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి జయింతి పురస్కరించుకుని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తొనుపునూరి వెంకటేశ్వర్లు, ఎస్ ఆర్ ఆర్ మిత్రమండలి అధ్యక్షులు మంచన శ్రీనివాస్ , శ్రీ వాసవి మిత్రమండలి అధ్యక్షులు చిల్లంచర్ల సతీష్ , బిజ్జాల ప్రభాకర్ , తేరాల సమ్మయ్య , మదూరిదినేష్, మాలె రవి , వోలం చంద్రశేఖర్ , శ్రీరాం చంద్రన్ , వోమ సంతోష్ , బచ్చులక్ష్మినారాయణ మరియు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం రవాణాలో మిల్లర్ల జాప్యం..





**కొల్చారం మే 18( నినాదం న్యూస్):** ధాన్యం రవాణా ఆలస్యం కావద్దని, లారీలలో ధాన్యం రవాణా చేసే చేస్తున్న సమయంలో ఆలస్యమైతే సహించేది లేదని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించినప్పటికీ, కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న రైస్ మిల్లర్లు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని సత్య సాయి రైస్‌మిల్, శ్రీ బాలాజీ రైస్‌మిల్, శ్రీ దుర్గా రైస్ మిల్ కొల్చారం మండల వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్‌లో సుమారుగా 30 నుంచి 40 లారీలు రైస్ మిల్ ముందర ఆగి ఉన్నాయి. ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో మిల్లర్ల ఆలస్యం చేయడం వలన, రైతులకు లారీలు తొందరగా రాకపోవడం వలన, రైతులు రహదారులపై ధర్నాలు రాసారోకలు నిర్వహిస్తున్నారు. వానాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలలో 50% కూడా మిల్లులకు. చేరవేయలేదు. వర్షాకాలం సమీపిస్తున్నందున ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు పంపించేలా కలెక్టర్ అధికారులకు ఆదేశించాలని కొల్చారం మండల గ్రామస్తులు కోరుతున్నారు.



అయ్యా కలెక్టర్ గారు మాది మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న గణపురం గ్రామం ధాన్యం నూర్పిడి చేసి నెల రోజులు గడుస్తున్నప్పటికీ మా ధాన్యాన్ని ఇంకా తూకం వేయలేదు, అంతేకాకుండా అకాల వర్షాల వలన ఎండలో ఎండబెట్టడం వలన ధాన్యం నాసిరకంగా తయారు కావడం వలన, ధాన్యాలు మొలకలు వచ్చి మేము తీవ్రంగా నష్టపోతున్నాము. ఇకనైనా మాపైన దయ చూపరు....

**- యువరైతు గోవర్ధన్ గ్రామం చిన్న ఘనాపురం.**

# రాకేష్ రెడ్డి గెలుపు కోసం ఎంపీ రవిచంద్ర ముమ్మర ప్రచారం

**ఖమ్మం ప్రతినిధి, మే18,( నినాదం న్యూస్):** నల్లగొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గం నుంచి జరుగుతున్న ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు తదితర ప్రముఖులతో కలిసి ఉమ్మడి జిల్లాలో శుక్రవారం సుడిగాలి పర్యటనలు చేశారు. తొలుత ఖమ్మంలోని స్థంభాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం తదితరులు ఉన్నారు.

**ఎంపీ వద్దిరాజు ఖమ్మం న్యాయవాదులతో సమావేశం..**

రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తదితరులు ఖమ్మం రెస్టిన్ హెూటల్ లో న్యాయవాదులతో పరిచయ కార్యక్రమం జరిగింది. బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది బిచ్చాల తిరుమలరావుఅధ్యక్షత వహించారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో న్యాయవాదులు సుగుణారావు, రెంటాల ఆనంద్, కొత్త వెంకటేశ్వర రావు, పసుపులేటి శ్రీనివాస్, ముక్తేశ్వర రావు, చింతల వెంకటేశ్వరరావు, దిలీప్ చౌదరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



**ఇల్లందులో ఎంపీ వద్దిరాజు సుడిగాలి పర్యటన**

ఈనెల 27న జరిగే ఉపఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఇల్లందులో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పర్యటించారు. తెలంగాణ పోరాట యోధుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్ నివాసంలో ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీ బాధ్యులతో సమావేశమయ్యారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ త్వరలో ఇల్లందు రానున్నారని, పార్టీ నాయకులు, పట్టభద్రులతో సమా వేశమవుతారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.సమావేశానికి మాజీ ఎమ్మెల్యేహరిప్రియ నాయక్,నాయకులు లక్కినేని సురేందర్, ఖమ్మంపాటి రేణుక, పరుచూరి వెంకటేశ్వర్లు, తాతా గణేష్,లక్ష్మణ్ నాయక్ హాజరయ్యారు.



**పట్టభద్రులు బిఆర్ఎస్ వైపే..ఎంపీ వద్దిరాజు**

పినపాక నియోజకవర్గం పరిధిలోని మణుగూరు తెలంగాణ భవన్ లోఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి వద్దిరాజును ఘనంగా సత్కరించారు.ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు అందరూ బీఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. మణుగూరు తెలంగాణ భవన్ కు శుక్రవారం మధ్యాహ్నం విచ్చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తదితరులు ఆత్మీయ స్వాగతం పలికి వారిద్దరిని శాలువాలతో సత్కరించారు. పాల్వంచలో శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, కొత్తగూడెం మునిసిపల్ ఛైర్ పర్సన్ సీతామహాలక్ష్మీ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## బస్సు కింద పడి మహిళ మృతి



**ఖమ్మం ప్రతినిధి మే 18(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా రూరల్ మండలం కొణిజర్ల ఎంపీడీవో కార్యాలయము సమీపంలో క్రాస్‌రోడ్డులో శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.శనివారం ఉదయం మహిళ కొణిజర్ల నుండి ఖమ్మం వెళ్ళే క్రమంలో బస్సు ఎక్కి ఫుట్ బోర్డు పై నిలబడి ఉండగా.కాలుజారి ఆమె ప్రయాణి స్తున్న బస్సు కింద పడి మృతి చెందింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసు లు వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## సెల్‌ఫోన్ రికవరీ



**ఆళ్లపల్లి మే 18 (నినాదం న్యూస్):** సెప్టెంబర్ నెలలో చంద్రాపురం గ్రామానికి చెందిన శివకుమార్ అనే యువకుడి ఫోన్ అదే క్రమంలో ఆళ్లపల్లి గ్రామానికి చెందిన జహీర్ అనే యువకుడి ఫోన్ అనుకోకుండా ఎక్కడో పోగొట్టుకొని ఇబ్బంది పడుతున్న తరుణంలో, స్థానిక ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా... బాధితుల యొక్క ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రతీష్ నేతృత్వంలో ఎంతో కృషిచేసి, సిఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీని ఉపయోగించి, బాధితుల బాధలకు భరోసా కల్పించి, తక్కువ కాల వ్యవధిలోనే పోగొట్టుకున్న సెల్ ఫోనులను వెతికి పోలీస్ స్టేషన్కు తెప్పించి బాధితులను పిలిపించి బాధితులకు సెల్ఫోన్లను అందజేశారు. ఎస్సై రతీష్ మాట్లా డుతూ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు అప్పగించామని ఇకమీదట ఫోన్ పోగొట్టుకున్న వారు బాధపడాల్సిన పనిలేదని వెంటనే ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్కు మరియు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీసు వారు ప్రవేశపెట్టిన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఫోన్లను వెతికి పట్టుకొని బాధితులకు అప్పగించటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.పోగొట్టుకున్న ఫోన్లు దొరకవని నిరాశ పడిన మాకు ఫోన్ దొరకడం చాలా ఆనందంగా ఉందని పోలీసుల తీరు పట్ల బాధితులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యతమైన సేవలు అందించాలి: సీఐ తిరుపతిరెడ్డి

**కారేపల్లిలో ఆర్కె అగ్రి ప్రొడక్ట్స్ దుకాణం ప్రారంభం**





**కారేపల్లి, మే 18 (నినాదం న్యూస్):** రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి విలువైన సేవలు అందించాలని సిఐ తిరుపతిరెడ్డి అన్నారు. కారేపల్లి పెట్రోల్ బంక్ పక్కన ఏర్పాటు చేసిన ఆర్కె అగ్రి ప్రొడక్ట్స్ ఎరువులు, విత్తన విక్రయాల దుకాణాన్ని శనివారం సీఐ ప్రారంభించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో పురుగుమందులు, విత్తనాలు అందించాలని ప్రోప్రైటర్ కృష్ణ, రాజులకు సూచించారు. రైతులందరికీ అనువైన ప్రదేశంగా ఉందని అన్నారు. విక్రయాలపై రైతుకు ప్రతిదానికి వివరాలతో కూడిన రసీదులను అందించాలన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దేవులా నాయక్, లాలునాయక్, భగవాన్ లాల్, కృష్ణ, శోభన్ బాబు, బాలు నాయక్, బాబులాల్, శివా నాయక్, రైతులు నాగేశ్వరరావు, మంగీలాల్, రవి, రామ్ సింగ్, పర్ష, బిచ్చు, మంగ్యా, పతియా, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు..

# ఇవిఎంల భద్రతకు అన్ని జాగ్రత్తలు: కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి మే 18(నినాదం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ ఇవిఎం స్ట్రాంగ్‌రూంలను ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ శనివారం తనిఖీలు చేశారు. లివర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇవిఎం ల భద్రతకు అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు.ఖాళీగా ఉన్న వెంటిలేటర్, కిటికీలను ఇటుకలతో మూసివేయాలన్నారు. వర్షపు జల్లులు లోనికి రాకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూంల భవనంపై స్లాబ్‌ను పరిశీలించారు. వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు అప్రమత్తంగా వుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. సిసి కెమెరాలను పరిశీలించారు. ఎల్ఇడి స్క్రీన్‌పై 7 సెగ్మెంట్ల, పోస్టల్ బ్యాలెట్ల స్ట్రాంగ్‌రూంల వ్యూను పరిశీలించారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.రిటర్నింగ్ అధికారి తనిఖీ సందర్భంగా ఆర్ అండ్ బిఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, ఆర్అండ్‌బి ఏఇఇ విశ్వనాథ్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిఓ రాజారావు, అధికారులు తదితరులు ఉన్నారు.

# బతుకు బండిని రోడ్డు ఎక్కించండి....



**సత్తుపల్లి, మే 18 (నినాదం న్యూస్):** బతుకు బండిని రోడ్డు ఎక్కించాలంటూ లారీ, టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాగుతున్న నిరసన కార్యక్రమం శనివారం 5రోజుకు చేరుకుంది. ఇల్లందు లారీ అసోసియేషన్ నాయకులు సంఘీభావం తెలపగా, అఖిలపక్షం నాయకుల నుంచి మద్దతు లభించింది. ఆర్‌సిహెచ్‌పిని నిలిపివేసి రోడ్డు మార్గం ద్వారా బొగ్గును తరలించాలని, స్థానిక లారీలకు 40 శాతం బొగ్గును ఇవ్వాలని యూనియన్ వారు కోరుతుండగా. సింగరేణి యాజమాన్యం మాత్రం నిలిపివేయడం కుదరదని ఖరాకండిగా చెప్పడంతో, యాజమాన్యంతో పలు దఫాలుగా జరిగిన చర్చలు సైతం విఫలమయ్యాయి. తగ్గేది లేదంటూ లారీల యజమానులు, సింగరేణి యాజమాన్యం భీష్మించుకు కూర్చోవడంతో సమస్య కొలిక్కి రావడం లేదు. సింగరేణి వలన భూములు కోల్పోయిన కూడా అధైర్య పడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని ఉద్దేశంతో అప్పులు చేసి లారీలు కొనుగోలు చేశామని, భూములు తీసుకున్న రోజు ఉన్న మాటలు నేడు సింగరేణి యాజమాన్యం విస్మరించడం బాధాకరమని, భూ నిర్వాసితులుగా తమకు సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీ లను నెరవేర్చే వరకు నిరసన కార్యక్రమం ఆగదని యజమానుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి రమేష్ రెడ్డి, పీ.ఎల్ ప్రసాద్, కోటిరెడ్డి, షేక్ కీజర్, నజీర్ బాబు, షేక్ లియాఖత్, ఐ.శ్రీనివాసరావు, మునీర్, కోట మోహన్ రావు, సూరిబాబు, వేముల విశ్వనాథం, మౌలాలి, దాసు, మిరియం మధు, మస్తాన్, అన్వర్, రెహమాన్, చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి కోసం తల్లిని, చిన్నారులను హతమార్చిన కిరాతకుడు

**ఖమ్మం ప్రతినిధి మే 18(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వేంకటేశ్వర్లుకి తల్లి పిచ్చమ్మతోపాటు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. కాగా జల్సాలకు అలవాటు పడిన వెంకటేశ్వర్లు రెండు సంవత్సరాల కిందట మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని కట్టుకున్న భార్యను హత్య చేశాడు. ఆ సమయంలో కొంతకాలం జైలు జీవితం గడిపిన అతను బెయిల్ పై ఇంటికి వచ్చాడు.ఆ తర్వాత కూడా అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తూ కుటుంబానికి దూరంగా ఖమ్మం నగరంలో ఆమెతో కలిసి సహజీవనం చేస్తున్నాడు. దీంతో వెంకటేశ్వర్లు తల్లి పిచ్చమ్మ ఇద్దరు మనుమరాళ్ళని సాకుతూ గోపాలపేటలోనే నివాసం ఉంటోంది.

**పిల్లల పేరిట ఆస్తి...!**

తన కొడుకు నేర ప్రవృత్తి గురించి తెలిసిన పిచ్చమ్మ ఇద్దరు మనవరాళ్ల భవిష్యత్తు గురించి ఆలోచనలో పడింది.దీంతోతన పేరిట ఉన్న స్థిరాస్తిని



ఆఇద్దరు పిల్లల పేరిటపెట్టాలని నిర్ణయం తీసుకుంది.ఈమేరకు ఈ విషయాన్ని గ్రామపెద్దల దృష్టికి సైతం తీసుకొచ్చింది. వారు కూడా ఇం దుకు అంగీకరించడంతో పిల్లల పేరిట ఆస్తిని బదలాయించేందుకు నిశ్చయించారు. విషయం తెలుసుకున్న వెంకటేశ్వర్లు ఆవేశంతో ఊగిపో యాడు. తన తల్లి దగ్గరికి తరచూ వచ్చి ఆస్తిని పిల్లల పేరిట రాయడానికి వీల్లేదంటూ ఘర్షణ పడేవాడు. అలా చేస్తే హతమారు స్తానం టూ ఒకటి రెండు సార్లు హెచ్చరికలు కూడా చేశాడు. అయినా తన మనవరాళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆమె తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.



**ఇంటికి వస్తానని చెప్పి మరీ..**

ఆస్తి వ్యవహారంలో తరచూ గొడవ పడుతున్న వెంకటేశ్వర్లు శుక్రవారం రాత్రి ఇంటికి వస్తానని హెచ్చరించాడు. దీంతో ఖంగారు పడిన తల్లి పిచ్చమ్మ ఇంటి చుట్టుపక్కల వారికి సమాచారం అందించింది. దీంతో వారంతా అప్రమత్తమై రాత్రి పొద్దుపోయే వరకూ వారికి కాపలాగా ఉన్నారు. అయితే వ్యూహం మార్చిన అతను రాత్రి వేళ ఇంటికి వెళ్లకుండా తెల్లవారుజామున ఇంటికి వెళ్ళాడు. తల్లిని నిద్రలేపి ఆస్తి విషయంలో తీవ్రంగా గొడవ పడ్డాడు. ఈ సమయంలో చుట్టుపక్కల వారు గాఢ నిద్రలో ఉండటంతో ఎవరూ లేవలేదు. తల్లితో వాగ్వాదానికి దిగి తీవ్ర ఆవేశానికి లోనైన వెంకటేశ్వర్లు పిచ్చమ్మను గొంతు నులిమి చంపేశాడు. ఈ గలాటా సమయంలో నిద్రలేచిన ఇద్దరు బిడ్డలు నీరజ(10), ఝాన్సీ(6) భయాందోళనకు గురై జరిగిన విషయాన్ని ఇంటి పక్కన వారికి చెప్పేందుకు ప్రయత్నించారు. తెల్లవారు జాము కావడంతో గాఢ నిద్రలో ఉన్న వారెవరూ నిద్ర లేవలేదు. దీంతో ఆ చిన్నారు లపై కూడా విరుచుకుపడిన అతను కిరాత కుడిగా మారాడు. చిన్న కూతురు ఝాన్సీని నేలకేసి కొట్టి అత్యంత దారుణంగా హత్య చేశాడు. ఆ తర్వాత పెద్ద కుమార్తెని సైతం గొంతు నులిమి అత్యంత పాశవికంగా హతమార్చాడు. అనంతరం చుట్టుపక్కల ప్రజలు నిద్ర లేచేలోపే అక్కడి నుంచి పరారయ్యాడు. తల్లిని, ఇద్దరు చిన్నారులను అత్యంత ఘోరంగా పొట్టన పెట్టుకున్న ఈ కిరాతక ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. హంతకుడి కోసం పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించండి

**మహిళా కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి**



**మణుగూరు మే 18( నినాదం న్యూస్) :** ఈనెల 27న జరగబోవు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని మణుగూరు మహిళ కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి చేసింది. శనివారం మహిళా కాంగ్రెస్ కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు విజ్ఞప్తి చేస్తూ గ్రాడ్యుయేట్స్ విద్యావంతులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము అన్యాయాన్ని మొదటి నుంచి పోరాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. తీన్మార్ మల్లన్న అంటేనే అవినీతిపై పోరాటం చేసే వ్యక్తిని చట్టసభల్లో కూడా పేదల పక్షాన ఉండి పోరాటం చేసిన వ్యక్తి మల్లన్న విద్యావంతులు గ్రాడ్వేట్స్ మేధావులు విజ్ఞతతో ఆలోచించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. పేదల తరఫున పెద్దల సభలో గొంతు వినిపించి న్యాయపోరాటం చేసే వ్యక్తి తీన్మార్ మల్లన్న అని ప్రతి ఒక్కరూ ఆయనను ఆదరించాలని వారి విజ్ఞప్తి చేశారు. తీన్మార్ మల్లన్న పై అవినీతిలో కూరుకుపోయిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తీన్మార్ మల్లన్న పై వాక్కులు చవాకులు పలుకుతున్నారని అటువంటి అర్థం లేని ఆరోపణ తీవ్రంగా ఖండిస్తున్నామని వారి విజ్ఞప్తి చేశారు. అవినీతి మీద పోరాటం చేసే వ్యక్తిని అవినీతి పరు డు అనడం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకి కళ్ళుండి చూడలేని కబోజులని వారు విమర్శించారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ప్రజాప్రతినిధులను అవినీతి అధికారులను చీల్చి చెండాడిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. తీన్మార్ మల్లన్న అంటే విద్యావంతుడు మేధావి చట్టసభల్లో మాట్లాడే దమ్ము ధైర్యం ఉన్న వ్యక్తిని తీన్మార్ మల్లన్నతో పేదలకు న్యాయం జరుగుతుందని విద్యావంతుల కోరికలు నెరవేరుతాయి అని వారి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నేతలు పుణ్యం సరోజ ఎండి షబానా దేరంగుల సుజాత కోరి శ్యామల జమ్ముల రేణుక బానోతు సక్రు జెర్రిపోతుల సుజాత బర్లే సౌజన్య రేణుక దేవి శ్రీలతలు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలుపై పోలీసులు దాడి

**కరకగూడెం అడవి ప్రాంతంలో 50 స్థావరాలు ధ్వంసం**





**మణుగూరు మే 18( నినాదం న్యూస్) :** పినపాక నియోజకవర్గం లో కరకగూడెం అటవీ ప్రాంతంలో గత కొంతకాలం నుండి కొనసాగుతున్న గుడుంబా స్థావరాలపై కరక గూడెం ఎస్సై రాజేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు శనివారం మెరుపు దాడి చేసి 50 గుడుంబా స్థావరాలను ధ్వంసం చేశారు. పినపాక కరకగూడెం మండలాల్లో అటవీ ప్రాంతంలో నివసించే గిరిజనులు గుడుంబాకి అలవాటు పడి గుడుంబా మత్తులో తాగి తోలడం అలవాటుగా మారిపోయింది. గుడుంబా స్థావరాలు పై ఇప్పటివరకు ఎక్సైజ్ అధికారులు గానీ పోలీసులు గాని కన్నెత్తి చూడకపోవడంతో మూడు పూలు ఆరు కాయలుగా గుడుంబా స్థావరాలు వర్ధిల్లాలి. గుడుంబా స్థావరాలను దట్టమైన అటవీ ప్రాంతంలో నిర్వహించడంతో ఎవరి కంటా పడకుండా గుడుంబా వ్యాపారం కొనసాగిస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు గుడుంబా స్థావరాలు పై గాని బెల్టు షాపులపై గాని ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అటవీ ప్రాంతంలో గుడుంబా స్థావరాలు నిత్యం వర్ధిల్లుతున్నాయి. గుడుంబా తయారుకు వాడే ముడి పదార్థాలు సరఫరాను కూడా సంబంధిత ఎక్సైజ్ అధికారులు నిరోధించకపోవడంతో పోలీసులే రంగంలో దిగడంతో ఇవాళ పెద్ద ఎత్తులో 50 గుడుంబా స్థావరాలను ధ్వంసం చేశారు. గుడుంబా స్థావరాలతో గిరిజన ప్రాంతంలో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గిరిజనులు పనులు మానుకొని గుడుంబాకియా అలవాటు పడి గుడుంబా తాగుతూ పనులను నిర్వహించకుండా జులై గా తిరుగుతూ ఉండటం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి రోడ్డు మీద పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మహిళలు ఆరోపిస్తున్నారు.

## నేడు మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం ప్రతినిధి మే 18 (నినాదం న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేరుగా ప్రజల చెంతకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలోని మారెమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజల వద్దకు వెళతారని తెలిపారు. పల్లెల్లోని నివాసాల వద్ద, ప్రధాన సెంటర్ లో గ్రామస్తులతో సమావేశమై.. సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 19 గ్రామాల్లో తొలిరోజు పర్యటన సాగుతుందని తెలిపారు.

## పంబారట్టు స్టేజి నిర్మాణానికి శంకుస్థాపన



**కేసముద్రం, మే 18 (నినాదం న్యూస్) :** కేసముద్రం మండలంలోని విలేజి కేసముద్రం గ్రామంలో కేరళ రాష్ట్రం శబరిమలై సన్నిధానం సమీపంలోని పంబ నదిలో ఏ విధంగా జరుగుతుందో అదే రీతిలో ప్రతి ఏటా నిర్వహించే అయ్యప్ప స్వామి పంబారట్టు (జల క్రీడ) ఉత్సాహాలు నిర్వహించడానికి కేసముద్రం విలేజి గ్రామం పెద్ద చెరువులో మిల్లర్ల సహకారంతో నిర్మిస్తున్న స్టేజి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన తంత్రి బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి, వాస్తు జ్యోతిష్య పురోహితులు బొమ్మనపల్లి రఘునాథ చార్యులు, దేవాలయ భాద్యులు ఓలం చంద్రశేఖర్ ,పోలేపల్లి యాకుబ్ రెడ్డి, బోగోజు నాగేశ్వరాచారి, గాంతి వెంకట్ రెడ్డి ,తరాల సంపత్ , కొత్తపల్లి శేఖర్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి,కీర్తి సుధాకర్, మాజీ సర్పంచ్ ఎన్నమాల ప్రభాకర్,పోలేపల్లి తిరుపతిరెడ్డి, జాటోత్ హరినాయక్ , కూరెల్లి సతీష్,తోట రమేష్, సంకపల్లి జనార్దన్ రెడ్డి, మాసాడి శ్రీను, ఓం సాయి కముటం శ్రీరంగం, పొదిళ్ల నరసింహారెడ్డి ,పోలేపల్లి వెంకట్ రెడ్డి, కీర్తి సురేందర్ ,చిల్లంచర్ల సతీష్ ,చింత నాగేశ్వరరావు, తోట శ్రీను, లక్కాకుల సత్యనారాయణ , మాసాడి శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఫోన్లనులను అం ఎస్సై భరత్ రెడ్డి



**కోడంగల్ మే 18 (నినాదం న్యూస్):** గత కొత్త రోజుల క్రితం తమ ఫోన్ లను పోగొట్టుకున్న బాధితులకు సిఈఐఆర్ యాప్ ద్వారా వెతికి పట్టి బాధితులకు అందించారు కోడంగల్ ఎస్సై భరత్ రెడ్డి.కోడంగల్ మండలం లోని పర్సా పూర్ గ్రామానికి చెందిన జీడీ మల్లేషం, బోయపల్లి తాండకు చెందిన గోవింద్, దౌల్తాబాద్ మండలం లోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన ఎండి మౌలానా లు గత కొన్ని రోజుల క్రితం తమ ఫోన్ లు పోగొట్టుకున్నట్లు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సిఐఈఆర్ అప్లికేషన్ ఉపయోగించి పోగొట్టుకున్న ఫోన్ లను వెతికి పట్టి బాధితులకు ఆయన శనివారం తమ పోలీసు స్టేషన్ లో అందించారు. ఈసందర్భంగా బాధితులు ఎస్సై భరత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# గోండ్రియాల 11వ వార్డు ప్రజలను పట్టించుకోరా..?

- దుర్వాసన, దోమల బెడదతో వార్డు సభ్యులకు తీవ్ర ఇబ్బందులు
- రోగాల బారిన పడి ఆసుపత్రి పాలు
- స్పందించి సమస్యను పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్ కు మొరపెట్టుకుంటున్న వార్డు సభ్యులు





**కోదాడ, మే 18 (నినాదం న్యూస్)**
అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలోని 11వ వార్డులో డ్రైనేజీ మరమ్మత్తులు చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,ఇదే విషయమై కమీషనర్,జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు స్పందించడం లేదని అవార్డు ప్రజల ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలు మాట్లాడుతూ....సుమారు 1982 సంవత్సరంలో డ్రైనేజీ ఏర్పాటు చేశారని,మరమ్మత్తులు చేయక అది పూడిపోయిందని దీంతో ఇంటిలో వాడినటువంటి వ్యర్థపు నీరు రోడ్డుపై నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుందని,దోమల బెడదతో రోగాల బారిన పడి ఆసుపత్రి పాలౌవుతున్నామని,వార్డు ప్రజలతో పాటు రోడ్డుపై నడిచి వెళ్లేవారు వాహనదారులు సైతం ఈ దుర్వాసన భరించలేక నిత్యం నరకం అనుభవిస్తున్నామన్నారు. ఇదే విషయమే గతంలో పాలకులకు తెలిపిన వారు పట్టించుకోలేదని ఇప్పుడు ప్రత్యేక అధికారుల కూడా పట్టించుకోవడం లేదన్నారు.ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పరిస్థితి ఆందోళనకరంగా మారకముందే ఉన్నత అధికారులు స్పందించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ



**మిర్యాలగూడ, మే 18 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ పట్టణంలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలో 13 పోలింగ్ కేంద్రాలుండగా 47 నెంబర్ పోలింగ్ కేంద్రంలో పంపిణీ కార్యక్రమాన్ని మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు పర్యవేక్షించారు. పంపిణీ సజావుగా నిర్వహించాలని పట్టణ, మండల ప్రాంతంలో ఉన్న 9,000 మంది పట్టభద్రుల ఓటర్లకు అందించాలని కోరారు.

## కేసముద్రం విలేజీలో పంబారట్టు స్టేజీ నిర్మాణానికి శంకుస్థాపన



**కేసముద్రం, మే 18 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండలంలోని విలేజి కేసముద్రం గ్రామంలో కేరళ రాష్ట్రం శబరిమలై సన్నిధానం సమీపంలోని పంబ నదిలో ఏ విధంగా జరుగుతుందో అదే రీతిలో ప్రతి ఏటా నిర్వహించే అయ్యప్ప స్వామి పంబారట్టు (జల క్రీడ) ఉత్సాహాలు నిర్వహించడానికి కేసముద్రం విలేజి గ్రామం పెద్ద చెరువులో మిల్లర్ల సహకారంతో నిర్మిస్తున్న స్టేజి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన తంత్రి బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి, వాస్తు జ్యోతిష్య పురోహితులు బొమ్మనపల్లి రఘునాథ చార్యులు, దేవాలయ భాద్యులు ఓలం చంద్రశేఖర్ ,పోలేపల్లి యాకుబ్ రెడ్డి, బోగోజు నాగేశ్వరాచారి, గాంతి వెంకట్ రెడ్డి ,తరాల సంపత్, కొత్తపల్లి శేఖర్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి,కీర్తి సుధాకర్, మాజీ సర్పంచ్ ఎన్నమాల ప్రభాకర్,పోలేపల్లి తిరుపతిరెడ్డి, జాటోత్ హరినాయక్ , కూరెళ్లి సతీష్, తోట రమేష్, సంకపల్లి జనార్ధన్ రెడ్డి, మాసాడి శ్రీను, ఓం సాయి కముటం శ్రీరంగం, పొదిళ్ల నరసింహారెడ్డి ,పోలేపల్లి వెంకట్ రెడ్డి, కీర్తి సురేందర్, చిల్లంచర్ల సతీష్ ,చింత నాగేశ్వరరావు, తోట శ్రీను, లక్కాకుల సత్యనారాయణ, మాసాడి శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- జిల్లా నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ శివారపు శ్రీధర్



**కేసముద్రం, మే 18 (నినాదం న్యూస్)**
అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ని డిమాండ్ చేశారు. గురువారం కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్న, వరి పంటలు నీట మునిగి రైతులకు నష్టాన్ని కలుగజేశాయని, వర్షం వల్ల తడిసిన ధాన్యానికి అధికంగా తేమ ఉండటం వల్ల ఐకెపి సెంటర్లలో పంటను కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టకుండా పూర్తిగా ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆరుకాలం కష్టపడిన రైతుకు అకాల వర్షాల వల్ల తీవ్రమైన నష్టం కలుగుతుందని, పండించిన పంటను ఆరబెట్టుకోవడానికి గాని, ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవడానికి గిడ్డంగుల సౌకర్యం లేదని, తడిసిన ధాన్యాన్ని అరబెట్టుకోవడానికి తక్షణమే ప్రభుత్వం గిడ్డంగులను నిర్మించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రత్యేక బీమా సౌకర్యాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అదే విధంగా రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చేందుకు చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయానికి సబ్సిడీ కింద విత్తనాలు, ఎరువులు సప్లై చేయడం వల్ల రైతుకు పెట్టుబడి వ్యయం తగ్గుతుందని, దీనివల్ల వ్యవసాయం వృద్ధి చెందుతుందని, రైతులు అప్పుల బారిన పడకుండా ఉంటుందని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ, వాటిని తక్షణమే అమలు చేసి రైతంగానే ఆదుకో వాలని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతంగానే అదుకోవాలని అన్నారు. తేమ సాకు చూపెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తే రైతులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు



**మిర్యాలగూడ, మే 18 (నినాదం న్యూస్)**
ఈ నెల 27న జరగనున్న వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. శనివారం పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు పర్యాయాలుగా ఉమ్మడి వరంగల్. ఖమ్మం. నల్లగొండ జిల్లాలో పట్టభద్రులు బిఆర్ఎస్ అభ్యర్థులకే గెలిపించారని,ఈ ఎన్నికల్లో కూడా పట్టభద్రులు బిఆర్ఎస్ కే మద్దతు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టబద్రులు ఆలోచించి అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి విద్యావంతుడు, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటారన్నారు. ఈ నెల 21న స్థానిక టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో మిర్యాలగూడ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి లు పాల్గొంటారని ఆత్మీయ సమ్మేళనంలో పట్టభద్రులందరూ హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, అన్న భీమోజి నాగార్జున చారి, ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, కరీం, కౌన్సిలర్లు, వివిధ వార్డుల ఇన్చార్జులు, ఆయా వార్డుల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్




**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 18 (నినాదం న్యూస్)**
జూన్ 9న జరగబోయే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రాంతీయ సమన్వయ కర్తలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గ్రూప్ 1 పరీక్షలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జూన్ 9న ఉదయం 10.30 గంటల నుండి ప్రారంభమయ్యే పరీక్షకు అభ్యర్థులు 10 గంటల లోపు పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని సూచించారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని, 10 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరని తెలిపారు. అభ్యర్థులు పెన్ను, హాల్ టికెట్ తప్పు ఎలాంటి ఇతర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావద్దని సూచించారు. అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవడం జరుగుతుందని, రెండు అంచల్లో తనిఖీలు, గేటు వద్ద, లోపల సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఇతర అధికారులు వనపర్తి జిల్లా నుడి పాల్గొన్నారు.

## నేటి రోజుల్లో ఆరోగ్య జాగ్రత్తలు చాలా అవసరం

**నిజామాబాద్ ప్రతినిధి, మే 18 (నినాదం న్యూస్)**



ప్రతి ఒక్కరికి ఆరోగ్య జాగ్రత్తలు చాలా అవసరమని, ఖమ్మం తప్పకుండా ప్రతిరోజు వ్యాయామం చేయడానికి లక్ష్యాన్ని ఎంచుకోవాలని, ఆరోగ్యవంతులుగా జీవించగలుగుతామని వైద్యులు అజేంద్ర శ్రీకాంత్ అన్నారు. శనివారం మనోరమ ఆసుపత్రి ఇన్చార్జ్ వైద్యులు డాక్టర్ కట్ట నరసింహ ఆధ్వర్యంలో బీపీకి సంబంధించిన అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కట్ట నరసింహ, డాక్టర్ రాజేంద్ర శ్రీకాంత్, డాక్టర్ హితేష్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య జాగ్రత్తల పట్ల నిర్లక్ష్యం చేస్తూ అనారోగ్యానికి గురవుతున్నారని, బిపీలు వంటి జబ్బులకు గురికాకుండా ఉండాలంటే కచ్చితంగా ఫాస్ట్ ఫుడ్, అధిక ఉప్పు, కొలెస్ట్రాల్‌కు సంబంధించిన పదార్థాలను నిరాకరించాలని వారు సూచించారు. ప్రస్తుతం భారతదేశంలో బీపీ వంటి వ్యాధిగ్రస్తులు అధికమై అనేక రోగాలకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారన్నారు. బిపి లాంటి వ్యాధి ఒకసారి సోకితే జీవితాంతం ఉంటుందని కేవలం సాధారణ స్థితిలో ఉండేందుకే తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుందని వారు అన్నారు. ముఖ్యంగా ప్రతిరోజు ఎక్సర్సైజ్, వాకింగ్, స్విమ్మింగ్, చేస్తే ఖచ్చితంగా ఆరోగ్యవంతులుగా ఉండగలుగుతామని వారు అన్నారు. అంతకుముందు ప్రపంచ బిపి నివారణ దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఉదయం మనోరమ ఆసుపత్రి నుంచి ప్రత్యేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో శ్రావణ్ నరసయ్య బుజెందర్.రాజేష్.సురేష్.రమేష్,రవి,నరేష్,స్వప్న, స్రవంతి, రవికిషోర్ ప్రిమాల,కావ్య, రాధా, మాధవ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ విధులను జాగ్రత్తగా నిర్వహించాలి

- నల్గొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో, మే 18 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై శనివారం నల్గొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్లో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి చందన హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ లో అధికారులు,సిబంది బాగా పనిచేశారని, ఇదే ఉత్సాహంతో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ టేబుల్ వద్ద పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అలర్ట్ గా ఉండాలన్నారు . కౌంటింగ్ ప్రక్రియలో ఏ చిన్న సమస్య తలెత్తిన వెంటనే ఆర్వో, ఏఆర్ఓ ల దృష్టికి తీసుకురావాలన్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్న ఎన్నికల నియమావళి కింద చర్యలు తీసుకుంటామని చెప్పారు.కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే మైక్రో అబ్జర్వర్స్, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, కౌంటింగ్ సెంటర్ లోకి ప్రవేశించిన సమయం నుండి ఏఏ స్టేజీలలో ఎటువంటి పనులు చేయాలి ఎటువంటి పనులు చేయకూడదు అనే విషయాలకు సంబంధించి ట్రైనర్ బాలు వారికి విపులంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ పులిచింతల నటరాజన్, డిఆర్డిఓ నాగిరెడ్డి,నల్గొండ దేవరకొండ, హుజూర్నగర్ సూర్యాపేట, చందూరు ఆర్డీవోలు, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామికలు హాజరయ్యారు.

## డైరెక్టర్స్ డే వేడుకలకు ముఖ్యమంత్రిని ఆహ్వానించిన బూరుగు రవి కుమార్



**చింతపల్లి, మే 18 (నినాదం న్యూస్)**
హైదరాబాదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో నేడు జరగనున్న డైరెక్టర్స్ డే వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించినట్లు మండలంలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన ప్రణవ గ్రూప్ చైర్మన్ బూరుగు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు. నేడు ఎల్బి స్టేడియంలో సాయంత్రం 6.00 గంటలకు జరగనున్న డైరెక్టర్స్ డే వేడుకలకు హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు.ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## అపూర్వ సమ్మేళనం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మే 18 (నినాదం న్యూస్)**
23 సంవత్సరాల క్రితం సూర్యాపేట పట్టణం సంధ్య పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు శనివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ బ్లాంకెట్ హాల్లో పూర్వ విద్యార్థుల పూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యార్థులు నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఎంతో పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అలాంటి వృత్తి చేపట్టడం తమ అదృష్టమని తెలిపారు. అనంతరం ఒకరికి ఒకరు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్, లత, మల్లికార్జున్, పూర్ణచందర్ ,రఫీ ,శశిధర్, కృష్ణ, శ్రీదేవి శిరీష శ్రీధర్ బిక్షం, వెంకన్న ,ధనుంజయ ,లింగం యుగంధర్ ఇతరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనుల్లో జాడలేని సౌకర్యాలు

- సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్



**కేసముద్రం, మే 18 (నినాదం న్యూస్)**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో కనీస సౌకర్యాల జాడేలేదని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అమీనాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఉపాధి హామీ ప నులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేదరికాన్ని నిర్మూలించేందుకు, వలసల నివారణకై 2005 నాటి యుపిఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి వంద రోజుల పని కల్పించబడుతుందన్నారు. దీంతోపాటు ఉపాధి హామీ కూలీలకు దాహం వేసినప్పుడు త్రాగేందుకు నీళ్ల సౌకర్యం, ఉపాధి హామీ కూలి పని చేసిన క్రమంలో అలసిపోయినప్పుడు సేద తీరేందుకు నీడ కోసం టెంటు ఏర్పాటు చేయాలని, అనుకోని పరిస్థితులలో ఉపాధి కూలికి ఏదైనా ప్రమాదం సంభవించినట్లయితే ప్రథమ చికిత్స నిమిత్తం ఫస్ట్ ఎయిడ్ బాక్సులను అందుబాటులో ఉంచాలని చట్టంలో పేర్కొన్నప్పటికీ, అధికారులు సౌకర్యాలు కల్పించకుండా ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కూలీలు పనిచేసే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడం వలన ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ తీవ్రత విపరీతంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలన్నారు. ఉపాధి కూలీలు పని చేసి నెలలు గడిచిన సకాలంలో బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చేసిన పనికి బిల్లు చెల్లించుటలో జాప్యం చేయడం ఎందుకని అధికారులను ప్రశ్నించారు. ఉపాధి హామీ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకు 600 రూపాయల కూలి చెల్లించాలని, ప్రభుత్వమే పనిముట్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత ఉపాధి హామీ అధికారులు తక్షణమే స్పందించి పని ప్రదేశంలో ఉపాధి హామీ చట్టప్రకారం కనీస సౌకర్యాలు కల్పించాలని లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి దాసరి లింగస్వామి, రంజిత్, వెంకటయ్య, సత్యం అశోక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సంవత్సరం మే 17న హైపర్ టెన్షన్ టెస్టులను ఉచితంగా చేయబడును



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మే 18 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 29వ డివిజన్ రామన్నపేటలో డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామన్నపేటలోని సొంత వైద్యశాలలో ప్రతి సంవత్సరం మే 17 తారీకు నాడు హైపర్ టెన్షన్ (బిపి) డేను పురస్కరించుకొని బిపి పరీక్షలు ఉచితంగా చేయబడును. ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజింగ్ డెరైక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మీ రక్తనాళాల్లో ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు హైపర్ టెన్షన్ అధిక రక్తపోటు వస్తుందని వివరించారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి తనపై సరైన దృష్టి పెట్టలేదని, అలాగే మైగ్రేన్ ముక్కు నుండి రక్తస్రావం, అలసట, గందరగోళంగా, ఉండడం, ఆలోచన సరిగా రాకుండా ఉండడం జరుగుతుందని, వీటిలో ఏ విధమైన విధానం కనబడిన వెంటనే డాక్టర్ సంప్రదించాలని, ముఖ్యంగా ఉప్పు తగ్గించడం వలన దీని నుండి చాలా దూరంగా ఉండడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. డాక్టర్ బిపి గోలి రాసిన మందులు తూచా తప్పకుండా ప్రతిరోజు వేసుకోవాల్సిన అవసరం ఉంటుందని, లేని ఎడల సైడ్ ఎఫెక్ట్స్ వల్ల పెరాలసిస్ రావడానికి అవకాశం ఉంటుందని, అలాగే ఇంకా వివిధ అవయవాలపై ప్రభావం పడుతుందని,ఆయన అన్నారు. దాదాపుగా శనివారము 70 మందికి పైగా బిపి టెస్టులు చేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, కో-ఆర్డినేటర్ మోహన్, వారణాసి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో పూదరి రేణుక శివకుమార్ గౌడ్..?

- కష్టపడి పని చేసిన కార్యకర్తకు న్యాయం జరిగేనా..?



**జమ్మికుంట, మే 18 (నినాదం న్యూస్)**
కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా పేరుపొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బరిలో జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ పేరు ప్రచారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు ప్రతినిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా రేణుక శివకుమార్ గౌడ్ దంపతులు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన గుర్తింపు స్థానికంగా ఉంది. జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మహిళలకు కేటాయించడంతో వాటిని నమ్ముకుని ఇన్నేళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు పనిచేసిన రేణుక కు ఆ పదవి ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అధికారంలో లేకున్నా పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసిన మహిళా నేతగా మంచి పేరు తెచ్చుకున్న పూదరి రేణుక శివకుమార్ గౌడు కు అటు అధిష్టానం వద్ద ఇటు స్థానిక నాయకుల వద్ద మంచి పేరు ఉండడంతో ఆమెకే ఈ పదవి దక్కుతుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కష్టపడి పని చేసే మనస్తత్వం ముక్కుసూటిగా మాట్లాడడం అందరిని కలుపుకుపోయే గుణం ఉన్న ఆమెకే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఇదే నిజమైతే కష్టపడి పని చేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లభిస్తుందని ఇదే ఉత్సాహంతో మరి కొంతమంది నాయకులు పార్టీ అభివృద్ధి కొరకు పని చేస్తారని కొంతమంది కాంగ్రెస్ నేతలు బహిరంగంగానే మాట్లాడుతున్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

- అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, మే 18 (నినాదం న్యూస్)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవ సంస్థాన్ ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ సభ్యులు మాట్లాడుతూ, వాసవి మాత జయంతి సందర్భంగా అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రంలో భవాని భజన మండలి వారిచే వాసవి మాత పారాయణం నిర్వహించడం జరిగిందని అంతకుముందు గణపతి పూజ పుష్పార్చన సహస్రనామాల తో ఏకబిల్వార్చన మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాద వితరణ చేసినట్లు వారు తెలిపారు. అనంతరం సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ, ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ దర్శనానికి వచ్చే ఆర్యవైశ్య భక్తులకు మా అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఉచిత భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని ఎవరైనా వైశ్యులు స్వామివారి దర్శనానికి వచ్చినప్పుడు ముందస్తు సమాచారం మాకు తెలియజేస్తే వారికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. వాసవి మాత జయంతి సందర్భంగా సుమారు 200 మంది మహిళలు అమ్మవారి పారాయణం చేస్తూ అమ్మవారి కృపకు పాత్రులు అయినారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అన్నపూర్ణ సేవా సంస్థ సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య సిబ్బంది గైర్హాజరు లేకుండా చూడండి

**వరంగల్ జిల్లా ప్రతినిధి, మే 18 (నినాదం న్యూస్)**
పారిశుధ్య సిబ్బంది గైర్హాజరు కాకుండా చూడాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే శానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో శానిటరీ ఇన్స్పెక్టర్ లతో వివిధ పారిశుధ్య అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా డంపర్ బిన్ లు కాంపాక్టర్ బిన్ ల శుభ్రత మురుగు కాలువల నుండి తీసిన చెత్తను (సిల్ట్) ఎప్పటికపుడు డంప్ యార్డు కు తరలింపు, పారిశుధ్య సిబ్బంది హాజరు, డ్రైన్ క్లీనింగ్ అంశాలపై శానిటరీ ఇన్స్పెక్టర్ లతో సమీక్షించిన పురోగతిని కమీషనర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం కమీషనర్ మాట్లాడుతూ చెత్త సేకరణ ఫ్రీక్వెన్సీ పెరగాలని,డంపర్ కంపాక్టర్ బిన్‌లలో చెత్త పేరుకు పోకుండా ఎప్పటికపుడు తరలించాలని, బిన్‌ల పరిసరాల్లో (బయట) చెత్త ఉంటే అందులో వేసేలా చూడాలని బిన్‌లు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ ను నిరంతరం పరిశీలించాలని సరియైన కారణం లేకుండా సిబ్బంది గైర్హాజరు కాకూడదని, ఒకవేళ విధులకు హాజరు కాకుంటే అందుకు గల కారణాలు విశ్లేషించాలని, డ్రైన్ శుభ్రం ఐన తర్వాత అట్టి వ్యర్థాలను (సిల్ట్)రాం పూర్ డంప్ యార్డు కు తరలించాలని, శానిటరీ ఇన్స్పెక్టర్ లు వారి పరిధి లో ఉన్న డ్రైన్ ల విస్తీర్ణం ఎంత..? ఎంత శుభ్రం అయ్యింది అనే అంశాల గురించి సమగ్ర సమాచారం అందజేయాలని, శుభ్రం చేసిన బిన్ లకు సంబంధించిన ఫోటోలు ప్రతిరోజు పంపించాలని, వర్షాకాలం నేపద్యం లో నగర వ్యాప్తం గా ఉన్న లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్కడ సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఎస్ ఐ లకు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని,లోతట్టు ప్రాంతాలను గుర్తించి అలాంటి ప్రాంతాల్లో నీరు చేరితే కచ్చా కాలువలు తీసి నీటిని బయటకు పంపించేలా చూడాలని, పారిశుధ్య సిబ్బంది సుదీర్ఘ కాలం విధులకు హాజరు కాకుంటే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి డ్రాఫ్ట్ సిద్దం చేయాలని సిఎంహెచ్ఓను




ఆదేశించారు.చెత్త వేయకుండా నిషిద్ధం ఉన్న ప్రాంతాల్లో (పాయింట్స్ లో) చెత్త వేస్తే లిట్టర్ చార్జి లు (పెనాల్టీ)వసూలు చేయాలని కమీషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్వైజర్లు సాంబయ్య, భాస్కర్, నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులమని చెప్పి పైసలు కాజేశారు...

- గంజాయి తాగావంటూ బెదిరించారు...
- ద్వారకుంట సమీపంలో పోలీసుల అవతారమెత్తిన యువకులు
- పోలీసుల ఎంట్రీతో బయటపడ్డ అసలు నిజం...

**కోదాడ, మే 18 (నినాదం న్యూస్)**
ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిపై ఇద్దరు వ్యక్తులు తాము అబ్కారీ పోలీసులమని చెప్పి బెదిరింపులకు పాల్పడి పైసలు కాజేశారు. ఈ ఘటన కోదాడ మండలం దొరకుంట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వారి ప్రవర్తనపై బాధితుడికి అనుమానం కలగడంతో పోలీసులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వారిద్దరినీ అరెస్ట్ చేసి విచారించగా ఇద్దరు నకిలీ పోలీసులను తేలింది.వారిద్దరినీ న్యాయస్థానంలో హాజరు పరిచారు.బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీలోని జగ్గయ్యపేట మండలం గంద్రాయికి చెందిన ఇస్మాయిల్ వ్యక్తిగత పనుల కోసం ద్విచక్రవాహనంపై కోదాడకు వచ్చి తిరుగు ప్రయాణం అయ్యాడు. దొరకుంట వద్దకు రాగానే ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇస్మాయిల్?ను నడిగూడెం మండలం రత్నవరానికి చెందిన బెల్లంకొండ వినయ్, కోదాడకు చెందిన మతిన్?లు అడ్డగించారు.తాము ఆబ్కారీ శాఖ




పోలీసులమని, తనిఖీ చేయాలని బెదిరింపులకు పాల్పడ్డారు. కొద్దిసేపు హడావిడి చేసి గంజాయి తాగినట్లు బాధితుడిపై అభియోగం మోపారు. అతని నుంచి రూ. 4500 నగదు, సెల్?ఫోన్? లాగేసుకుని పరారయ్యారు. వీరి ప్రవర్తన పట్ల అనుమానంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించి నకిలీ పోలీసులుగా తేల్చారు. నిందితులను రిమాండ్?కు తరలించినట్లు ఎస్సై అనిల్ రెడ్డి పేర్కొన్నారు. ఇద్దరికి గతంలో గంజాయి కేసులో ప్రమేయం ఉన్నట్లు సమాచారం.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి



**కరీంనగర్, మే 18 (నినాదం న్యూస్)**
వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రభావాన్ని కోరారు.విద్యా సంవత్సరం చివరి దశకు వచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని అన్నారు.2022 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ లోనే 114కోట్ల రూపాయల బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. దీనితో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు ఆందోళన పడుతున్నారని అన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.గత మూడు సంవత్సరముల నుండి స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం బాధారమైన విషయమని అన్నారు. తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేసి విద్యార్థులను మరియు కళాశాల యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు.అలాగే బీసీ గురుకులాల్లో మరియు బీసీ సంక్షేమ వసతి గృహాల్లో తగినంత సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణ ప్రజలపై ఆర్ఆర్ ట్యాక్స్‌తో పాటు యు ట్యాక్స్

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, మే 18 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలో తెలంగాణ ప్రజల పై ఇప్పటికే ఆర్ ఆర్ టాక్స్ రాహుల్, రేవంత్ టాక్స్ నడుస్తుంటే ఇప్పుడు కొత్తగా యు టాక్స్ ఉత్తమ్ టాక్స్ కూడా పెట్టారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపించారు. శనివారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధన్ పాల్ మాట్లాడతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్ష పార్టీ అని చెప్పుకుంటు రైతులను మోసం చేస్తుందని కాంగ్రెస్ అంటేనే రైతు బక్ష పార్టీ అని ఏద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 43 రూపాయలకు బియ్యం అందించాలని చూస్తుంటే రాష్ట్రం 57 రూపాయలకు టెండర్లకు ఆహ్వానిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్లార్లతో చీకటి ఒప్పందం చేసుకొని రైతులను నష్టపెడుతుందని,రాష్ట్ర సివిల్ సప్లై అధికారులు పూర్తిగా అవినీతిలో కురుకుపోయారని విమర్శించారు. ఆరు గ్యారంటీలో ఒకటైన పంటకు 500 బోనస్ ఇస్తానని ఇప్పుడు సన్నవడ్లకే అనడం కాంగ్రెస్ మాటల గారడీకి నిదర్శనం అని, వేసవిలో పండించిన పంటకు 500 తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు,రైతు పండించిన పంట నష్టానికి కేంద్రం పసల్ భీమా యోజన తీసుకొస్తే గత ప్రభుత్వం, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా ఉండటంలో అంతర్యం ఏంటి అని ప్రశ్నించారు. రైతు పెట్టుబడికి భరోసాగా తీసుకొచ్చిన పసల్ భీమా యోజన వెంటనే అమలు



చేయాలనీ డిమాండ్ చేసారు. నిజామాబాదు మున్సిపల్ పరిధిలో డ్రైనేజ్ అస్తవ్యస్తంగా ఉందని మొన్న కురిసిన మోస్తారు వర్షానికే ప్రజలు ఇబ్బంది పడ్డారని కమీషనర్, మున్సిపల్ అధికారులను గత కొద్ది రోజుల నుండి వారికీ విజ్ఞప్తి చేస్తున్న ఇంకా డ్రైనేజ్ విషయంలో మార్పు లేదని రాబోయేది వర్షాకాలం అని అధికారులు ఇప్పటికైనా నగరంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజ్ పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ తరువాత శాఖల వారిగా సమీక్షా జరిపి అవినీతి ప్రక్షాళన తప్పకుండ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు భారత్ భూషణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వెంటనే పూర్తి చేయాలి

- బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చైతన్య



**మల్యాల, మే 18 (నినాదం న్యూస్)**
కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి జగిత్యాల జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మల్యాల మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మల్యాల బిజెపి మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ తో కలిసి ఆమె పరిశీలించారు. కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసి రంగు మారి మొలకలు వచ్చి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, కొనుగోలు కేంద్రాల ప్రారంభమై 50 రోజులు గడుస్తున్నా ఇంతవరకు 25% దాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చేస్తున్న సూచన నేపథ్యంలో వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. వారి వెంట బిజెపి నాయకులు నులిగొండ సురేష్, కటకం లత, కరబూజ చక్రం, నల్ల జీవన్ రెడ్డి, సంకుర్తి వేణు, బండారి రాజు, నీలం రవి,ఆవుదుర్తి లత, గాజుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన వారికి న్యాయం చేయాలి

**కరీంనగర్, మే 18 (నినాదం న్యూస్)**
ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.అకాల వర్షాలు,ఈదురు గాలులు, పిడుగుపాటుతో



నష్టపోయిన పంటలను,ఆస్తులను సందర్శించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం జూగుండ్ల, వచ్చునూర్, నేదునూర్ తదితర గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి భాధిత రైతులతో మాట్లాడారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులైనా కూడా కొనుగోళ్ల ప్రక్రియ మందకొడిగా నడుస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు, స్థానిక ఎమ్మెల్యే కు ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమంపై లేదని విమర్శించారు. వాతావరణ శాఖ సూచనలుస్తున్నప్పటికీ దాన్యం కొనుగోళ్లపై అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని అన్నారు. తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయకపోతే బీజేపీ పక్షాన తీవ్రమైన నిరసనలు చేస్తామని పేర్కొన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులతో, పిడుగుపాటుతో చనిపోయిన పశువులకు,కూలిన ఇండ్ల కు నష్టపరిహారం అందించి భాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. జిల్లా ఈసీ మెంబర్ చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పులేటి జీవన్,ఉప్పునూటి సాగర్, కానుగంటి మధుకర్ రెడ్డి, వర్ణ దేవేందర్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కందుకూరి ఈశ్వరాచారి,జూగుండ్ల మాజీ సర్పంచ్ సాయిల్ల ఎల్లేష్, లెంకల రవీందర్ రెడ్డి,ఉప్పులేటి చిరంజీవి,సోషల్ మీడియా ఇంచార్జి అంకారపు హరికృష్ణ తదితరులుకార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 18 (నినాదం న్యూస్)**
ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ 24 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పగటి బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయాలని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ను సూచించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్, సమయానికి ఆర్టిసి బస్సులు నడపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతుల తో పాటు ప్రథమ చికిత్స కిట్లతో ఏ ఎన్.యం. ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసేవిధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచె విధంగా చూడాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సి.సి టి.వి కెమెరాలు ఉండేవిధంగా చూడాలని అవసరమైన చోట స్క్రైబ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి. మద్దిలేటి మాట్లాడుతూ మే, 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలో వనపర్తి జిల్లా నుండి 6134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 3978 ఉండగా ద్వితీయ సంవత్సరం 2156 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుండి 12.00 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ




యం.నగేష్, అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, తహసిల్దార్ కిషన్ నాయక్, డి.యం. ఆర్టీసీ తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఊపందుకోని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు 8 రోజులే సమయం
- ప్రధాన పార్టీల గెలుపు ధీమా... అతి నమ్మకంలో అభ్యర్థులు
- అంటీముట్టనట్లుగా మూడు పార్టీల ముఖ్యనేతలు
- ఈ నెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక..

**కోదాడ, మే 18 (నినాదం న్యూస్)**
వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఉపఎన్నికల పోలింగ్ కు మరో ఎనిమిది రోజులే సమయం ఉంది. ఈ స్థానం నుంచి ఎమ్మెల్సీగా ఉన్న బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికై రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక జరుగు తున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ప్రచారం ఇప్పటికే రసవత్తరంగా మారాల్సి ఉంది. ఈ నెల 13 వరకు లోక్సభ ఎన్నికల హడావుడి ఉండటంతో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు అంతగా పట్టించుకోలేదు. పార్లమెంట్ ఎన్నికల ఘట్టం ముగిసి ఆరు రోజులు గడిచినా.. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు ఇంకా అంటీముట్టనట్లే ఉంటున్నారు. పట్టభద్రులను కలిసే ప్రయత్నం చేయకపోగా.. ఓటర్ల జాబితా, ఫోన్ నంబర్లను సేకరించి మెస్సేజ్ పంపడానికే పరిమితమవుతున్నారు. ఈ నెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఉప ఎన్నికల పోలింగ్ జరగనుండగా..



ఒక్కరోజు ముందే ప్రచారాన్ని ముగించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రచారం ఇంకా పట్టభద్రులను తాకకపోవడంపై ఓటర్లలో చర్చ జరుగు తోంది...

**పట్టభద్రులు పట్టం కట్టేది ఎవరికో...**

నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల కోదాడ నియో జకవర్గం ఓటర్లు ఎవరికి పట్టం కట్టనున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఈ ఉప ఎన్నికలో మొత్తం 52మంది పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ నెలకొం ది. కానీ, ప్రధాన పార్టీల ముఖ్యనేతలు కొందరు మాత్రం ఇంకా లోక్ సభ ఎన్నికల మూడ్ నుంచి బయట పడలేదన్న చర్చ జరుగుతోంది. కాగా ఈ స్థానంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టింది. 2007లో ఈ నియోజకవర్గం ఏర్పడగా, అప్పటి నుంచి జరిగిన మూడు ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుపొందారు. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్.. ఎమ్మెల్సీ స్థానాన్ని తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. 2021 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన స్వల్ప మెజార్టీతో ఓటమి చెందిన తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్)ను పార్టీ అభ్యర్థిగా బరిలో దిం పింది. నోటిఫికేషన్ వెలువడిన మరుసటి రోజు నుంచే ఆయన సుడిగాలి పర్యటన చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తన స్థానాన్ని పదిలపర్చుకునేందుకు పావులు కదుపుతోంది. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల నుంచి పలువురు సీనియర్లు టికెట్ ఆశించినా ఆఎన్నికల సమయంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్లో చేరిన ఏనుగుల రాకేశ్రెడ్డికి అవకాశం కల్పించారు. ఈయన అభ్యర్థిత్వంపై బీఆర్ఎస్ టికెట్ ఆశించిన, మద్దతు పలికిన నేతలు ఇంకా అసంతృప్తి వీడలేదు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్రెడ్డికే ఆ పార్టీ అధిష్టానం మళ్లీ అవకాశం కల్పించింది. గత ఎన్నికల్లో భారీ తేడాతో ఓటమి చెందిన ప్రేమేందర్ రెడ్డి.. ఈసారి ఎలాగైనా విజయ తీరాలకు చేరాలని భావిస్తున్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**మిర్యాలగూడ, మే 18 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మెటర్నిటీ విభాగం, ఎమర్జెన్సీ,ఇన్ పేషెంట్ విభాగం, మహిళల విభాగం, ఎముకల విభాగం పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఏ విధంగా వైద్యమందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై శ్రద్ధ చూపాలని కోరారు. ఆసుపత్రి రికార్డులను, వైద్యుల, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా 14 కోట్ల రూపాయలతో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి విస్తరణ నిర్మాణ పనులు త్వరితంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. ఎముకల విభాగంలో ఆర్థోపెడిసియన్స్ రమణారెడ్డి, చైతన్యల పనితీరును మెచ్చుకుని శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులలో సేవలను మరింత అందించాలని, మంచి పేరు తీసుకు రావాలని, సమయపాలన పాటించాలని కోరారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సమరథ్ శ్రీనివాస్, ఆర్ఎంఓ డాక్టర్ రాంబాబు, పరిపాలన అధికారి ఖాన్, డాక్టర్ లున్నారు.

# బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

- న్యాయం చేయాలంటూ మృతదేహంతో నిరసన
- మృతుని కుటుంబ సభ్యులతో చర్చకు దిగిన వాహన యజమాని
- హుజురాబాద్ సిఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

**జమ్మికుంట, మే 18 (నినాదం న్యూస్)**
జమ్మికుంట హుజురాబాద్ ప్రధాన రహదారి ఇందిరానగర్ స్టేజి వద్ద బొలెరో వాహనం ఢీకొని సైకిల్ పై వెళ్తున్న మండల సమ్మయ్య (55) అనే చెల్పూరు నివాసి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మృతుని కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణానికి చెందిన మహాలక్ష్మి ఐరన్ అండ్ హార్డ్వేర్ మార్చండి యజమానికి సంబంధించిన బొలెరో వాహనం టీఎస్ 02 యు డి 1799 గల వాహనం సైకిల్ పై వస్తున్న మండల సమ్మయ్య అనే వ్యక్తి ని ఢీ కొట్టగా సమ్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడని వారు తెలిపారు. వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ సాయి అనే వ్యక్తి పై మృతి కుటుంబ సభ్యులు దాడి చేయగా డ్రైవర్ సాయి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన సమ్మయ్య మృతదేహాన్ని జమ్మికుంట పట్టణంలోని మహాలక్ష్మి ఐరన్ అండ్ హార్డ్వేర్ మార్చేంట్ వాహన యజమాని అయిన వారి ఇంటి ముందు శవంతో మృతుని కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి శవంతో మృతుని కుటుంబ సభ్యులతో పాటు అతని



బంధువులు చేలుపూరు గ్రామస్తులు వాహన యజమాని ఇంటి ముందు భారీ సంఖ్యలో గుమిగూడి నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో మృతదేహంతో నిరసన వ్యక్తం చేస్తున్నారన్న సమాచారంతో భారీ సంఖ్యలో ప్రజలు ఆ ప్రాంతానికి చేరుకోగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ హుజురాబాద్ పట్టణ సిఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. శనివారం సాయంత్రం 8 గంటల వరకు కూడా మృతుని కుటుంబ సభ్యులు శవాన్ని తరలించకుండా అక్కడే ఉంచారు. వాహన యజమాని కుటుంబంతో సహా గత రెండు రోజుల క్రితమే తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లారని తన ఇంటికి తాళం వేసి ఉండడంతో ఇంటి ముందు శవంతో మృతుల కుటుంబ సభ్యులు ధర్నాకు దిగడం అతని తరఫున ఎవరు చర్చలకు రాకపోవడంతో ఆ సమస్య అలాగే కొనసాగింది.

## కాళోజి గ్రంథాలయంలో కొనసాగుతున్న అన్నదానం



**బెల్లంపల్లి, మే 18 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాళోజీ గ్రంథాలయంలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాల కొరకు సంసిద్ధం అవుతున్న నిరుద్యోగ యువతి యువకులకు ఉచిత భోజన కార్యక్రమం ఆదివారం నాటికి18వ వారానికి చేరుకుంది.ఎన్ ఆర్ ఐ వెంకట కృష్ణారెడ్డి సహాయ సహకారాలతో మాజీకౌన్సిలర్ కీర్తిశేషులు డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి,కంకణాల పద్మారెడ్డి ల జ్ఞాపకార్థం అమ్మఒడి ఎన్ జి ఓ అన్నదాత ప్రాజెక్టు బెల్లంపల్లి బ్రాంచి అద్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమ్మఒడి సభ్యులు హనుమాండ్ల మధుకర్,సభ్యులు హనుమాండ్ల సువర్ణ,నారాయణ,గన్నెవరం తిరుమల చారి,రంగ సురేష్,మెదరి రవి,బెల్లంకొండ వెంకటేష్,లెంకల శ్రావణ్ కుమార్,పిక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల అంగట్లో అన్నీ సమస్యలే..

- పారిశుధ్య లోపంతో భరించలేని దుర్వాసన
- పశువుల బెడదలో వ్యాపారులకు తప్పని తిప్పలు
- దారిపై విక్రయాలతో రాకపోకలకు ఇబ్బందులు

**మంథని, మే 18 (నినాదం న్యూస్)**
మంథని కూరగాయల మార్కెట్ పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. ఓవైపు పశువుల బెడద, ఇంకోవైపు పారిశుధ్య లోపంతో వినియోగదారులు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. మంథని మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు మారినా కూరగాయల మార్కెట్లో మాత్రం అప్పుడు ఇప్పుడు అవే సమస్యలు అన్నట్లుగా మారింది. మార్కెట్లో గద్దెల మధ్య ఖాళీ స్థలం చెత్తా చెదారంతో నిండి దుర్వాసన వెదజల్లుతోంది. పారిశుద్ధ్య సిబ్బంది ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో సమస్య తీరడం లేదు. కూరగాయల విక్రయదారులతో పాటు వినియోగదారులు ముక్కు మూసుకునే పరిస్థితి నెలకొన్నది. మార్కెట్లో నెలకొన్న అశుభ్రతపై పట్టించుకునే వారే కరువయ్యారు. మరోవైపు పశువుల బెడదతో వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.

**దారిపై విక్రయాలు రాకపోకులకు ఇబ్బందులు**

మంథని కూరగాయల మార్కెట్లో నెలకొన్న సమస్యలు ఇటు వినియోగదారులకు అటు వ్యాపారులకు ఇబ్బందిగా మారాయి. మంథని పురపాలక సంఘం గా మారి ఐదేళ్లు అవుతున్నా అధికారులు తగు చర్యలు తీసుకోకపోవడంతో అంగట్లో అన్ని సమస్యలే అన్నట్లు మారింది. మంథని డివిజన్ కేంద్రం కావడంతో వివిధ గ్రామాల నుంచి వివిధ గ్రామాల నుంచి వినియోగదారులు ఇక్కడికి వస్తుంటారు. అలాగే మంథని తో పాటు ముత్తారం రామగిరి, మల్హర్ కాటారం మండలాల నుంచి తాము పండించిన కూరగాయలు విక్రయించేందుకు తీసుకొస్తారు. కూరగాయల విక్రయాల కోసం గతంలో అంగట్లో గద్దెలు నిర్మించి వాటిపై రేకులు




కూడా వేశారు. దాదాపు 50 మంది విక్రయదారులు కూర్చునేందుకు సౌకర్యం కల్పించారు. అయితే గద్దెలపై కూర్చుంటున్న విక్రయదారుల కంటే బయట రహదారిపై అమ్మే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. గద్దెలన్నీ ఖాళీగా దర్శనమిస్తుండగా అంతర్గత రహదారికి వైపుల కూర్చుంటున్న విక్రయదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. కూరగాయల విక్రయదారులతోపాటు, పూసల దుకాణాలు, మసాలా దుకాణాల వ్యాపారులు రహదారి పైకి విస్తరించి కార్యకలాపాలు సాగిస్తున్నారు. దీంతో నిత్యం వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. మంథని పట్టణంలోని పలు వీధులకు చెందిన ప్రజలు అంగట్లోని అంతర్గత రహదారి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనాలు ఆటోలు, కార్లు అంగట్లో నుంచి వెళ్లడానికి వీలులేని పరిస్థితి నెలకొంది. చాలా కాలంగా ఈ సమస్య నెలకొన్నా మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదిలా ఉంటే రహదారి పక్కన కూరగాయల విక్రయాలు . జరగడం వల్ల గద్దెలపై కూరగాయలు విక్రయించే తమకు గిరాకీ లేకుండా పోతుందని వ్యాపారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని వ్యాపారులు వినియోగదారులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిచాయి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్, మే 18 (నినాదం న్యూస్)**
సర్కార్ నిర్లక్ష్యంవల్లే కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసిపోయాయని, ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్ళముందే నష్టపోయి, రైతు విలవిల్లాడుతుంటే ప్రభుత్వం చోద్యం చేస్తుందని, కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తాకుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మానకొండూరు మండలంలో కొనుగోలు కేంద్రాలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించకపోవడం, అకాల వల్ల రైతాంగం పరిస్థితి దయనీయంగా మారిందన్నారు., వేలాది టన్నుల ధాన్యం తడిసి పోయిందని, తడిసిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు వడ్ల కొనుగోలు విషయంలో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని ఏకరవు పెట్టిన, కొనుగోలు కేంద్రాల



వద్ద పడిగాపులు కాస్తున్న పట్టించుకున్న నాథుడే లేడన్నారు.తాలు, తరుగు ,తేమ పేరిట రైతులను వేధించి, పంట కొనుగోలు చేయకుండా రైతాంగాన్ని ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. క్వింటాలుకు 4 నుండి 5,10 కిలోల చొప్పున తరుగుతీయడం అన్యాయ మన్నారువర్షం పడితే వడ్లపై కప్పడానికి టార్పాలిన్లు కూడా ఇవ్వకుండా, కనీసం గన్ని బ్యాగులు అందించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. రైతులకు బీఆర్ఎస్ పాలనలో ఏ విధమైన అన్యాయం జరిగిందో అంతకంటే ఎక్కువ మోసం కాంగ్రెస్ పాలనలో జరుగుతోందన్నారు. గతంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని కేసీఆర్, కేటీఆర్ ఇచ్చిన హామీలన్నీ గాలికి ఎగిరిపోయాన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గంగిపల్లి ఎంపిటిసి రంగు భాస్కరాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పనీ తిరుపతి, మండల ప్రధానకార్యదర్శులు కత్తి ప్రభాకర్ గౌడ్, సోన్నాకుల శ్రీనివాస్, చెంజర్ల మాజీ సర్పంచ్ జిల్లెల రాజమౌళి, కెల్లెడు మాజీ ఎంపీటీసీ పెండ్యాల కొమరయ్య, మండల ఉపాధ్యక్షులు వుషకోయిల రమేష్, పోచంపల్లి శ్రీనివాస్, ఎదులాపురం అశ్విన్ తేజ, వెల్మారెడ్డి రాజేందర్ రెడ్డి,కోశాధికారి మీస రమణయ్య, నాయకులు ఆడప రవి, మార్కొండ రమేష్ పటేల్,బాషపోయిన ప్రదీప్ యాదవ్, ఆరెల్లి శ్రీహరి,మార్క సుమతి,గాడిచర్ల భూమయ్య ఆరెపల్లి సునంద్, తాడూరి కిరణ్ రెడ్డి, కొండ్ర వరప్రసాద్, కొండ్రసురేష్ కుమార్, కోల శ్రీనివాస్, అట్ల హనుమంతు, పిట్టల అజయ్ పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- తడిసిన ధాన్యాన్ని కోతలు లేకుండా కొనుగోలు చేయాలి
- బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి



**జమ్మికుంట, మే 18 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలో రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రైతులను ఆదుకునే విషయంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని ఇల్లంతకుంట బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలో ఆకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని శనివారం బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యలో బిజెపి శ్రేణులు సందర్శించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వరి ధాన్యాన్ని ఎలాంటి అంక్షలు లేకుండా, కటింగ్ లేకుండా కొనుగోలు చేసి మద్దతు ధరకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి రైతులను ఘోరంగా మోసం చేయడం జరిగిందని దుయ్యబట్టారు. వరి ధాన్యం కొనుగోలుకు ముందు సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష జరపవలసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల గురించి పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తూ నిన్న సమీక్ష పేరిట రైతులను మభ్య పెట్టడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని, కాని ఇప్పటికే 80% ధాన్యం కొనుగోలు పూర్తి కావడం జరిగిందని,వరి ధాన్యం అమ్ముకున్న రైతులకు జరిగిన నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏ రకంగా పూరిస్తదో చెప్పాలని తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్ల మీద వన్న ధ్యాస రైతుల పట్ల లేకపోవడం బాధాకరమని ఆక్షేపించారు. వెంటనే తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేసి, క్వింటాల్ వరి దాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇల్లందకుంట మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. లేనట్లయితే రైతులను కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరెల్లి శ్రీనివాస్, ఉప్పుల రమేష్,కందాల రాజేందర్, మడ్డి శ్రీనివాస్, మురహరి గోపాల్, గొర్రె ఓదెలు, గరుకుంట్ల అనిల్ చింతల విజేందర్, ఉడుత ఐల్లయ్య, వలసని సునీల్, బండి రమేష్ తదితరలు పాల్గొన్నారు.

## చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలి




**మిర్యాలగూడ, మే 18 (నినాదం న్యూస్)**
గ్రామాల్లోని చెరువుల మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని చెరువులన్నీ ఎండాకాలం తీవ్రత వలన ఎండిపోవడంతో దీన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది దళారులు, ఇటుక బట్టీల వ్యాపారులు చెరువులో ఉన్నటువంటి మట్టిని అక్రమంగా తరలించడం జరుగుతుందన్నారు. వాస్తవంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి అనుమతి తీసుకుని, గ్రామంలోని రైతులు మట్టిని తరలించుకోని పొలాలలో సేద్యం చేసుకోవడానికి వినియోగించుకునే హక్కు ఉంటుంది కానీ ఇతర అవసరాల నిమిత్తం ఎవరైనా తీసుకుని వెళ్లాలి అనే సందర్భంలో మైనింగ్, నీటిపారుదల శాఖాధికారుల, గ్రామపంచాయతీ కార్యదర్శి పర్మిషన్ తో క్యూబిక్ మీటరుకు కొంత నామమాత్రపు రుసుము చెల్లించి మట్టిని కొన్ని నియమాల ప్రకారం కొన్ని మీటర్ల పరిధి మేరకే తవ్వవలసి ఉంటుందన్నారు. కొంతమంది రైతుల ముసుగులో మట్టి వ్యాపారులు దీన్ని అదునుగా తీసుకొని జెసిబిలతో నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో విపరీతంగా చెరువులలో నుండి మట్టిని అక్రమంగా తరలిస్తూ ప్రమాదకరస్థాయిలో గుంతలు పడే విధంగా తవ్వకాలు చేపడుతున్న పరిస్థితి చాలా దౌర్భాగ్యమన్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న దళారుల పైన స్థానిక ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ, మైనింగ్ శాఖ అధికారులు అదేవిధంగా రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి అక్రమంగా చెరువు మట్టిని తరలించే వారిపైన చర్యలు తీసుకొని చెరువుల హద్దులను కాపాడాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఎండి.జలీల్ బాబా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు. చెన్నబోయిన నర్సమ్మ, మండల నాయకులు టింగికారి పద్మ, యువజన సంఘం జిల్లా నాయకులు కూరపాటి మహేష్, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు ఉబ్బపల్లి మురళి పాల్గొన్నారు.

## బెల్లంపల్లి అక్రమ నిర్మాణాల తొలగింపు


**బెల్లంపల్లి, మే 18 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీలోని సర్వే నెంబర్ 89లోని ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాన్ని ఆర్ఐ ఆదిలక్ష్మి ఆద్వర్యంలో సిబ్బంది శనివారం కూల్చివేశారు.ఆర్ డి ఓ హరికృష్ణ,తాహసిల్దార్ ప్రసాద్ ల ఆదేశానుసారం బెల్లంపల్లి రెవెన్యూ పోలీస్ సిబ్బంది జెసిబి తో తొలగించారు.ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతు ప్రభుత్వ భూమిని కబ్జా చేసినా,ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలను చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.



## ఆ క్షణంలో నా గుండె బద్దలైంది: కోహ్లి

సూపర్ ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లి ఐపీఎల్‌లో పరుగుల వరద పారిస్తున్నాడు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉండి ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. 13 మ్యాచ్‌ల్లో 66 సగటు, 155 స్ట్రైక్‌రేటుతో 661 పరుగులు చేశాడు. ఇదే జోరులో ఇవాళ చెన్నై సూపర్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో చెలరేగి ఆర్సీబీని ప్లేఆఫ్స్‌కు చేర్చాలని కోహ్లి కసిగా ఉన్నాడు. అయితే తన కెరీర్‌లో రెండు సార్లు హార్ట్ బ్రేక్ అయ్యిందని కోహ్లి తెలిపాడు. ఒకే ఏడాదిలో ఆ రెండు సంఘటనలు చోటు చేసుకున్నాయని వివరించాడు. 2016 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ సెమీఫైనల్‌లో ఓటమిపాలవ్వడం, అదే ఏడాది ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌లో ఓడి కప్‌ను చేజార్చుకోవడం తనని ఎంతో బాధించిందని తెలిపాడు. ఐపీఎల్-2016లో కోహ్లి 16 మ్యాచ్‌ల్లో 973 పరుగులు చేశాడు. నాలుగు సెంచరీలు, ఏడు హాఫ్ సెంచరీలు బాదాడు. 81 సగటు, 152 స్ట్రైక్‌రేటుతో రన్స్ సాధించాడు. ఓ సీజన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడి కోహ్లి నెలకొల్పిన 973 పరుగుల రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. ఇక ఆ ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో అయిదు మ్యాచ్‌ల్లో విరాట్ 273 పరుగులు చేశాడు. భారత్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. కానీ టైటిల్ అందుకోలేకపోయాడు. తాజాగా ఈ సంఘటనలను కోహ్లి గుర్తు చేసుకున్నాడు. "నా జీవితంలో, 2016లో నా గుండె రెండు సార్లు బద్దలైంది. ఒకటి టీ20 వరల్డ్ కప్ అయితే, రెండోది ఐపీఎల్ ఫైనల్. టీ20 ప్రపంచకప్‌లో ఓడిన బాధను అధిగమించడానికి నాకు ఎన్నో రోజుల సమయం పట్టింది. ఎందుకంటే అప్పుడు భారత్‌కు ట్రోఫీని అందించాలనే కసితో ఎంతో పోరాడాను" అని కోహ్లి అన్నాడు. కాగా, మరో రెండు వారాల్లో ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్‌లో గొప్పగా రాణించడానికి ప్రయత్నిస్తా అని కోహ్లి తెలిపాడు. తనలో ఉండే కసినే తనని ముందుకు నడిపిస్తుందని చెప్పాడు.

## నా స్థాయికి ఇది సరిపోదు: రోహిత్



ఐపీఎల్-2024 సీజన్‌ను విజయంతో ముగించాలనుకున్న ముంబై ఇండియన్స్‌కు నిరాశే మిగిలింది. ఆఖరి మ్యాచ్‌లోనూ ఓటమిపాలైంది. వాంఖడే వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 18 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. మొత్తంగా కేవలం నాలుగు మ్యాచ్‌లే గెలిచి పాయింట్ల పట్టికలో పదో స్థానంతో ఈ సీజన్‌ను ముగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 214 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (75బీ 29 బంతుల్లో, 5%ఇ4, 8ఇ%6), కేఎల్ రాహుల్ (55బీ 41 బంతుల్లో, 3%ఇ4, 3ఇ%6) అర్ధశతకాలతో రాణించారు. ఆయుష్ బదోని (22బి, 10 బంతుల్లో, 1%ఇ4, 2ఇ%6) దూకుడుగా ఆడాడు. నువాన్ తుషారా (3/28), పీయూష్ చావ్లా (3/29) చెరో మూడు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో ముంబై 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన రోహిత్ శర్మ (68బీ 38 బంతుల్లో, 10%ఇ4, 3ఇ%6) టాప్ స్కోరర్. నమన్ ధిర్ (62బిబీ 28 బంతుల్లో, 4%ఇ4, 5ఇ%6) పోరాడాడు. రవి బిష్ణోయ్ (2/37), నవీనుల్ (2/50) తలో రెండు వికెట్లు తీశారు. రోహిత్ క్రీజులో ఉన్నంత వరకు ముంబై ఫేవరేట్‌గా నిలిచింది. కానీ హిట్ మ్యాన్ ఔటైన అనంతరం మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. ఆఖర్లో నమన్ పోరాటం ఓటమి అంతరాన్ని తగ్గించింది. అయితే మ్యాచ్ అనంతరం రోహిత్ శర్మ 'జియో సినిమా'తో మాట్లాడాడు. ఈ సీజన్‌లో తన స్థాయికి తగిన ప్రదర్శన చేయలేదని అన్నాడు. అతిగా ఆలోచించకుండా, తన ఆటపైనే దృష్టి పెడుతున్నానని పేర్కొన్నాడు. ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన 32 సగటు, 150 స్ట్రైక్ రేటుతో 417 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, ఓ హాఫ్ సెంచరీ ఉంది. "ఓ బ్యాటర్‌గా స్థాయికి తగ్గట్లుగా నేను ఆడట్లేదని తెలుసు. కానీ ఇన్నేళ్లు ఆడిన అనుభవంతో నేను దీని గురించి అతిగా ఆలోచించకూడదు. ఒకవేళ ఓవర్ థింక్ చేస్తే, నేను బాగా ఆడలేను. మంచి మైండ్ సెట్‌తో, సరైన జోన్‌లో ఉంటూ, ప్రాక్టీస్ చేస్తూ, నా ఆటలోని లోపాలను మెరుగుపర్చుకోవడం కోసమే ప్రయత్నిస్తాను" అని రోహిత్ అన్నాడు. మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ మెగాటోర్నీలో హిట్ మ్యాన్ ఫామ్‌లో ఉంటే టీమిండియాకు తిరుగుండదు.

## ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ చేసిన పనికి

# ఫ్యాన్స్ ఫిదా..



ఐపీఎల్ 2024 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ అదరగొడుతోంది. గతంలో ఎన్నడూలేనంతగా భారీ స్కోర్లతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతోంది. బౌలింగ్ లోనూ రాణిస్తూ వరుసగా విజయాలు సాధిస్తోంది. గత మూడేళ్లుగా ప్లే ఆఫ్స్‌కు చేరుకోలేక, పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానం కోసం పోటీ పడిన ఎస్ ఆర్ హెచ్ ఈ సీజన్‌లో టైటిల్ ఫేవరేట్‌గా నిలిచింది. లీగ్ దశలో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆ జట్టు ప్లే ఆఫ్ కు చేరుకుంది. ఆఖరి మ్యాచ్‌లోనూ గెలిస్తే సన్ రైజర్స్ పాయింట్ల పట్టికలో ఏకంగా టాప్ - 2 కు చేరుకుంటోంది. దీంతో ఎస్ ఆర్ హెచ్ అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. ఇదే జోరు కొనసాగించి ఐపీఎల్ ఛాంపియన్ గా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు. కాగా ఎస్ఆర్ హెచ్ ఈ రేంజ్‌లో దూకుడుగా ఆడడానికి కారణం కెప్టెన్ కమిన్స్ కూడా ప్రధాన కారణమని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ఆసీస్ ను విశ్వవిజేతగా నిలిపిన కమిన్స్ ఇప్పుడు ఎస్ఆర్‌హెచ్ ను కూడా ఐపీఎల్ ఛాంపియన్ గా నిలబెట్టడంలో తన వంతు కృషి చేస్తున్నాడు. దీంతో అభిమానులు, నెటిజన్లు కమిన్స్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. అయితే తాజాగా మరో మంచి పని చేసి అభిమానుల హృదయాలు గెల్చుకున్నాడీ ఆసీస్ కెప్టెన్. వివరాల్లోకి ఎస్ఆర్‌హెచ్ తర్వాతి మ్యాచ్ పంజాబ్ కింగ్స్‌తో ఆడనుంది. ఆదివారం (మే19) ఉప్పల్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. కాగా ఈ మ్యాచ్‌కు ముందు కాస్త విశ్రాంతి తీసుకున్నాడు కెప్టెన్ కమిన్స్. ఇందులో భాగం గా శుక్రవారం హైదరాబాద్ నగరంలోని ఓ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాడు. అక్కడి పాఠశాల మైదా నంలో విద్యార్థులతో సరదాగా క్రికెట్ ఆడాడు. కొంతమంది పిల్లలు కమిన్స్ కు బౌలింగ్ చేశారు. ఆ తర్వాత ఎస్ ఆర్ హెచ్ కెప్టెన్? వికెట్ కీపింగ్ చేస్తూ ఆకట్టుకున్నాడు. ఆసీస్ కెప్టెన్ తమతో కలిసిపోయి క్రికెట్ ఆడడంపై పిల్లలు బాగా ఎంజాయ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇది చూసిన అభిమానులు ఫిదా అవుతున్నారు. 'ఛాంపియన్ ప్లేయర్ తో క్రికెట్ ఆడడం ఆ పిల్లలకు ఎప్పటికీ గుర్తుండి పోతుంది.' 'నువ్వు గ్రేట్ కమిన్స్ మావా', 'విద్యార్థుల ముఖాల్లో నవ్వులు నింపినందుకు సంతోషంగా ఉందంటూ కమిన్స్‌కు ధన్యవాదాలు చెబుతున్నారు ఫ్యాన్స్.

# సానియాపై పాక్ నటుడి కామెంట్స్‌పై నెటిజన్ల ఫైర్

పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్, నటి సనా మాలిక్ ప్రస్తుతం హనీమూన్ మూడ్ లో ఉన్నారు. ఈ ఏడాది జనవరిలో వీరి వివాహం జరగ్గా, ఇప్పుడు అమెరికాలో హనీమూన్ ఎంజాయ్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారీ కపుల్. మరోవైపు షోయబ్ మాలిక్ తో విడాకుల అనంతరం సానియా మీర్జా దుబాయ్ కి షిఫ్ట్ అయింది. ప్రస్తుతం తన కుమారుడి ఆలనా పాలనలో బిజిబిజీగా ఉంటోంది తప్పితే షోయబ్ మూడో పెళ్లి ముచ్చట గురించి ఎలాంటి కామెంట్లు చేయలేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది. స్ఫూర్తిదాయకమైన సందేశాలను షేర్ చేస్తూ తనకు తాను ధైర్యం చెప్పుకుంటోంది. అయితే షోయబ్ తో విడాకుల తర్వాత సానియా కూడా రెండో పెళ్లి చేసుకుంటుందని ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై సానియా కానీ, ఆమె కుటుంబ సభ్యులు కానీ పట్టించు కోలేదు. అయితే ఇలాంటి పుకార్లు మాత్రం ఆగడం లేదు. తాజాగా ఓ పాకిస్థానీ నటుడు షోయబ్ మూడో పెళ్లి చేసుకున్నట్లు, సానియా మీర్జా కూడా రెండో పెళ్లి చేసుకోవాలని సలహా ఇచ్చాడు. మళ్లీ పెళ్లి చేసుకోమని సానియా మీర్జాకు పాక్ ప్రముఖ నటుడు నబీల్ జాఫర్ సలహా ఇచ్చాడు. ఓ పాకిస్థానీ టీవీ షోలో అతను ఈ కామెంట్లు చేశాడు. దీనికి సంబంధించిన వీడియో, కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'ఎవరైనా మహిళ విడాకులు తీసుకుంటే కచ్చితంగా మళ్లీ పెళ్లి చేసుకోవాల్సిందే. మహిళ జీవితం ఒక వ్యక్తితో ముగియకూడదు. మీకంటూ ఓ జీవిత భాగస్వామి ఉండాలి. షోయబ్ మాలిక్ మూడో పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు సానియా మీర్జా కూడా రెండో పెళ్లి చేసుకోవాలి' అని జాఫర్ కామెంట్స్ చేశాడు. అయితే ఈ పాకిస్థానీ నటుడు ఇచ్చిన సలహా అభిమానులు, నెటిజన్లకు అస్సలు నచ్చలేదు. దీంతో జాఫర్ పై తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. ' సానియా మీర్జా వ్యక్తిగత జీవితం గురించి చాలా తక్కువ మాట్లాడండి. ఆమె ఏమి చేయాలి? ఏమి చేయకూడదు అనే దానిపై మిమ్మల్ని సలహా అడిగారా? పెళ్లి చేసుకోవాలా వద్దా అన్నది ఆమె నిర్ణయం' అంటూ పాక్ నటుడికి హితబోధ చేశారు నెటిజన్లు.



## మార్కెట్

# బ్యాంకింగ్ దిగ్గజం

## నారాయణ్ వాఘుల్ కన్నుమూత



భారత్ ఆధునిక బ్యాంకింగ్ రూపశిల్పి, ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ చైర్మన్ నారాయణ్ వాఘుల్ (88) శనివారం మధ్యాహ్నం చెన్నైలోని అపోలో దవాఖానలో మరణించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణ్ వాఘుల్.. వెంటిలేటర్ మద్దతుపై చికిత్స పొందారని ఆయన కుటుంబం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఆయనకు భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. బ్యాంకింగ్ ఇండస్ట్రీలో పలు సంస్థలకు నాయకత్వ స్థానాల్లో నారాయణ్ వాఘుల్ పని చేశారు. 1985లో భారత్‌లో ప్రారంభమైన ఐసీఐసీఐ బ్యాంకుకు 11 ఏండ్ల పాటు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేశారు. ఒక పబ్లిక్ ఫైనాన్స్ సంస్థగా ఐసీఐసీఐని ప్రైవేట్ బ్యాంకుగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించారు. బ్యాంకింగ్ రంగానికి ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2006లో పద్మభూషణ్ పురస్కారంతో నారాయణ్ వాఘుల్‌ను గౌరవించింది. 1960వ దశకంలో భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ)లో ఆఫీసర్‌గా పని చేశారు. తదుపరి కొన్నాళ్లకు జాతీయ బ్యాంకింగ్ యాజమాన్య సంస్థలో అధ్యాపకుడిగా పని చేసేందుకు ఎస్బీఐలో ఉద్యోగాన్ని వదులుకున్నారు. తర్వాత రెండేండ్లలోపే పుణె కేంద్రంగా పని చేసిన సంస్థ డైరెక్టర్‌గా నియమితులైనా తిరిగి కేంద్ర ప్రభుత్వ బ్యాంక్ 'సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, 1981లో బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. తదుపరి 1985లో ఐసీఐసీఐ సీఎండీగా నియమితులైన వాఘుల్.. యువ బ్యాంకర్ల టీంతో.. ఆ సంస్థను ప్రైవేట్ బ్యాంకుగా తీర్చిదిద్దారు. మద్రాస్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వాఘుల్.. 1996 వరకూ ఐసీఐసీఐ బ్యాంకులో పని చేశారు. తదుపరి పలు కార్పొరేట్ సంస్థల బోర్డు సభ్యుడిగా కొనసాగారు.

## భారత్‌లోకి 'టెస్లా' ఎంట్రీ అనుమానమేనా..




భారత్ మార్కెట్లోకి గ్లోబల్ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ 'టెస్లా' ఎంట్రీపై నీతి ఆయోగ్ మాజీ వైస్ చైర్మన్ అమితాబ్ కాంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతి విద్యుత్ కంపెనీ కోసం భారత్ వేర్వేరు విధానాలు అవలంభించబోదని స్పష్టం చేశారు. గత నెలలో భారత్‌లో టెస్లా సీఈఓ ఎలన్ మస్క్ పర్యటించాల్సి ఉన్నా, చివరిక్షణంలో ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో భారత్ మార్కెట్లోకి టెస్లా కార్ల రంగ ప్రవేశంపై అమితాబ్ కాంత్ వ్యాఖ్యలకు ప్రాధా న్యం ఏర్పడింది. 'అన్ని కంపెనీల కోసం కేంద్రం ఈవీ పాలసీ రూపొందించింది. ఈ పాలసీని కంపెనీలు అనుసరించాల్సిం దే. కొన్ని ప్రత్యేకమైన సంస్థల కోసం కేంద్ర ప్రభుత్వం తన విధానంలో మార్పులు చేయదు' అని అమితాబ్ కాంత్ చెప్పారు. తమ కంపెనీ కోసం టెస్లా కొన్ని ప్రత్యేక డిమాం డ్లను కేంద్ర ప్రభుత్వం ముంగిట పెట్టనున్నదన్న వార్తల నేపథ్యంలో అమితాబ్ కాంత్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారా యి. భారత్‌లో కార్ల తయారీ యూనిట్లను ఏర్పాటు చేయడా నికి వీలుగా ఈవీ పాలసీలో ఇన్సెంటివ్‌లు ప్రకటించారు. భారత్‌లో కనీసం రూ.4150 కోట్ల (500 మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టే ఈవీ సంస్థలకు రాయితీలు అందిస్తామని కేంద్రం తెలిపింది. కేంద్రం పాలసీ ప్రకారం దేశంలో 'ఈవీ కార్ల తయారీ యూనిట్' ఏర్పాటు చేయాలి. లేదా దేశీయంగా తయారైన విడి భాగాల్లో 25 శాతం వినియోగించాలి. ఐదేండ్ల తర్వాత 50 శాతం విడి భాగాలు దేశీయంగా తయారైనవే వాడాలి. కేంద్రం కొత్త 'ఈవీ పాలసీ' ప్రకారం భారత్‌లో కార్ల తయారీ సంస్థ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే వారి కార్ల దిగుమతిపై సుంకాలు లేదా దిగుమతి సుంకం 15 శాతం వసూలు చేస్తారు.


## టెక్నాలజీని అర్థం చేసుకుంటేనే విజయం..

### ఏఐపై పట్టుకు గూగుల్ సీఈఓ పిచాయ్ కుండబద్దలు..!



రోజురోజుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ వాడకం పెరుగుతుండటంతో ఉద్యోగావకా శాల పట్ల టెక్ నిపుణుల్లో ఆందోళన వ్యక్తం అవుతున్నది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ, టెక్నాల జీ నిపుణుల భవితవ్యంపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. టెక్నాలజీని లోతుగా అర్థం చేసుకుంటేనే టెక్ నిపుణులు పరివర్తన చెందగలరని, ఏదైనా సాధించ గలరని తాను నమ్ముతానన్నారు. రోట్ లెర్నింగ్ (బట్టీ పట్టి చదవడం) కంటే ప్రతి అంశాన్ని లోతుగా అర్థం చేసుకున్నప్పుడే విజయం సాధించగలమని తాను నమ్ముతానని అన్నారు. ప్రస్తుతం సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు ఏ అంశాన్నైనా తెలుసుకోవచ్చునని, దాన్ని అర్థం చేసుకునే పద్ధతిని పాటించాలని చెప్పారు. ఏ అంశమైనా తెలుసుకోవడానికి, దాన్ని అర్థం చేసుకోవడానికి మధ్య వ్యత్యాసం వివరించేందుకు 'త్రీ ఇడియట్స్'లోని ఓ సన్నివేశాన్ని సుందర్ పిచాయ్ గుర్తు చేశారు. ఒక తరగతి గదిలో టీచర్.. 'మోటార్' ఎలా పని చేస్తుందో నిర్వచనం ఇవ్వాలని విద్యార్థిని అడిగితే.. కంఠస్థం చేసిన నిర్వచనం ఇవ్వడానికి బదులు.. సాధారణ పదాలతో 'యంత్రం' అంటే ఏమిటో వివరిస్తాడని, విషయాన్ని గ్రహించడం అంటే ఇదేనన్నారు. భారతీయ వంటకాలపై తన ఇష్టాయిష్టాలనూ సుందర్ పిచాయ్ బయట పెట్టారు. ప్రాంతాల వారీగా బెంగళూరులో ఉన్నప్పుడు తాను దోశె బాగా తినే వాడినని, ఢిల్లీలో చోలే బటూరై, ముంబైలో 'పావ్ బాజ్' అంటే చాలా ఇష్టం అని చెప్పారు.

## రెడ్‌మీ నుంచి రెడ్‌మీ నోట్ 13ఆర్ ఫోన్..



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రెడ్‌మీ తన రెడ్‌మీ నోట్ 13ఆర్ ఫోన్‌ను చైనా మార్కెట్లో ఆవిష్కరించింది. 6.79 అంగుళాల డిస్ ప్లేతో వస్తున్న ఈ ఫోన్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ఎస్వోసీ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. మూడు రంగులు, ఐదు ర్యామ్ అండ్ స్టోరేజీ వేరియంట్లలో వస్తోంది. డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్ తోపాటు వస్తున్న ఈ ఫోన్.. 33వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5030 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో పని చేస్తుంది. భారత్, గ్లోబల్ మార్కెట్లలో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతి వెల్లడించలేదు. రెడ్‌మీ నోట్ 13ఆర్ ఫోన్ 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.16 వేలు (1399 చైనా యువాన్లు), 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.19 వేలు (1599 చైనా యువాన్లు), 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.21 వేలు (1799 చైనా యువాన్లు), 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.23 వేలు (1999 చైనా యువాన్లు), టాప్ ఎండ్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.25 వేలు (2199 చైనా యువాన్లు) పలుకుతుంది. క్రిస్టల్ సిల్వర్, లైట్ సీ బ్లూ, మిడ్ నైట్ డార్క్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. రెడ్‌మీ నోట్ 13ఆర్ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.79 అంగుళాల (1080ఐ2460 పిక్సెల్స్) డిస్ ప్లే కలిగి ఉంటుంది. 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 550 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తో వస్తోంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. రెడ్‌మీ నోట్ 13ఆర్ ఫోన్ బ్లూటూత్, గ్లోనాస్, గెలిలియో, జీపీఎస్ లేదా ఏజీపీఎస్, ఎన్ఎఫ్‌సీ, యూఎస్బీ టైప్ సీ పోర్ట్, వై-ఫై కనెక్టివిటీ కలిగి ఉంటది. ఆంబియెంట్ లైట్ సెన్సర్, యాక్సిలరేటెడ్ సెన్సర్, ఈ-కంపాస్, డిస్టెన్స్ సెన్సర్, వర్చువల్ గైరోస్కోప్, ఇన్‌ఫ్రారెడ్ బ్లాస్టర్‌తోపాటు బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది.

## భారత్ మార్కెట్లోకి టెక్నో కామోన్ 30 సిరీస్ ఫోన్లు

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో తన టెక్నో కామోన్ 30 5జీ సిరీస్ ఫోన్లను శనివారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఇందులో టెక్నో కామోన్30 5జీ, టెక్నో కామోన్30 5జీ ప్రీమియర్ ఫోన్లు ఉన్నాయి. ఈ ఫోన్లు మీడియాటెక్ డైమెన్సిటీ చిప్ సెట్లతోపాటు ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హెచ్ఐఓఎస్ 14 ఓఎస్ వర్షన్‌పై పని చేస్తాయి. టెక్నో కామోన్30 5జీ ఫోన్లు త్రీ 50- మెగా పిక్సెల్స్ రేర్ కెమెరాలు కలిగి ఉంటాయి. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50 -మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. 70వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. టెక్నో కామోన్30 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.22,999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.26,999 పలుకుతుంది. టెక్నో కామోన్ 30 5జీ ప్రీమియర్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.39,999లకు లభిస్తుంది. ఈ నెల 23 నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. సెలెక్టెడ్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై రూ.3,000 వరకూ ఇన్‌స్టంట్ డిస్కౌంట్ పొందొచ్చు. టెక్నో కామోన్ 30 5జీ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.78 అంగుళాల (1080ఐ2436 పిక్సెల్స్) ఫుల్ హెచ్డీం అమోలెడ్ డిస్ ప్లే, 6ఎన్ఎం మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ప్రాసెసర్ కలిగి ఉంటుంది. ఇక టెక్నో కామోన్30 5జీ ప్రీమియర్ ఫోన్ 6.77 అంగుళాల (1264ఐ27800 పిక్సెల్స్) 1.5 కే ఎల్టీపీఓ అమోలెడ్ స్క్రీన్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 4ఎన్ఎం మీడియాటెక్ డైమెన్సిటీ 8200 అల్టిమేట్ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. టెక్నో కామోన్30 5జీ, టెక్నో కామోన్30 5జీ ప్రీమియర్ ఫోన్లూ రెండు 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ రేర్ కెమెరా కలిగి ఉంటాయి. టెక్నో కామోన్30 5జీ ఫోన్ 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్, టెక్నో కామోన్30 5జీ ప్రీమియర్ ఫోన్ 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, 50-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా కలిగి ఉంటాయి. రెండు ఫోన్లు వై-ఫై, బ్లూటూత్, జీపీఎస్, జీఎన్ఎస్ఎస్, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటాయి. బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ స్కానర్ తోపాటు యాక్సెలరో మీటర్, గైరోస్కోప్, ఆంబియెంట్ లైట్ సెన్సర్, ప్రాగ్జిమిటీ సెన్సర్ ఉంటాయి.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, మే 18 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భ వన్ ఆవరణలో గల వాసవి మాత దేవాలయం లో శని వారం వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి జయంతి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా క న్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణేష్ పూజతో మొద లై,కుంకుమ పూజ లు,హెూమాలతో అమ్మ వారికి అభి షేకం నిర్వహించారు.అలాగే సాయంత్రం అ మ్మవారి శోభాయాత్రలో భాగంగా అమ్మవారి ఊ రేగింపు వాసవి మాత దేవాలయం నుండి పోలీ స్ స్టేషన్ మీదుగా వేణుగోపాలస్వామి దేవాల యం నుండి వాసవి మాత దేవాలయం వరకు శోభ యాత్ర జరిగింది,పూజారులు చంద్రశేఖర్ శర్మ , సంతోష్ శర్మ పలువురు పూజారులు పా ల్గొని అమ్మవారి జయంతి, వార్షికోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘంనాయకులు,మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ఫార్మసీ మెడికల్ షాప్‌ను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, మే 18 (నినాదం న్యూస్):**
తెలంగాణ ఫార్మసీ మెడికల్ షాప్ ను పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారం భించారు.ఈ మేరకు సుల్తానాబాద్ మండల కేం ద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ ఫార్మసీ మెడికల్ షాప్ నుమున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లుతో కలిసిప్రారంభించా రు.అనంతరంయాజమాన్యనికి శుభాకాంక్షలు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తెలి పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ,మినుపాల ప్రకాశ్రావు,దామోదర్ రా వు,పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌ డ్,మండల అధ్యక్షుడు చిలుక సతీష్,దుగ్యాల సంతోష్ రావు,కౌన్సిలర్దున్నపోతుల రాజయ్య ,కుమార్ కిషోర్,టీకే ప్రభాకర్,మెడికల్ షాప్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి
### -ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య




**సుల్తానాబాద్, మే 18 (నినాదం న్యూస్):**
ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలకు నాణ్యమైన వి ద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కాల్వ శ్రీ రాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఇం గ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్ర ధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ మేరకు శనివారం ఆయన పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు.ఆయన రూ.1.9 లక్షల వ్యయం తో పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠ శాల అభివృద్ధి పనులను ఏపీఎం కనుకయ్య, పాఠశాల చైర్ పర్సన్ ఓరుగంటి శ్రీజ,కమిటీ స భ్యులతో కలిసి పరిశీలించారు.అమ్మ ఆదర్శ పాఠశాల సమావేశంలో ఈర్లసమ్మయ్య మాట్లా డుతూ ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ పా ఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఇత ర పాఠశాలల మోజులో పడి తమ కష్టార్జితాన్ని వృధా చేసుకోకూడదని, ఫీజుల రూపంలో ప్రతి ఏటా చెల్లించే లక్షలాది రూపాయల్ని బ్యాంకులో వారి పేరున జమ చేయాలని ఆయన సూచించా రు. ప్రభుత్వం ప్రతి ఏటా కోట్లాది రూపాయల ప్రజాధనంతో ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ఉచి తంగా పాఠ్య పుస్తకాలు, 2 జతల డ్రెస్సులు, నో ట్ బుక్కులు, వారి ఆరోగ్య పరిరక్షణకు సీఎం బ్రే క్ఫాస్ట్,రాగి జావ,సన్న బియ్యంతో శుచి,రుచి కర మైన మధ్యాహ్న భోజనం,వారానికి 3 కోడిగ్రు డ్లు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ ఓరుగంటి శ్రీజ,పిల్లల తల్లిదండ్రులు , పలువురు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్బంగా గోశాలలోని గోవులకు గ్రాసం అందజేత



**సుల్తానాబాద్, మే 18 (నినాదం న్యూస్):**
వివాహ వార్షికోత్సవం సంధర్బంగా ముత్యం జ్యో తి శ్రీనివాస్ శ్రీ ధర్మశాస్త్ర గోశాలోని గోవులకు గ్రా సం అందజేసి మానవత్వాన్ని నిరూపించుకు న్నారు.ఈ మేరకు సుల్తానాబాద్ మండల కేంద్రం లోని సుద్దాల వాస్తవ్యులు శ్రీ గణేష్ కిరాణం, కొబ్బరికాయల దుకాణం యజ మానిముత్యం జ్యోతిశ్రీనివాస్ వారి 23వ వివాహ వార్షికోత్స వం సంధర్బంగా శ్రీ ధర్మశాస్త్ర గోశాలను సందర్శిం చి గోవులకు గ్రాసం అందజేశారు.

# సమస్యలు అనేకం పరిష్కారాలు శూన్యం!

- **అటవీ శాఖ అధికారులే పెద్ద స్మగ్లర్లు!**
- **ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి!**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( నినాదం న్యూస్ )**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంను శనివారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయ%శీ% లోని మీటింగ్ హాల్లో నిర్వహించారు. జెడ్పి ఇన్చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు ఆధ్వర్యంలో జెడ్పి సర్వ సభ్య సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హాజరైనారు. జెడ్పి సర్వసభ్య సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోవా లక్ష్మి, ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీశాఖ అధికారులే పెద్ద కల్ప స్మగ్లర్లని అన్నారు. కొముగరం భీం ఆసిఫాబాద్ జిల్లా దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా,జిల్లాలోని అభివృద్ధిని అధికారులే అడ్డుకుంటున్నారని ఆమె విమర్శించారు. అటవీశాఖ అధికారులు ఆదివాసుల పట్ల వివక్ష చూపుతూన్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 సంవత్సరాల క్రితం ఇచ్చిన రెవెన్యూ పట్టా భూములను ఆదివాసులు సాగు చేయడానికి వెళితే, అటవీ భూములు అంటూ అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి భూములలో పనిచేసుకోవడానికి వెళ్తే వారిపైఅటవీ శాఖ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. ఆదివాసులను కేసులతో వేదిస్తున్నారని అన్నారు. ఆదివాసీలు అడవిని విడిచి బతకలేరని, ఆదివాసి గుడాలలో అభివృద్ధి జరగాలంటే వారికి అన్ని రకాల అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిన్న చిన్న పనులకు సైతం అడ్డుకుంటున్నారని తెలిపారు. రహదారులు వేయాలన్న బోరుబావి లు ఏర్పాటు చేయాలన్న అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటారని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా అటవీశాఖ అధికారిని, రేంజ్ అధికారిని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిరిపూర్( టి ) ఎమ్మెల్యే పాల్వాయి హరిబాబు మాట్లాడుతూ, వైద్యశాఖ అధికారుల పనితీరు సక్రమంగా లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, జిల్లాలో ఖాళీలు భారీగా ఉన్నాయని ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందడం లేదని అన్నారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీని సవ్యంగా కొనసాగించాలని అధికారులను కోరారు. నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్ కావడం వలన కొన్ని ఇబ్బందులు ఉంటాయని పరిస్థితులకు అనుగుణంగా వైద్యులను సర్దుబాటు చేయాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై సభ్యులు వైద్యశాఖ అధికారులను నిలదీశారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వెనుకబడిన జిల్లా కావడంతో జిల్లాలోని వైద్య శాఖలో భారీగా ఖాళీలు ఉన్నాయని భౌగోళికంగా అవసరమైన చోట అందరికీ అందుబాటులోఉండే విదంగా వైద్యులను సర్దుబాటు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు రహదారులు,వంతెనలు పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే రహదారులను వంతేనలను పూర్తి చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో నేటికీ రహదారులు లేవని జిల్లా వెనుకబాటు తనానికి ఇదొక ముఖ్య కారణమని సభ్యులు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీలు భారీగా ఉన్నాయని, ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన నీట్ పరీక్ష పత్రం తారుమారు అయిందని, ఈ కేంద్రంలో పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ జెడ్పి సర్వసభ్య సమావేశంలో ఏజెండాలలోని అన్ని అంశాలను ప్రస్తావించి మమ అనిపించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సమస్యలు అనేక ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అన్ని శాఖల అధికారులు జెడ్పి సభ్యులు పాల్గొన్నారు.

### స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన
## రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 18 నినాదం న్యూస్:**
ఈవిఎం యంత్రాలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్ లను రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు పరిశీలించారు. శనివారం రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి తనిఖీ చేశారు. రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు జేఎన్టీయూ మంథని కళాశాలలో రామగుండం ,మంథని , ధర్మపురి, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూములకు వేసిన సీల్ లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్ లో సంతకం చేశారు. అదే విధంగా జూన్ 4న జరగబోయే కౌంటింగ్ కి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, కెమెరా మానిటరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జెఎన్టియు రామగిరి కళాశాలలో జరుగుతుందని, ఈ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పోలైన ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చామని, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద 3 అంచెల పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, స్ట్రాంగ్ రూమ్ పూర్తి కవరేజతో సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి వి.హనుమా నాయక్, రామగిరి తహసిల్దార్ బి రామ్ చందర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 18 (నినాదం న్యూస్):**
జూన్ 8న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులందరు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ముఖేష్ కోరారు.బెల్లంపల్లి పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బెల్లంపల్లి ఎసిపి,సిఐ లు,ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు,జిల్లా లీగల్ సర్వీసెస్ ఆదేశానుసారం జూన్1నుండి 8వరకు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు.ఈ లోక్అదాలత్ లో ప్రతి సివిల్,క్రిమినల్,కౌంపౌండబుల్ కేసులతో పాటు రాజి పడదగ్గ కేసులన్ని కూడా రాజీ పడొచ్చన్నారు.కక్షీదారులు సంవత్సరాల కొద్ది కోర్టుల చుట్టు తిరుగుతు తమ డబ్బులు,సమయం వృధా చేసుకోకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాజీ మార్గమే రాజ మార్గం అని అన్నారు.రాజీ అయిన వారికి ఇచ్చే అవార్డు ఇరు పార్టీలకు బైండ్ అయి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్,న్యాయవాది చేను రవికుమార్,బెల్లంపల్లి ఎసిపి రవికుమార్,సిఐ లు దేవయ్య,అఫ్జలుద్దీన్,ఎస్ఐ లు నరేష్,ప్రవీణ్ కుమార్,గంగారాం సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

- **పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**పెద్దపల్లి ప్రతినిధి, మే18( నినాదం న్యూస్):**
ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శనివారం ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి , మంగపేట, కూనారం ,గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సందర్శించారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని విజయ రమణారావు పరిశీలించారు.లారీల కొరత లేకుండా చూస్తామని కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులెవరు అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 80 శాతం దాన్యం కొనుగోలు పూర్తయిందన్నారు.కొన్ని కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం మిగిలి ఉందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరణ వేగవంతం చేయాలన్నారు. లారీల కొరత లేకుండా చూస్తామని వారు హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే ఎలాంటి కట్టింగ్ లేకుండా కొనుగోలు చేస్తుందన్నారు. మిల్లర్లు తరుగు పేరిట దాన్యంలో కోత విధిస్తే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. వర్షాకాలంలో రైతులు పంటల సాగు ముందుగా ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మండల యూత్ అధ్యక్షుడు శివరామకృష్ణ నాయకులు డొంకెన మొగిలి, సాధనమైన కొమురయ్య, ఎండి ఖలీల్, రణవేన శ్రీనివాస్, బంగారు రమేష్, సబ్బని రాజమల్లు, కలవేన రాజయ్య, వెల్తూరి రమేష్, తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు కాంగ్రెస్ నాయకుల చేయూత



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 18 (నినాదం న్యూస్):**
రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు కాంగ్రెస్ నాయకులు శనివారం చేయూతనందించారు. దండేపల్లి మండల కేంద్రానికి సమీపంలోని కడెం డిస్ట్రిబ్యూటరీ కాలువలో ట్రాక్టర్ బోల్తా పడి తీవ్రగాయాలతో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న15మంది ఉపాధి హామీ కూలీలకు శనివారం ఉదయం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్పాహారం అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ బ్లాక్ అధ్యక్షులు తూముల నరేష్,పూదరి తిరుపతి లు మాట్లాడుతు క్షతగాత్రులు కోలుకునే వరకు మధ్యాహ్నం,సాయంత్రం భోజనం అందించనున్నట్లు వారు తెలిపారు.రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమను గుర్తించి ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు ఆధ్వర్యంలో చేయూతను అందించడం పట్ల బాదితులు హర్ష వ్యక్తం చేశారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా జర్నలిస్టులు!

### ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ ):**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ లో శనివారం రోజున ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయంను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టులు, ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో గొప్పదని, ప్రపంచంలోని ఎక్కడ ఏ మూల ఎటువంటి సంఘటన జరిగిన బాహ్య ప్రపంచానికి తెలియజేసేది మీడియా వాళ్లనేని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు తోడ్పాటు ఏ ప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ (టి )ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జెడ్పి ఇంచార్జ్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, జెడ్పిటిసి అరిగేలా నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున యాదవ్, డిసిసి ప్రెసిడెంట్ కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్మీర శ్యాం నాయక్, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం!

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):**
2024-25 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద రెసిడెన్షియల్, నాన్-రెసిడెన్షియల్ ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకంలో జిల్లాకు 78 సీట్లు కేటాయించగా 1వ తరగతి (నాన్-రెసిడెన్షియల్)లో 38, 5వ తరగతి (రెసిడెన్షియల్)లో 40 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు కుల, ఆదాయ, పుట్టిన తేదీ ధృవపత్రాలు (మీ-సేవా ద్వారా జారీ చేయబడినవి), ఆధార్ కార్డు, 3 పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫొటోలను దరఖాస్తుకు (5వ తరగతిలో ప్రవేశం కొరకు అభ్యర్థులు 4వ తరగతి ఉత్తీర్ణులై దరఖాస్తుతో గత సంవత్సరం మార్కుల జాబితా, బోనఫైడ్ జతపరచివలసి ఉంటుంది) జతపరిచి జూన్ 7వ తేదీ సాయంత్రం 5 గం?ల లోగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అందించాలని తెలిపారు. అభ్యర్థుల కుటుంబ ఆదాయం సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, 1వ తరగతిలో ప్రవేశం కొరకు అభ్యర్థులు జూన్ 1, 2018 నుండి 31 మే, 2019 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. ఈ అవకాశాన్ని షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- **బెల్లంపల్లి ఎసిపి రవికుమార్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 18 (నినాదం న్యూస్):**
అధిక దిగుబడులొస్తాయని ఆశ చూపి అన్నదాతలకు నకిలీ పత్తి విత్తనాలను అంటగట్టి సొమ్ము చేసుకునే దళారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని,నకిలీ విత్తనాల విక్రయదారులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని పిడి యాక్టులు పెట్టడానికి కూడా వెనకాడబోమని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ తెలిపారు.బెల్లంపల్లి ప్రాంతంలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలను అరికట్టే విధంగా పోలీసు నిఘా వ్యవస్థను మెరుగుపరిచామని,ప్రజలు కూడా నకిలీ పత్తి విత్తనాల విక్రయదారుల గురించి సమాచారం తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.బెల్లంపల్లి,మందమర్రి ప్రాంతాలలో నకిలీ పత్తి విక్రయదారులను,పాత నేరస్తులను గుర్తించి సత్ప్రవర్తన కోసం తహసిల్దార్ ల వద్ద బైండోవర్ చేశామన్నారు.వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటు నకిలీ పత్తి విత్తనాల విక్రయాలకు అడ్డుకట్ట వేయడానికి ఉమ్మడి టాస్క్ ఫోర్స్ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు ఎసిపి తెలిపారు.ప్రభుత్వ ఆమోదం లేని నాసిరకం విత్తనాలతో పూత,కాతా నేల భూసారం దెబ్బతింటుందని,భవిష్యత్తులో ఆ భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయని, అంతేకాకుండా పంట దిగుబడి తగ్గుతుందని తెలిపారు.నకిలీ పత్తి విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని,అక్రమార్కుల మాయ మాటలు నమ్మి నాసిరకం విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు.నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలని ఎసిపి కోరారు.

## భర్తను హత్య చేసిన భార్య!

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాప్రతినిధి (నినాదం న్యూస్):**
వివాహేతర సంబంధం పెట్టుకుని అదే గ్రామానికి చెందిన అక్కపెల్లి రవీందర్ అనే వ్యక్తి సహాయంతో భర్తను హత్య చేసిన భార్య కళావతి మరియు అక్కపెల్లి రవీందర్ల అరెస్ట్ వివరాల్లోకి వెళితే అసిఫాబాద్ మండలం రాహపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ రవీందర్ అనే వ్యక్తితో కళావతి అనే మహిళతో దాదాపు 16 సంవత్సరాల క్రితం పెళ్లి అయినది , వారికి ఇద్దరు కుమారులు, ఒక సంవత్సరం నుండి రవీందర్ భార్య కళావతి అదే గ్రామానికి చెందిన అక్కపెల్లి రవీందర్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది, ఇట్టి విషయం తన భర్తకు తెలిసి ఆమెను పుట్టింటికి పంపించాడు, పెద్ద మనుషుల చొరవతో రవీందర్ ని సముదాయించి మళ్లీ కాపురానికి పంపించడం జరిగినది, అయినను కళావతిలో మార్పు రాక అక్కపల్లి రవీందర్ తో వివాహేతర సంబంధం కొనసాగించినది, తేదీ 16.05.2024 రోజున అర్ధరాత్రి సమయంలో చునార్కర్ రవీందర్ మరియు అతని పిల్లలు పడుకున్నారని తెలుసుకొని, అక్క పెల్లి రవీందర్ వాళ్ళ ఇంటికి వచ్చాడు వాళ్ళ ఇంటి వెనుక వైపు గల రూమ్ లోకి ఏదో అలికిడి శబ్దం రాగా చునార్కర్ రవీందర్ లేచి అటువైపు వెళ్ళగా ఇద్దరు కలిసి ఉండగా చూసినాడు, ఇక నేను చచ్చిపోతా నేను బతకను అని ఇంట్లో ఉన్న క్రిమిసంహారకమందు తాగినాడు, ఈ విషయం అతని బతికి ఉంటే ఎవరికైనా తెలుస్తదేమోనని ఎట్లా అయినా ఇతనిని చంపాలని కళావతి మరియు అక్క పెల్లి రవీందర్లు నిర్ణయించుకొని నైలాన్ త్రాడుతో ఉరిబిగించి చంపి ఆత్మహత్య చేసుకున్నట్లుగా దూలానికి వేలాడదీసినారు, ఈరోజు చునార్కర్ కళావతిని మరియు అక్కపెల్లి రవీందర్ లను రాహపెల్లి గ్రామంలో అరెస్టు చేసి రిమాండ్ కొరకై కోర్టుకి పంపినట్లు సీ ఐ సతీష్ తెలిపారు.

# ఎప్ సెట్ ఫలితాల్లో అల్ఫోర్స్ ఆణిముత్యాలు

## వెయ్యిలోపు 16, రెండువేలలోపు 38 ర్యాంకులు - కీర్తి ప్రతిష్టను విద్యార్థులు దశదిశలా చాటారు:చైర్మన్





**కరీంనగర్ మే 18(నినాదం న్యూస్):** శనివారం ప్రకటించిన ఈ ఏడాది ఎప్‌సెట్ ఫలితాల్లో కరీంనగర్ కు చెందిన ఆల్ఫోర్స్ కళాశాల విద్యార్థులు ఆణిముత్యాలుగా నిలిచారు. వెయ్యిలోపు 16,రెండు వేలలోపు 39, మూడువేలలోపు 63,ఐదు వేలలోపు 116 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు.

**ఆల్ఫోర్స్ కీర్తిని దశదిశలాచాటారు:చైర్మన్ నరేందర్ రెడ్డి**

ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం అల్ఫోర్స్ కు మాత్రమే సాధ్యమని, ఈ ఫలి తాలు నిరూపించా యన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసిలో వి.హాసిని 114, ఎన్. హేమంత్ 157, జి. శ్రీహాస్ 166, కె. సుప్రియ 296, ఎన్. జ్ఞానద 480, వి. శ్రీముఖి 568, యమ్. వర్షిత్ 575, జి.సాయిమంజునాథ్ రెడ్డి 610, పి.జ్యోతి ర్మయిరెడ్డి 863, శ్రీ వెన్నెల 876, తేజస్విని 942, ఏ.శివవరుణ్ 973, సి. హెచ్. అనూహ్య 950, పి.శ్రీనాథ్ 986, మలిహాఫాతిమా 992వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ మధ్య ప్రకటిం చబడిన ఐఐటీ మెయిన్ ఫలితాలలోనూ అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం సాదించిందని,450 మంది విద్యార్థులు ఐఐటీ అడ్వాన్సడ్ కు అర్హత సాదించడం అల్ఫోర్స్ మరో సంచలనమని తెలియ జేసారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘనవిజయాలు సాదించగలు గుతుందన్నారు. రాబోయే ఐఐటీ, అడ్వాన్స్, నీట్ ఫలితాలలోనూ ఆల్ఫోర్స్ మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని నరేందర్ రెడ్డి ధీమా వ్యక్తంచేసారు. ఎప్‌సెట్ 2024 ఫలితాలలో ర్యాంకులు సాదించిన తమ ఆల్ఫోర్స్ చిన్నారులు, వారి తల్లిదండ్రు లను తాను మనఃస్పూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి తాను హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నరేందర్ రెడ్డి తెలిపారు.

# తడిసిన వడ్లన్నీ కొనాల్సిందే

### కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**కరీంనగర్, మే 18(నినాదం న్యూస్):** రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని అరగోస పెడుతుం దని, నేటికీ కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేవని, అకాలకు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పంటను కాపాడుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారని, కనీస వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, అందుకే తడిసిన వడ్లన్నీ కొనాల్సిందేనని బిజెపి కరీంనగర్ పార్ల మెంట్ కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు డిమాండ్ చేశారు. శనివారం కొత్త పల్లి లో వడ్ల కల్లాలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ వడ్ల కొనుగోలు మీద లేదని ఆయన మండిపడ్డారు.కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాల్లేవన్నారు. దీంతో ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకే దళారులకు అమ్ముకునే దుస్థితి వచ్చిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మిన తరువాత డబ్బులు చెల్లిస్తారో కూడా తెలియని ఏర్పడిందన్నారు. పంటకు బోనస్ ప్రకటిస్తామని నేడు కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. ఎకరాకు రూ.14 వేల చొప్పున వెంటనే బోనస్ ఇస్తారా? లేదా? ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. జరిగిన ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రూ.2 లక్షల రుణమాఫీ డ్రామాలు చేసిందని, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. గతంలో పంట నష్టపోతే పరిహారం నేటికీ అందని దుస్థితి ఉందని, మళ్లీ ప్రస్తుతం పంట నష్టపోయే పరిస్థితులతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవలంభించిన విధానాలు ఒక్కటేనని , దొందూ దొందేన్నారు.పార్లమెంటు పరిధిలోని అనేక గ్రామాల్లో మండలాల్లో వడ్లు రాశులు పోసినా ఎవరూ కొనడం లేదనన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన బోనస్ దేవుడెరుగు.,ఎమ్మెస్పీ కంటే రూ.5 వందలు తక్కువగా దళారులకు అమ్మాల్సిన పరిస్థితిని చెక్కదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# అక్రమార్కులతో ఐక్యం... సివిల్ కేసుల్లో జోక్యం?

- కాసులకోసం కోర్టు ఉత్తరువులను సైతం బేఖాతర్
- బాధితుల పైనే కేసులు, ప్రశ్నిస్తే వేదింపులు
- ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించిన బాధితుడు

**మేడ్చల్,మే 18:(నినాదం న్యూస్):** మేడ్చల్ పోలీసులు రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు వత్తాసు పలుకుతూ బాధితుల పైనే అక్రమ కేసులు బనాయిస్తూ పోలీసు జులుం చూపిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో మరింతగా సివిల్ తగాదాలలో జోక్యం చేసుకుంటూ.. అందిన కాడికి దండుకోవడమే కాకుండా డిమాండ్ చేసి మరీ డబ్బులు తీసుకొని ల్యాండ్ సెటిల్మెంట్లు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పోలీసుల జోక్యం మరింత తారా స్థాయికి చేరినట్లుగా ఈ సంఘటన రుజువు చేస్తు న్నట్లు ఆధారాలు బలంగా ఉన్నాయి. దీనికి మచ్చుతు నకగా ఇటీవల ఓ అంశం వెలుగుచూసింది. ఓ.ఎస్ నం:35 ఆఫ్ 2024 ఇన్ ద కోర్టు ఆఫ్ ద సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ అట్ మేడ్చల్ ఇన్ ఐ. ఏ 263 ఆఫ్ 2024 డేటెడ్ 21/3/2024 న్యాయ మూర్తి స్పష్టంగా స్టేట్ ఎస్కో ఆర్డర్ ఇన్ సర్వే నం:1015లో ఉన్న 13 గుంటల భూమికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.కాగా కోర్టు ఆదేశాలను అమలు చేయవలసిన పోలీసులే మరి.. దగ్గరుండి కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా రియల్ ఎస్టేట్ బ్రోకర్ తో కుమ్మక్కై మేడ్చల్ పోలీసు స్టేషన్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ మాజిద్ అలి దళితుడైన భూయజమాని యేరుపుల హరి ప్రసాద్ ను గత నెల మార్చి 22 తేదీన పోలీసు స్టేషన్‌లో ఉదయం 9:30నుంచి సా:4:00 గంటల వరకు అక్రమంగా నిర్బంధించి పరోక్షంగా రియ ల్ ఎస్టేట్ బ్రోకర్లకు మద్దతుగా నిలవడంతో రియల్ ఎస్టేట్ బ్రోకర్లు తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిం చడమే కాకుండా పైన పేర్కొన్న స్థలంలో ఉన్న కాంపౌం డ్ వాల్ ను సైతం ధ్వంసం చేసారు. అంతేకాకుండా సబ్ ఇన్స్పెక్టర్ మాజీద్ అలీ బాధితుడైన హరిప్రసాద్ ను అట్టి స్థలాన్ని సదరు రియల్ ఎస్టేట్ బ్రోకర్ కి అమ్మేయాలని హుకుం జారి చేసినట్లు బాధితుడు మీడియాతో తెలి పారు. అంతే కాకుండా అట్టి స్థలంలో ఉన్న హరి ప్రసాద్ తల్లిదండ్రులైన శంకరయ్య,కమలమ్మల సమాధులు ఉన్నాయని సదరు ఎస్ఐకి తెలపడంతో అవి సమాధులే




బాధితుడు హరిప్రసాద్



మేడ్చల్ సిఐ సత్యనారాయణ



ఎస్సై మాజిద్ అలీ



కదా అవేమైనా దేవాలయాలా అని వ్యంగ్యంగా మాట్లా డినట్లు బాధితుడు తెలిపారు.ఇదంతా మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కనుసన్నల్లోనే జరిగినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలో మేడ్చల్ పోలీసులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై సెటిల్మెంట్లు చేస్తూ బాధితుల పైనే అక్రమ కేసులు బనాయిస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా సదరు బాధితుడు పోలీసు ఉన్నతాధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోకపో వడంతో ఎస్.సి,ఎస్.టీ కమిషన్ ను ఆశ్రయించగా, కమిషన్ విషయంపై విచారణజరిపి 30 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్,సైబరాబాద్ పోలీసు కమిషనర్ కు నోటీసులు జారీచేసినట్లు బాధితుడు తెలిపాడు.కాగా ఎట్టి పరిస్థితుల్లో ఎటువంటి సివిల్ తగాదాల్లో తలదూర్చొద్దని ఉన్నతాధికారులు పదే పదే చెబుతున్నా మేడ్చల్ పోలీసుల్లో మాత్రం మార్పురావటంలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

#### పాఠశాలల పునః ప్రారంభంలోగా అమ్మ ఆదర్శ

# పాఠశాలలో పలులు పూర్తి చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్

**ఖమ్మం, మే 18, (నినాదం న్యూస్):** అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద పాఠశాలల్లో అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, పాఠశాలల పునః ప్రారంభం లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 753 పాఠశాలలు రూ. 2138.623 లక్షల వ్యయ అంచనాలతో చేపట్టినట్లు తెలిపారు. పనుల పూర్తికి గాను రూ. 518.5 లక్షలు అడ్వాన్స్ గా చెల్లించామన్నారు. ఇట్టి పాఠశాలల్లో 651 పాఠశాలల్లో పనులు గ్రౌండింగ్ చేసి, ఇప్పటికి 226 పాఠశాలల్లో పనులు పూర్తి చేశామన్నారు. 425 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉండగా, 102 పాఠశాలల్లో పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పాఠశాలల్లో పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా, ఇంకనూ పనులు ప్రారంభించని పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించి, పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు. పాఠాశాలలు పునః ప్రారంభం నాటికి పనులు పూర్తయ్యేలా అధికారులు రోజావారి పనుల పురోగతిపై పర్యవేక్షన చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జడ్ సిఇఓ పి వినోద్, పి.ఆర్, ఎస్. ఇ. చంద్రమౌళిశ్వర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పి.ఆర్. ఇ.ఇ.లు వెంకట రెడ్డి, కెవికె. శ్రీనివాస్, ఇ. ఇ. టిడబ్ల్యూ ఐడిసి నాగశేషు, మండల విద్యా శాఖఅధికారులు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నినాదం సినిమా

#### సూర్యకు జోడీగా

# బుట్టబొమ్మ





సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. 2డి ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా జూన్ తొలి వారం నుంచి అండమాన్ దీవుల్లో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో పడింది చిత్ర బృందం. ఇందులో భాగంగా సూర్యకు జోడీగా పూజా హెగ్డేను ఖరారు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయంపై ఆమెతో సంప్రదింపులు పూర్తయినట్లు తెలిసింది. ప్రేమ, వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందనుంది. తొలి షెడ్యూల్ దాదాపు 40రోజులకు పైగా సాగనున్నట్లు తెలుస్తోంది. దీంట్లో మలయాళ నటుడు జోజు జార్జ్ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

#### హాలీవుడ్ మ్యాగజైన్‌లో

# దీపికా పడుకొణె

డెడ్‌లైన్స్ గ్లోబల్ డిస్‌రప్టర్స్ అనే హాలీవుడ్ మ్యాగజైన్ ప్రతీ ఏడాది.. ప్రపంచవ్యాప్తంగా వినోదరంగంలో రాణిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నటీనటుల జాబితాను విడుదల చేస్తుంది. ఇటీవలే విడుదల చేసిన ఈ ఏడాది జాబితాలో ప్రముఖ బాలీవుడ్ అగ్రతార దీపికా పదుకొణె చోటు దక్కించుకుంది. ఈ గౌరవాన్ని అందుకున్న ఏకైక భారతీయ నటిగా దీపిక నిలిచింది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దీపిక తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..కొన్ని ఆసక్తికర విషయాల్ని తన అభిమానులతో పంచుకుంది. 'నటించిన సినిమా విజయం అందుకోవాలి, బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురవాలి, పాత్ర మెప్పించాలి, సినీ ప్రియులు కథనంతో పాటు సాగిపోయేలా కథలను ఎంపిక చేసుకోవాలి, అవార్డులు ప్రశంసలు దక్కాలి, మంచి స్థాయిలో ఉండాలి..ఇలా ఇవే ముఖ్యమంటారు కొందరు నటీనటులు. నా దృష్టిలో ముఖ్యమైనవి ఏమైనా ఉన్నాయంటే అది ఒక మంచి వ్యక్తిగా ఎదగడం, మంచి వ్యక్తులతో సమయం గడపడం, సెట్‌లోని అనుభవాలను మర్చిపోలేని జ్ఞాపకాలుగా గుర్తుచేసుకోవడం. ఇవే నాకు ముఖ్యం. ఇప్పుడీ గౌరవానికి కూడా కారణం అదే అని నా అభిప్రాయం'. ప్రపంచం చాలా చిన్నదై పోయిందని నేను అనుకుంటున్నా. సినీ రంగంలోని పరిశ్రమలన్నీ ఒక్కచోట చేరి ఈ ప్రపంచానికి గొప్ప కథలు చెప్పేందుకు సిద్ధమవుతు న్నాయి. మనం చెప్పే కథల వల్లే ఈ ప్రపంచంలో మార్పులు వస్తున్నాయని నేననుకోవట్లేదు. ప్రేక్షకులు మెచ్చేలా, ఆశ్చర్య పోయేలా, ఆసక్తికరమైన కథలు మాత్రమే మనం చెబుతు న్నాం. అదే జరుగుతుంది కూడా'. 'ఓం శాంతి ఓం' సినిమా కోసం నేను అసలు ఆడిషన్ ఇవ్వలేదు. 2007లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ చిత్రంతోనే నేను బాలీవు డ్‌కి పరిచయమయ్యా. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఏ ఆడిషన్ చేయకుండానే నన్ను ఎంపిక చేశారు.

అలా మొదలైన నా ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నా'. 'బాలీవుడ్‌లోనే కాదు హాలీవుడ్‌లోనూ నన్ను ప్రేక్షకుల ఆదరిస్తున్నారు. పదేళ్ల క్రితం నేను హాలీవుడ్ సినిమాలకు ఆడిషన్ ఇచ్చా. అక్కడంతా కొత్త విధానం. అక్కడి సినిమాలోని నటనకు తగ్గట్టు నేను ఫాన్సీ యాక్టింగ్ స్కూల్లో చేరలేదు, ఇంగ్లిష్ నటనలో శిక్షణ తీసుకో లేదు. కానీ ఒక్కసారి హాలీవుడ్‌లో అడుగుపెట్టిన తర్వాత ఇంగ్లిష్ సినిమాలకి తగ్గ నైపుణ్యాలను నేర్చుకున్నట్లు చెప్పారు.



# హీరామండి మరువలేని అనుభవం

### మనీషా కోయిరాలతో నటించడం అదృష్టం: సోనాక్షి

ప్రస్తుతం 'హీరామండి'కు సంబంధించిన వార్తలే కనిపిస్తున్నాయి. ఇటీవల విడుదలైన ఈ సిరీస్ ప్రశంసలు అందుకుం టోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి సిన్హా తన సహనటి మనీషా కొయిరాలకు క్షమాపణలు చెప్పినట్లు వెల్లడించారు. 'నాకు మనీషా అంటే ఎంతో ఇష్టం. 'హీరామండి: ది డైమండ్ బజార్' వెబ్‌సిరీస్ మొత్తం చూసిన తర్వాత ఆమెకు క్షమాపణలు చెప్పాను. కొన్ని సన్నివేశాల్లో భాగంగా ఆమెతో దురుసుగా ప్రవర్తించాను. సిరీస్ చూశాక నేను వాటిని ఎలా చేయగలిగాను అనిపించింది. అందుకే సారీ చెప్పాను. ఆమె గొప్ప నటి. తన సహనటులను ఎంతో ప్రోత్సహిస్తారు. షూటింగ్ మొత్తం సరదాగా గడిపాం. అంత గొప్ప నటితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. మళ్లీ ఆమెతో నటించే రోజు కోసం ఎదురుచూస్తున్నా' అన్నారు. ఇక సంజయ్ లీలా భన్సాలీ గురించి మాట్లాడుతూ.. 'ఆయన దర్శకత్వంలో నటిస్తే కష్టపడాల్సిన అవసరం లేదు. సీన్‌కు ముందే అన్ని విషయాలు చర్చిస్తారు. భన్సాలీ నన్ను మెచ్చుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను. ఇంత గొప్ప పాత్రను ఇచ్చినందుకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను' అని చెప్పారు. 'హీరామండి'లో సోనాక్షీ ద్విపాత్రాభినయం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఆమె నెగెటివ్ ఛాయలున్న పాత్రల్లో కనిపించారు. వేశ్యల జీవితాల ఆధారంగా ప్రముఖ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ రూపొందించిన ఈ సిరీస్‌లో మనీషా కొయిరాలా, అదితిరావు హైదరి, రిచా చద్దా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్ ఇతర కీలకపాత్రలు పోషించారు. దీనిపై బాలీవుడ్‌స్టార్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.



# రామోజీ ఫిల్మ్ సిటీలో మలేషియా సెట్టింగ్

- శరవేగంగా పుష్ప -2 షూటింగ్
- ఐటమ్ సాంగ్ కోసం జాన్వీని ఒప్పించే ప్రయత్నం

అనుకున్న తేదీ ఆగస్ట్ 15న ఎలాగైనా విడుదల చేయాలని 'పుష్ప 2' టీమ్ షూటింగ్ పూర్తి చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. అందుకు తగ్గట్టే రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. అయితే ఐటమ్ సాంగ్ కోసం ఇంతవరకూ ఎవరినీ ఖరారు చేయలేదని తెలుస్తోంది. చివరకు జాన్వీ కపూర్‌ను ఒప్పించేలా డైరెక్టర్ సుకుమార్ ఉన్నట్లు టాక్. ఈ సినిమా కోసం మలేషియాలో కీలకమైన సన్నివేశాల్ని తెరకెక్కించాలనుకొన్నారు. అయితే ఇప్పుడు అంత టైమ్ లేదు. అందుకే హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీనే మలేషియాగా మారుస్తున్నారు. అక్కడ ఈ సినిమా కోసం ఓ భారీ సెట్ తీర్చిదిద్దారు. అక్కడే మలేషియాలో తెరకెక్కించాల్సిన సీన్స్ షూట్ చేస్తున్నారు. 'పుష్ప 2' షూటింగ్ ఎంత వేగంగా జరుగుతున్నా టీమ్‌ని రెండు విషయాలు ఇబ్బంది పెడుతున్నాయని తెలుస్తోంది. ఒకటి.. ఫహద్ ఫాజిల్ ఈ సినిమాకు డేట్లు కేటాయించడం లేదు. ఈ సినిమాలో ఫహద్ కీలక ప్రాత పోషిస్తున్న సంగతి తెలిసిందే. తనపై ఇప్పటికే కొంతమేర షూటింగ్ చేశారు. అయితే మరో 15 రోజుల కాల్షీట్లు అవసరం అయ్యాయి. కానీ ఫహద్‌కు ఉన్న బిజీ కారణంగా డేట్లు కేటాయించడం లేదు. మరోవైపు ఐటెమ్ సాంగ్ చేసే హీరోయిన్ సమస్య కూడా వెంటాడుతోంది. ఐటెమ్ గాళ్‌గా ఎవరిని తీసుకోవాలన్న విషయంలో ఇంకా ఓ క్లారిటీకి రాలేదని తెలుస్తోంది. చాలామంది అగ్ర కథానాయికల పేర్లు పరిశీలించారు. కానీ ఏదీ ఇంకా ఫైనల్ కాలేదు. ఎవరూ దొరకని పక్షంలో ఈ పాటని జాన్వీకపూర్‌తో చేయాలని భావిస్తున్నారట. ఈ విషయంలో ఈ వారంలో ఓ స్పష్టత వస్తుందని చెబుతున్నారు. ఇటీవల ' 2' నుంచి టైటిల్ సాంగ్ విడుదలైంది. మరో పాటను విడుదల చేయడానికి సన్నా హాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న కథానా యికగా నటిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.





Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741